తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

31-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 273 పేజీలు: 12 వెల: 6.50





బుధవారం అయోధ్యలో 'దీపోత్సవ్' సందర్భంగా సీతారాముల వేషంలో ఉన్న పాత్రధారుతో మాట్లాడుతున్న యుపి సిఎం ఆదిత్యనాథ్

# డి.సిఎంతో హోంమంత్రి భేటీ

>> మండలం ఏడిద గ్రామం తరహా దీపావళి టపాకాయలు పేలుడు ఘటనలు జరగకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశించినట్లు తెలిపారు. వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో ఎపిలో దీపావళిలో గ్రీన్ క్రాకర్స్ వినియోగించేలా అవగాహన కల్గించాలని ఉపముఖ్యమంత్రి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర పర్యావరణమంత్రి ప్రకటించిన దియాజలావ్ కార్యక్రమం తరహాలో ఎపిలోనూ ప్రజలను చైతన్యపరచాలని చెప్పిట్లు హోంమంత్రి తెలిపారు. విజయనగరం జిల్లా గుర్లలో డయేరియాకు సంబంధించి తాజా పరిస్థితులపై ఉపముఖ్యమంత్రి ఆరా తీశారన్నారు. ప్రస్తుతం డయేరియాకేసుల నమోదు తగ్గిందని పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు హోంమంత్రి ఆయనకు వివరించారు. ఇటీవల రాష్ట్రంలో తిరుపతి, విశాఖ విమానాశ్రయాలలో బాంబు బెదిరింపుల నేపథ్యంలో పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సిఎం ఆదేశించినట్లు తెలిపారు. హోంమంత్రి సొంత నియోజకవకర్గం పాయకరావుపేట అభివృద్ధి పనులను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ దృష్టికి హోంమంత్రి వంగలపూడి అనిత తీసుకెళ్లారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో లింగాపురం నుంచి కొడవటి పూడి కట్ట వరకు సుమారు కి.మీ మేర నిర్మించనున్న ఆర్ అండ్ బీ రోడ్డుకు అటవీ శాఖ అనుమతులు ఇప్పించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. పాయకరావుపేటలోని వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తికి చొరవ చూపాలని డిప్యూటీ సిఎంకు వినతి పత్రం సమర్పించారు. తన నియోజకరవ్గంలోని పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం సహా ముఖ్యమైన అబివృద్ధి ప్రాజెక్టుల ప్రాధ్యానతను పవన్ కల్యాణ్‌కు వివరించి వాటి సత్వర పూర్తికి సహకరించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

# సల్మాన్‌ఖాన్‌కు మళ్లీ బెదరింపు కాల్స్!

**ముంబయి, అక్టోబరు 30:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు వరుస బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా గుర్తుతెలియని ఓ వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సందేశం వచ్చింది. రూ.రెండుకోట్లు చెల్లించకపోతే నటుడిని చంపేస్తామని బెదిరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఇదిలా ఉంటే ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఇటీవల ఓ ఆగంతకుడి నుంచి సందేశం వచ్చిన విషయం తెలిసిందే. ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని అందులో ఉంది. అనంతరం అతడు మరో సందేశం పంపించాడు. నేను కావాలని బెదిరింపలకు పాల్పడలేదు. అనుకోకుండా జరిగిపోయింది. క్షమించండి అని పేర్కొన్నాడు. అయినప్పటికీ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఝార్ఖండ్ పోలీసులు సాయంతో జంషెడ్‌పూర్ చెందిన ఓ కూరగాయల వ్యాపారి ఇదంతా చేసినట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. ఆయన స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీ ఇటీవల దారుణ హత్యకు గురయ్యారు. దీంతో మరోసారి బిష్ణోయ్ గ్యాంగ్ పేరు తెరపైకి వచ్చింది. ఆ హత్యకు బాధ్యత వహించింది. అలాగే సల్మాన్‌ఖాన్‌కు సంబంధించిన వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ పలువురికి బెదిరింపుల సందేశాలు పంపించింది.

# సరికొత్త ఆర్థిక శక్తిగా ఎపి

>> చేలా ఈ ప్రణాళికలు రూపొందాయని వీటిని సమర్ధంగా అమలు చేసేలా కార్యాచరణ చేసినట్లు సిఎం తెలిపారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా సమర్థవంతంగా తీర్చిదిద్దే క్రమంలో తమ ఆలోచనా విధానం ఉందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక విధానం, ఐటి విధానంలో తమ ప్రభుత్వ కార్యచరణ చాలా పటిష్టంగా ఉంటుందన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంటుందన్నారు.అందులో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన తమ లక్ష్యంగా ఉందన్నారు. అమరావతి రాజధాని నగరాన్ని అత్యాధునీకంగా రూపొందిస్తున్నామన్నారు. ఇక్కడ ఆర్థిక వనరుల వృద్ధి ఉంటుందన్నారు. ఐటి రంగంలో వినూత్న ఆలోచనా విధానాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.

**రహదారి వ్యవస్థ వవిసస్తరణ**

ఇక రాష్ట్రంలో జాతీయ రహదారి వ్యవస్థను పూర్తి స్థాయిలో విస్తరిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ఇందుకోసం నిర్దేశించిన ప్రతి కార్యచరణ ప్రణాళికను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎపిలో నేషనల్ హైవే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు.బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్. విజయవాడ-నాగపూర్, రేణిగుంట-నాయుడుపేట, ఔటర్ రింగ్, అమరావతిని కలిపే గుంటూరు-అనంతపురం జాతీయ రహదారి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికి 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు పూచించారు.బెంగుళూరు- కడప- విజయవాడ ఎక్స్‌ప్రెస్ వేకు సమస్యలు ఉన్నాయన్నారు.


ఈ ప్రాజెక్టు 15 రోజుల్లో పర్యావరణం అనుమతులు పాధించాలన్నారు.నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు ఆదుశించారు, బెంగుళూరు- కడప ఎక్స్‌ప్రెస్ వేకు కొన్ని సమస్యలున్నాయన్నారు. ఈ ప్రాజుక్టు 5 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించాలన్నారు, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలి ఆదేశించినట్లు చెప్పారు. దాదాపు రూ.60వేల కోట్లుతో పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. హైదారాబాద్ నుంచి మచిలీపట్టణానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్‌ప్రెస్ వే నిర్మాణం జరుగనుందన్నారు. ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారనుందని తెలిపారు ఆక్వా,హార్టికల్చర్ ఎగుమతులకు అవకాకాశాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 129 నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. 3300 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. రాష్ట్రంలో మొత్తం రూ.76 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నట్లు ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కేంద్ర రూ.272.42 కోట్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద ఆరు వరుసల ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు.ఈ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు.

# 'మహాయుతి' కూటమికి చెల్లు

## కాంగ్రెస్ ఇన్‌చార్జి రమేశ్ చెన్నితాల

**ముంబయి, అక్టోబరు 30:** మహారాష్ట్రలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి రమేశ్ చెన్నితాల కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఇక మహాయుతి కూటమి పనైపోయిందని జోస్యం చెప్పారు. మహావికాస్ అఘాడీలోని అన్ని పార్టీలకు కాంగ్రెస్ సమాన గౌరవం ఇచ్చిందని, అందుకే అందులో ఎలాంటి అలకలు, కొట్లాటలు లేవని ఆయన అన్నారు. తిరుగుబాటుదారులందరూ నామినేషన్లు ఉపసంహరించుకునేలా చూడాలని తమ పార్టీ నాయకుడు నసీం ఖాన్‌ను సమాజ్‌వాది పార్టీతో మాట్లాడాల్సిందిగా కోరామని, నవంబర్ 4 నాటికి సమస్య పరిష్కారమవుతుందని తాము ఆశిస్తున్నామని తెలిపారు. అయితే మహాయుతిలో శివసేన, ఎన్సీపిలకు దక్కాల్సిన సీట్లను కూడా బిజెపి లాగేసుకుందని విమర్శించారు. ఎన్నికల్లో మహాయుతి నేతలు పోటీ చేస్తున్నట్లు లేదని కేవలం బిజెపి నేతలే పోటీ చేస్తున్నట్లుందని అన్నారు. మహారాష్ట్రలో ఎంవిఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని రమేష్ చెన్నితాల తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమి పక్షాలు క్రమశిక్షణతో పోరాడతాయని చెప్పారు.

తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల నామినేషన్ గడువు ముగిసినప్పటికీ, అధికార మహాయుతి కూటమి ఇంకా నాలుగు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయలేదు. మరోవైపు శివసేన, కాంగ్రెస్, ఎన్సీపి నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ సైతం 11 స్థానాల్లో అధికారికంగా అభ్యర్థుల పేర్లను వెల్లడించలేదు. ఇప్పటివరకు బిజెపి 152 స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపగా అజిత్ పవార్ వర్గం నుంచి 53 మంది ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 80 మంది పేర్లను అధికారికంగా ప్రకటించాయి. దీంతో అధికార పక్షానికి సంబంధించి మొత్తంగా 284 స్థానాల్లో అభ్యర్థులు ఖరారు కాగా మిగతా నాలుగు సీట్లపై సందిగ్ధత నెలకొంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది.



బుధవారం మొదటి విడత సిలిండర్లకు అయ్యే ఖర్చు చెక్కును పెట్రోలియం సంస్థలకు అందజేస్తున్న సిఎం చంద్రబాబు

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.రాజ్‌భవన్ నుంచి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విడుదల చేసిన ప్రకటనలో చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి సూచకం అన్నారు. సిఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా దీపావళి శుభాకాంక్షలుతెలుపుతూ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ప్రభుత్వం దీపం పథకం ప్రారంభిస్తుందన్నారు.దీపావళి ప్రతి ఇంట సంతోషపు సిరులను,వెలుగులను నింపాల న్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో జగతిని జాగృతం చేసే చైతన్యదీప్తి దీపావళి అన్నారు.ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# లారెన్స్ హత్యకు బంబిహా కుట్ర!

## వెల్లడించిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హత్యకు మరో క్రిమినల్ ముఠా బంబిహా నాయకుడు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చింది. తన గ్యాంగ్ పలుకుబడిని పెంచుకోవడానికి బిష్ణోయ్ అడ్డం తొలగించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. బంబిహా ముఠా నాయకుడు కుశాల్ చౌద్రీ తన అనుచరుడు పవన్ షూకీన్ అలియాస్ సోనూతో కలిసి ఓ పథకం పన్నినట్లు తెలిసింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉంటున్న పవన్ ఇద్దరు షార్ప్ షూటర్లను పురమాయించి అక్టోబర్ 26న ఢిల్లీ రాణీబాగ్‌లోని ఓ వ్యాపారవేత్త ఇంటి వద్ద రెక్కీ నిర్వహించి కాల్పులు జరిపించాడు. అనంతరం అతడిని రూ.15 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశాడు. లేకపోతే మరణం తప్పదని హెచ్చరించడంతో ఆ వ్యాపారవేత్త కూడా డబ్బు ఇవ్వడానికిసిద్ధమయ్యాడు. ఈ లోపు ఇద్దరు షార్ప్ షూటర్లను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి సెమీ ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. వీరిని విచారించగా లారెన్స్‌ను చంపేందుకు ఢిల్లీ జైల్లో ఉన్న కుశాల్ చౌద్రీ ప్లాన్ చేస్తున్నట్లు తేలింది. దీనిలో భాగంగా డబ్బులు సమీకరించేందుకు ఆ వ్యాపారవేత్తను బెదిరించినట్లు గుర్తించారు. కుశాల్‌ను 2019లో థాయ్‌ల్యాండ్‌లో అరెస్టు చేసి భారత్‌కు తరలించారు. ఆ తర్వాత ఎన్ఐఎ అతడి స్థావరాలపై వరుసగా దాడులు చేసి కట్టడి చేసింది. గాయకుడు సిద్ధూమూసేవాల హత్యకు ప్రతీకారంగా లారెన్స్ చంపుతానని అతడు 2022లో సోషల్ మీడియాలో ప్రకటించాడు. గతేడాది పోలీస్‌కస్టడీలో ఉండగా ఇతడు ఆత్మహత్యకు యత్నించినట్లు వారలు వచ్చాయి. మరోవైపు లారెన్స్ కూడా కుశాల్‌ను అంతం చేయాలని చూస్తున్నాడు. ఇటీవల సబర్మతి జైల్లో అతడినిఎన్ఐఎ ప్రశ్నించగా తన హిట్‌లిస్ట్‌లో బంబిహా గ్యాంగ్ నాయకుడు ఉన్నట్లు చెప్పాడని సమాచారం. ఇటీవల మహారాష్ట్ర రాజకీయ నాయకుడు బాబా సిద్ధిఖీ హత్యతో లారెన్స్ మరోసారి దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే.

# బాణాసంచా కేంద్రం దగ్ధం!

>> వెంకటేశ్వరరావు తీవ్రగాయాల పాలయ్యారు. మంత్రి కందుల దుర్గేష్, ఎంపి దగ్గుపాటి పురందేశ్వరి, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు,కలెక్టర్ పి.ప్రశాంతి సంఘటనపై తీవ్ర ది గ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలానికి అంబులెన్సు రావడానికంటే ముందే పోలీస్ జీపులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి త్వరితగతిన వైద్యం అందే విధంగా ఉండ్రాజవరం పోలీసులు చేసిన కృషి అభినందనీయం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 210483
2nd Prize Rs.7000/- 55973
3rd Prize Rs.3500/-
05451 13887 18939 22884 26305
41552 77742 81846 89377 97921
4th Prize Rs.200/-
2791 4450 5308 5856 6275
6350 7346 7744 8372 9102
5th Prize Rs.100/-
3791 4538 4843 5591 6335
6644 8648 8772 9291 9392
6th Prize Rs.50/-
0016 1543 3864 5317 7600 8740
0031 1589 4031 5474 7709 8832
0169 2121 4056 5680 7720 8854
0205 2165 4061 5771 7722 8858
0259 2210 4131 5796 7732 8883
0442 2580 4263 5993 7762 8890
0463 2744 4325 6008 7868 8999
0521 2762 4347 6265 7928 9053
0841 2937 4424 6322 7974 9233
0886 2967 4644 6466 8102 9323
1069 3195 4678 6473 8105 9449
1136 3268 4746 6674 8138 9465
1252 3323 4769 6680 8304 9486
1256 3382 4952 7008 8445 9632
1318 3411 4972 7048 8471 9815
1410 3502 5142 7063 8713
1439 3830 5312 7501 8735

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 807923
2nd Prize Rs.7000/- 53325
3rd Prize Rs.3500/-
06429 28846 34917 55454 59901
72167 73708 77551 94972 95341
4th Prize Rs.200/-
0534 0831 1081 1824 1973
2841 3034 3484 8138 9166
5th Prize Rs.100/-
2179 2297 2756 3433 3662
4148 4809 6449 9504 9672
6th Prize Rs.50/-
0018 1775 2959 5855 7365 8911
0046 1799 3038 5902 7381 9474
0102 1807 3137 5982 7443 9492
0107 1852 3578 6046 7610 9522
0167 2027 3634 6049 7616 9561
0311 2080 3746 6086 7625 9611
0397 2092 3866 6223 7813 9653
0442 2157 3965 6240 7944 9682
0541 2300 4127 6389 7961 9691
0793 2346 4848 6430 8162 9722
1108 2361 4855 6511 8230 9723
1193 2391 4864 6581 8315 9759
1370 2589 4902 6682 8348 9784
1403 2615 5534 6782 8532 9789
1423 2727 5536 7031 8583 9923
1713 2766 5629 7127 8736
1719 2767 5651 7213 8777

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 494946
2nd Prize Rs.7000/- 15494
3rd Prize Rs.3500/-
16410 37012 42673 55582 68194
68995 79689 87273 87422 91690
4th Prize Rs.200/-
1267 2089 4949 5058 5605
6424 7108 7334 8744 8792
5th Prize Rs.100/-
1235 4025 4429 4593 5390
6058 6496 6849 7820 9938
6th Prize Rs.50/-
0003 2158 3933 5399 7489 8685
0238 2251 3934 5409 7596 8695
0305 2326 3988 5495 7597 8747
0356 2368 4109 5778 7650 8798
0590 2381 4493 6084 7735 8827
0725 2669 4546 6263 7839 8919
0809 2784 4580 6304 7891 8958
0879 2881 4604 6318 7963 9104
0933 3185 4651 6372 8008 9133
1127 3408 4732 6509 8169 9195
1275 3451 4780 6856 8309 9684
1536 3472 4805 6993 8498 9757
1643 3525 4824 7060 8521 9796
1779 3618 4880 7167 8534 9952
1795 3790 4972 7283 8600 9976
1949 3857 5027 7330 8623
2130 3861 5254 7335 8642

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 544263
2nd Prize Rs.7000/- 22106
3rd Prize Rs.3500/-
17147 42094 42534 42860 44151
49116 55729 62251 62892 81579
4th Prize Rs.200/-
0336 1051 4366 5608 5639
5794 6510 7987 8172 8242
5th Prize Rs.100/-
0536 1091 1334 1770 2918
4607 4952 5658 6433 6922
6th Prize Rs.50/-
0037 2085 3182 4657 6546 8568
0911 2115 3285 4885 6556 8579
0995 2218 3401 5128 6952 8644
1153 2433 3501 5331 6985 8686
1211 2512 3539 5478 7007 8777
1286 2585 3628 5483 7105 8787
1346 2641 3886 5648 7205 8816
1363 2760 4073 5690 7291 8822
1444 2839 4142 5816 7300 8919
1520 2859 4306 5912 7584 9036
1606 2865 4364 5949 7686 9324
1610 2872 4428 5999 7769 9533
1637 2915 4430 6002 8087 9678
1782 2934 4494 6073 8112 9948
1822 2950 4497 6181 8196 9972
1840 3020 4512 6240 8239
1866 3081 4584 6545 8461

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 339375
2nd Prize Rs.7000/- 87790
3rd Prize Rs.3500/-
12230 13272 25000 45012 47856
63639 70537 71398 91083 96520
4th Prize Rs.200/-
1276 1284 1582 2837 3727
4945 5339 7039 8518 9644
5th Prize Rs.100/-
0601 3778 4131 4699 5152
5841 6564 8143 8166 8750
6th Prize Rs.50/-
0226 1318 3413 4864 7433 8567
0281 1449 3743 4941 7466 9077
0317 1591 3784 5085 7567 9094
0459 1850 3828 5133 7584 9176
0463 2005 3949 5275 7640 9214
0479 2260 3961 5664 7653 9223
0538 2362 4034 5709 7793 9345
0595 2479 4187 5979 7897 9381
0716 2492 4408 6222 8129 9513
0903 2560 4445 6250 8270 9628
0907 2578 4493 6363 8271 9662
0947 2871 4507 6471 8287 9666
1086 2921 4734 6819 8322 9688
1181 2968 4782 6884 8357 9775
1197 2999 4789 6912 8392 9870
1263 3070 4822 6917 8406
1265 3349 4830 7377 8454

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 383171
2nd Prize Rs.7000/- 28794
3rd Prize Rs.3500/-
09371 13810 14101 18932 46149
51551 54052 56800 74986 77404
4th Prize Rs.200/-
0355 0956 1584 1831 2464
4039 4820 6063 7374 7702
5th Prize Rs.100/-
0258 0420 1167 1662 1820
3347 6241 7094 7511 8335
6th Prize Rs.50/-
0108 1589 3198 4572 6519 9006
0118 1677 3356 4623 6574 9091
0143 1751 3393 4661 6630 9172
0162 1840 3469 4751 6689 9281
0305 1896 3594 4828 7096 9447
0387 1937 3637 4829 7360 9488
0446 1943 3646 4929 7586 9492
0475 2043 3662 5257 7610 9633
0479 2063 3685 5391 7679 9638
0503 2148 3875 5511 7800 9671
0538 2280 4107 5564 7918 9721
0590 2398 4199 5586 7979 9760
0603 2628 4281 5983 8030 9821
0711 2692 4310 6353 8222 9950
0780 2778 4411 6430 8630 9975
0967 2946 4485 6462 8724
1484 3048 4543 6502 8802

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 529337
2nd Prize Rs.7000/- 01137
3rd Prize Rs.3500/-
04719 14869 15441 19564 49678
62890 68805 78375 83763 92163
4th Prize Rs.200/-
0184 1297 2519 2896 3273
3458 3588 4082 4198 4848
5th Prize Rs.100/-
0706 1914 2164 2286 2750
4787 5471 7255 9720 9929
6th Prize Rs.50/-
0023 1510 3846 5458 7336 8959
0120 1937 3933 5568 7355 9053
0414 2017 4032 5675 7584 9057
0509 2050 4076 6217 7638 9148
0594 2136 4096 6251 7688 9213
0596 2205 4295 6327 7819 9400
0617 2247 4337 6469 7852 9523
0693 2300 4610 6572 7862 9554
0839 2883 4660 6573 7918 9590
0882 3035 4689 6719 7985 9730
0958 3111 4817 6837 8209 9788
1142 3308 5008 6850 8238 9865
1153 3505 5191 6931 8333 9913
1259 3549 5219 6955 8450 9940
1324 3635 5273 6961 8598 9961
1382 3652 5371 7218 8695
1396 3710 5452 7274 8885

KUMARAN SERIES Dr No:18
1st Prize Rs.100000/- 126221
2nd Prize Rs.7000/- 48154
3rd Prize Rs.3500/-
01510 15352 18792 31019 33772
36086 55719 68843 73824 90837
4th Prize Rs.200/-
0460 2716 2902 3778 4484
7055 8314 8707 9301 9395
5th Prize Rs.100/-
0103 1420 2029 2230 4319
8364 8864 8937 9093 9870
6th Prize Rs.50/-
0108 1959 3852 5542 7170 8782
0139 2092 3879 5602 7174 8862
0153 2238 3882 5694 7222 8879
0192 2264 3888 6011 7375 8978
0245 2304 3961 6014 7390 9059
0370 2377 4325 6110 7534 9112
0476 2409 4520 6309 7932 9139
0479 2578 4754 6496 7935 9200
0516 2685 4766 6549 7960 9277
0796 2876 4804 6655 8191 9295
1004 2891 4828 6748 8228 9469
1320 2970 4932 6850 8301 9541
1408 3046 5156 6985 8362 9610
1414 3155 5160 6986 8373 9686
1497 3366 5326 7020 8474 9756
1646 3635 5466 7058 8551
1786 3818 5526 7162 8760

SWARNALAXMI SERIES Dr No:18
1st Prize Rs.100000/- 546856
2nd Prize Rs.7000/- 68501
3rd Prize Rs.3500/-
13491 24596 35225 46335 57663
68957 79172 81225 81941 92530
4th Prize Rs.200/-
3435 4327 4395 4827 6456
6595 6890 7749 9058 9060
5th Prize Rs.100/-
1091 2225 3611 4514 5240
5330 6470 6633 8443 8497
6th Prize Rs.50/-
0353 1693 3367 4769 6958 8770
0370 1819 3421 4810 7069 8836
0418 1826 3505 4846 7260 8894
0478 2027 3536 4903 7451 9218
0506 2111 3604 5031 7485 9290
0662 2268 3687 5069 7518 9366
0716 2296 3728 5097 7558 9436
0970 2422 3781 5121 7641 9552
1164 2477 4027 5236 7679 9565
1205 2515 4110 5322 7706 9645
1209 2936 4309 5558 7887 9726
1245 2966 4316 5727 8252 9756
1386 3010 4323 6000 8281 9757
1399 3137 4530 6048 8357 9909
1516 3266 4569 6228 8485 9990
1522 3270 4680 6337 8561
1609 3356 4720 6885 8580

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 966295
2nd Prize Rs.7000/- 04310
3rd Prize Rs.3500/-
09537 11222 28689 35587 63203
84355 89151 89531 92754 97935
4th Prize Rs.200/-
1057 1629 1883 2290 3969
4019 4038 4809 5296 5672
5th Prize Rs.100/-
0961 1197 1551 1722 4585
4766 5576 5706 7806 9726
6th Prize Rs.50/-
0064 1587 3466 4767 6214 8291
0095 1898 3608 4787 6384 8298
0136 2102 3611 4836 6552 8323
0225 2228 3679 4947 6659 8340
0278 2289 3771 4988 6716 8367
0448 2358 3815 5025 6767 8370
0451 2394 3861 5038 6886 8552
0595 2459 3986 5197 6887 8600
0721 2523 4005 5317 6936 8852
0792 2575 4066 5422 7441 9112
0839 2667 4150 5467 7710 9213
0881 2936 4207 5515 7905 9226
0957 2982 4240 5579 8068 9228
1134 3012 4302 5692 8077 9752
1184 3024 4311 5698 8155 9936
1397 3080 4462 5717 8215
1539 3379 4480 6016 8219

VISHNU SERIES Dr No:18
1st Prize Rs.100000/- 835101
2nd Prize Rs.7000/- 73981
3rd Prize Rs.3500/-
00671 03437 29765 33023 39799
51064 51830 77074 86273 86893
4th Prize Rs.200/-
0253 0917 2661 3002 3466
3529 4527 8169 8218 8614
5th Prize Rs.100/-
0786 1281 1737 1995 3554
4952 5377 6596 7633 9454
6th Prize Rs.50/-
0124 2029 3937 5240 6558 8329
0126 2506 4005 5291 6568 8411
0225 2522 4096 5294 6622 8500
0275 2605 4127 5413 6739 8571
0414 2736 4169 5440 6874 8654
0767 2949 4206 5685 7177 8832
0799 3154 4236 5702 7265 8893
0808 3197 4258 5944 7278 9164
0953 3208 4273 5980 7281 9239
1037 3348 4338 6046 7286 9461
1570 3351 4363 6097 7385 9616
1625 3379 4410 6191 7453 9624
1712 3508 4598 6212 7494 9659
1842 3632 4713 6245 7559 9786
1846 3811 4853 6331 7625 9958
1864 3872 4876 6434 7697
1867 3888 4905 6471 8265

LION SERIES Dr No:18
1st Prize Rs.100000/- 178875
2nd Prize Rs.7000/- 91344
3rd Prize Rs.3500/-
12357 23365 23492 34130 34493
45467 56439 67333 67627 89630
4th Prize Rs.200/-
0538 2039 2180 3006 5718
7212 7737 9266 9422 9937
5th Prize Rs.100/-
0169 2620 5001 5088 5749
6099 6327 6427 7068 9799
6th Prize Rs.50/-
0019 1932 3219 5541 7203 8459
0059 2001 3975 5566 7266 8526
0192 2189 4021 5689 7327 8716
0392 2233 4227 5690 7439 8931
0662 2347 4303 5833 7544 8962
0872 2393 4586 5899 7639 8973
0874 2427 4678 5964 7672 9006
0908 2490 4780 5966 7710 9208
0916 2535 4923 6077 7772 9237
0934 2607 4993 6124 7888 9284
0974 2617 5012 6289 7942 9329
0983 2626 5111 6323 7986 9346
0986 2654 5219 6543 7989 9358
1450 2781 5295 6549 8048 9408
1548 2880 5302 6609 8189 9715
1833 3086 5305 6821 8219
1874 3154 5362 7158 8404

# దేశాల మధ్య ఒప్పందం

>> గ్రూప్(జెడబ్ల్యుజీ)ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ సరుకు రవాణా,ప్రయాణికుల బోగీలు,రైల్వే విద్యుదీకరణ సామాగ్రి, రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణ, సొరంగాల(టన్నెలింగ్) టెక్నాలజీ, రైలు మార్గాల నిర్వహణ,మేనేజ్‌మెంట్ నిర్మాణంతో పాటు వివిధ విభాగాలలో భారతీయ రైల్వేకు సంబంధించిన అవగాహన ఒప్పందాలపై భారతీయ రైల్వే అత్యంత ప్రాధాన్యతనిస్తుందని వక్కాణించారు. స్విట్జర్లాండ్ రవాణా శాఖ ఎక్సెలెన్సీ ఫెడరల్ కౌన్సిలర్ ఆల్బర్ట్ రోస్టీ మాట్లాడుతూ స్విట్జర్లాండ్ యొక్క ఆధునాథన రైల్వే సాంకేతికత రైల్వే సాంకేతికత భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో విపులంగా వివరించారు. ఈసమావేశంలో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్,ఇరు దేశాలకు చెందిన సంబంధితఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఐటి కేపిటల్‌గా విశాఖ

>> వృద్ధి చేసి దేశంలోనే అత్యంత శక్తివంతమైన నగరంగా విశాఖనుతీర్చిదిద్దాలన్నాది తమ ప్రభుత్వ అభిమతమని లోకేష్ చెప్పారు. భావితరాలకు ఎపి మరీ ముఖ్యంగా విశాఖ నగరం వెన్నుదన్నుగా నిలుస్తుందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

## నిజ్జర్ హత్య కేసు దర్యాప్తు విషయాలను మేమే లీక్ చేశాం

### అంగీకరించిన కెనడా ఎన్‌ఎస్‌ఎ నటాలియా డ్రౌయిన్

**ఒట్టావా, అక్టోబర్ 30:** కెనడాలోని ఉగ్రవాది హార్దీప్‌సింగ్ నిజ్జర్‌హత్య కేసులో దర్యాప్తు విషయాలను తాము కావాలనే అమెరికాపత్రిక వాషింగ్టన్ పోస్టుకు లీక్ చేసినట్లు ఆ దేశ ఎన్ఎస్ఎ నటాలియా డ్రౌయిన్ అంగీకరించారు. పార్లమెంట్ ప్యానెల్ ముందు ఆమె వాంగ్మూలం ఇచ్చారు. ఖలిస్తానీ వేర్పాటువాది నిజ్జర్ హత్యకేసులో భారత ప్రభుత్వ అధికారుల హస్తం ఉందని ఆమె పేర్కొన్నారు. తాను ఆ సమాచారం లీక్ చేయడానికి ట్రూడో అనుమతి అవసరం లేదని వెల్లడించారు. ఈ దౌత్య వివాదంలో ఒక అమెరికన్ మీడియా కెనడా వాదనను వినిపించేలా చేస్తానన్నారని డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్ మోరిసన్ తెలిపారు. తమ కమ్యూనికేషన్ వ్యూహం మొత్తాన్ని ట్రూడో ఆఫీస్ పర్యవేక్షిస్తోందని చెప్పారు. అక్టోబర్ 14కు ముందు తాను వాషింగ్టన్ పత్రికకు వెల్లడించిన సమాచారం గోప్యమైంది ఏమీ కాదని నటాలియా సదరు ప్యానల్‌కు వెల్లడించారు. భారత్‌తో సహకారానికి తాము తీసుకొన్న చర్యలు కూడా అందులో ఉన్నాయన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.6.17
స్వాతి రా.3.30
వర్జ్యం ఉ.6.59-8.46
దు.ఉ.8.32-9.18
2) మ.12.23-1.09
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పెండింగ్ కేసులు పరిష్కరించుకుంటారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**వృషభం :** కీలక నిర్ణయాలలో తొందర పాటు వద్దు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా వుండును. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కర్కాటకం:** విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** రుణబాధల నుండి బయట పడతారు. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**కన్య :** చేపట్టిన పనులలో జాప్యం జరిగినా పూర్తికాగలవు. దీర్ఘకాలిక సమస్యలు కొంత వరకు తీరుతాయి.

**తుల :** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. మీ శక్తి సామర్థ్యాలు వెలుగులోకి వస్తాయి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో స్థానమార్పులు ఉంటాయి. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**ధనుస్సు:** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**కుంభం :** శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమించి ముందుకు సాగుతారు. బంధువుల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది.

**మీనం :** ప్రతి విషయంలోనూ ఆలోచించి ముందుకు సాగండి. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 31-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
చతుర్దశి మ.3.53
చిత్త రా.12.44
వర్జ్యం :ఉ.6.43-8.31
దు.ఉ.10.04-10.50 (2) మ.2.40-3.26
శుభసమయం: ఉ.11.00-11.30
(2) సా.5.30-6.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు.

**వృషభం:** విందు, వినోదాలతో విలాసవంతంగా గడుపుతారు. తలచిన పనులు పూర్తవుతాయి.

**మిథునం:** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువగా ఉండటం శ్రేయస్కరం.

**కర్కాటకం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

**సింహం:** దూరపు బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. మాటల నైపుణ్యంతో వారిని ఆకట్టుకుని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:** విద్యార్థిని విద్యార్థులు సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**ధనుస్సు:** సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మకరం:** మిత్రుల సాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

epaper.vaartha.com

WWW.VAARTHA.COM

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

31-10-2024
గురువారం
సంపుటి: 30
సంచిక: 273
పేజీలు: 12
వెల: 6.50

రాజమహేంద్రవరం

fb.com/vaartha



శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

సెలవు: పండుగ సందర్భంగా గురువారం 'వార్త' కార్యాలయానికి సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 2వ తేదీ శనివారం

# సరికొత్త ఆర్థిక శక్తిగా ఎపి

## ప్రపంచంలో అత్యంత సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు కృషి

## యేడాదికి 15 శాతం వృద్ధిరేటు లక్ష్యం

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం అభివృద్ధి


### నీతి ఆయోగ్ సిఇఒతో భేటీలో సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిని ప్రపంచంలో అత్యంత సమర్ధవంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు పూర్తి స్థాయిలో కార్యా చరణ చేపట్టినట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. విజన్ డాక్యుమెంట్ 2047కు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రహ్మణ్యం సమావేశమై చర్చించారు. అమరావతిలోని సచివా లయంలో జరిగిన ఈ భేటీలో నీతి ఆయోగ్‌కు సంబంధించిన సలహాదారు డైరెక్టర్లతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుతీరుపై ఈ సమా వేశంలో ప్రధానంగా చర్చించారు. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగే స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక రూపొందించనట్లు సిఎం చంద్రబాబు వివరించారు.

2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎపి అభివృద్దే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర జిల్లా నియోజకవర్గాల స్థాయిలో రూపొందించినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. వ్యవసాయం ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు సిఎం నీతిఆయోగ్ సిఇఒకు వివరించారు పేదరిక నిర్మూలను ఈజ్ ఆఫ్ లివింగ్ సామాజిక మౌలిక సదుపాయల అభివృద్ధి డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్ డేటా సెంటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి గ్రోత్ ఇంజిన్లతో వృద్ధిరేటు సాధం >>2



దీపావళి సందర్భంగా అయోధ్య లోని సరయు నదీ తీరంలో 28 లక్షల దీపాలు వెలిగించిన దృశ్యం

## అంగరంగ వైభవంగా అయోధ్యలో దీపోత్సవం 5లో

# దీపావళి భద్రతపై డి.సిఎంతో హోంమంత్రి భేటీ

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తో హోంమంత్రి వంగలపూడి అనిత సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించి డిప్యూటీ సిఎం కార్యాలయంలో ఓ సమాచార పత్రాన్ని విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని శాంతిభద్రతలు దీపావళి ముందస్తు భద్రతా ఏర్పాట్లపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదం జరిగినా అప్రమత్తంగా ఉండేలా 185 అగ్నిమాపక స్టేషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు వెల్లడించారు. 100 లేదా 101 నంబర్లకు ఫోన్‌లు చేసి టపాకాయల అక్రమ తయారీపై పోలీస్ ఫైర్ వ్యవస్థలకు ఫిర్యాదు చేసే సౌకర్యం కల్పించనట్లు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట >>2

# ఐటి కేపిటల్‌గా విశాఖ

## ఎపి అభివృద్ధికి అసాధారణ అవకాశాలు: అమెరికాలో మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం (అల్లిపురం,) అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ విస్తృత అభివృద్ధికి అసాధారణమైన అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్ ప్రముఖ ఐటీ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు ఈనేపథ్యంలో ఆయన ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న మెరుగైన అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్ట డానికి అడుగులు ముందుకు వేయాలని కోరారు. అనంతరం ఆయన ఈసందర్భంగా అమెరికాలోని వివిధ పారిశ్రామిక దిగ్గజాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈనేపథ్యంలో అభివృద్ధి వికేంద్రీకరణద్వారా ఆంధ్ర ప్రదేశ్‌ను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లా లని లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసర మైన ప్రణాళికతో ముందుకు వచ్చామని చెప్పారు. ఇందులో భాగంగానే అనంతపురంలో కియా కార్ల కంపెనీ ఏర్పాటు అయిందని అలాగే చిత్తూరులో టిసిఎల్, విశాఖ నగరంలో మరిన్ని ఐటి కంపెనీలను తీసుకు రాగలిగామని లోకేష్ వెల్లడించారు. దేశంలోని బెంగళూరు గోవా తదితర ప్రముఖ నగరాలు సైతం విశాఖ నగరం ముందు అవి చిన్నగానే కనిపిస్తాయని అన్నారు.

ఇక్కడ మానవ వనరులను సక్రమంగా వినియో గించుకుంటే విశాఖ నగరం ఐటీ కా ్యపిటల్‌గా త్వరలోనే రూపాంతరం చెందుతుందని అన్నారు. ఎపిలో, మరీ ముఖ్యంగా విశాఖ నగరంలో అధిక సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని ఆయా కళాశాలలనుంచి ప్రతిఏడాది పెద్ద సంఖ్యలో నైపుణ్యాతతో కూడిన యువత బయటకు వస్తోందని వీరికి ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు కల్పించడం ద్వారా ఐటీతోపాటు మరిన్ని పరిశ్రమలను ఇక్కడ తీసుకువచ్చేందుకు అవకాశాలు ఉన్నాయని లోకేష్ పేర్కొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా 300బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు సిద్ధంగా ఉన్నారని, మన రాష్ట్రంలో 100బిలియన్ డాలర్లతో ఏ.ఐ రంగాన్ని అభివృద్ధి చేస్తామని అంతేకాకుండా ఏఐ పాలిటిక్స్ ఏ.ఐఎంటర్టైన్మెంట్ వంటి అనేక రంగాలను మన రాష్ట్రంలో అభి >>2

# నేటినుంచి ఉచిత సిలిండర్లు

## అమలులోకి 'సూపర్ సిక్స్' పథకం, రూ. 2684 కోట్లు మంజూరు

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. ఇందుకు సంబంధించి గ్యాస్ సిలెండర్ల బుకింగ్ ప్రారంభమైంది. దీపం-2 పథకానికి రాష్ట్ర ప్రభుత్వం నిదులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా ఇచ్చిన యేడాదికి 3గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సిఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో హిందూస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థలప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని పౌరసంబంధాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే రూ.2684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసింది. రూ.2684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ మొదటి సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం2 భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. యేడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కిందగ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్దిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్దిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమకానుంది. కేంద్రం ఇచ్చే రూ.25ల రాయితీ పోను మిగిలిన రూ.876 లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ.2684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. భారం ఎంతైన చేసిన ప్రాధాన్యతా క్రమంలో అమలు తాము ప్రకటించిన పథకాలన్నింటి అందుబాటులోకి తేస్తామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్‌సప్లై శాఖ అధికారులు పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైల్వే సాంకేతికతపై భారత్-స్విస్ దేశాల మధ్య ఒప్పందం

**గుంతకలు రైల్వే,అక్టోబరు 30,ప్రభాతవార్త:** ప్రపంచంలో దినదినాభివృద్ధి చెందుతున్న అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశం, స్విట్జర్లాండ్ దేశాలు పరస్పరం సహకరించుకుంటూ పెంపొందించుకునేందుకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, స్విట జర్లాండ్ రవాణా శాఖ ఎక్సెలెన్సీ ఫెడరల్ కౌన్సిలర్ ఆల్బర్ట్ రోస్టీలు ఇరుదేశాల మధ్య సుహృద్భావ వాతావరణంలో జరిగిన సమావేశంలో యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం సహకరించుకుంటూ సూత్రప్రాయంగా అంగీకరించి పెంపొందించడానికి జరిగిన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇందులో భాగంగా ఉభయదేశాల రైల్వే ప్రతినిధుల మధ్య తమ సంపూర్ణ సహకారాలను సులభతరం చేయడానికి జాయింట్ వర్కింగ్ >>2

# టిటిడి చైర్మన్‌గా బిఆర్ నాయుడు

## 24 మంది సభ్యులతో కొత్త బోర్డు



బిఆర్ నాయుడు

**విజయవాడ, అక్టోబరు30, ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నూతన చైర్మన్‌గా బిఆర్ నాయుడు నియామితులయ్యారు. 24 మంది సభ్యులతో టిటిడి బోర్డు ఏర్పాటు కానుంది.ఆ మేరకు టిటిడి అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది.బోర్డు సభ్యులుగా జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మడకశిర ఎంఎల్ఎ ఎంఎస్‌రాజు, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి,జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నూరి నర్సిరెడ్డి(తెలంగాణ), శ్రీసదాశివరావు నన్నపనేని, కృష్ణమూర్తి (తమిళనాడు), కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్‌గౌడ్, జంగా కృష్ణమూర్తి, దర్శన్ ఆర్ఎస్ (కర్ణాటక), జస్టిస్ హెచ్ఎల్ దత్( కర్ణాటక), శాంతారామ్,పి.రామ్మూర్తి(తమిళనాడు), జానకీదేవి తమ్మిశెట్టి, బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ), అనుగోలు రంగశ్రీ (తెలంగాణ), బూరగాపు ఆనందసాయి (తెలంగాణా), సుచిత్ర ఎల్ల(తెలంగాణ), నరేశ్‌కుమార్(కర్ణాటక),డాక్టర్ అదిత్ దేశాయ్ (గుజరాత్), సౌరబ్ హెచ్ బోరా(మహారాష్ట్ర) నిమమితులయ్యారు. టిటిడి సభ్యుల్లో అయిదుగురు తెలంగాణ నుంచిఉన్నారు. కర్ణాటక, తమిళనాడునుంచి ఇద్దరు చొప్పున,గుజరాత్, మహారాష్ట్రలనుంచి సభ్యులున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికి సభ్యత్వం లభించింది.

# జెత్వాని కేసు: సిఐడి విచారణ

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబయు నటి జెత్వానీ కేసులో సిఐడి అధికారుల విచారణ ప్రారంభించారు.ఈ కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇబ్రహీంపట్నం పోలీసుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తు నివేదిక,చార్జిషీటుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.ఇందుకు సంబంధించి విచారణ అంశాలను వారు లిఖిత పూర్వకంగా తీసుకున్నారు.దీంతో పాటు జెత్వానీ ఆమె తల్లిదండ్రుల నుంచి వాంగ్మూలం సేకరించారు. ఈ కేసులో ఇప్పటికే వైసిపి నేత కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. మరోవైపు వైసిపితో అంటకాగి అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణలపై ఇప్పటికే ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్ గున్నీ, పిఎస్ఆర్ ఆంజనేయులతో పాటు మరికొందరిపై కేసులు నమోదయ్యాయి. వారిని రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

# జనవరి 5న గ్రూప్-2 మెయిన్స్

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిపిఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది జనవరి 5న 13 ఉమ్మడి జిల్లాల్లో ఈ పరీక్ష రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు ఎపిపిఎస్సీ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఒక లక్షమంది వరకు ఈ పరీక్ష రాసే అవకాశం ఉంది. డిఎస్సీ,ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష తేదిని ఖరారు చేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో వివరించారు.

# బుడమేరు వరదకు పరిష్కారం

## వాహనదారుల బీమా చెల్లింపు రెండు వారాలలో పూర్తి

## చేపట్టిన సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష చేసిన సిఎం చంద్రబాబు

## ఇంకా పెండింగ్‌లో 200 దరఖాస్తులు

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరానికి భవిష్యత్తులో బుడమేరు వరద రాకుండా శాశ్వత పరిష్కార దిశలో చర్యలు తీసుకుంటామని సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు.బుడమేరు వరదల్లో దెబ్బతిన్న వాహనదారులకు బీమా చెల్లింపులకు సంబంధించి పెండింగులో ఉన్న దకఖాస్తులను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని బీమా సంస్థల ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదలకు సంబంధించి చేపట్టిన సహాయక చర్యలు, బాధితులకు పంపిణీ చేసిన పరిహారంపై అధికారులతో సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లుతో కుడా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆ జిల్లాల పరిస్థితిని తెలుసుకున్నారు.ముందుగా అధికారులు ప్రభుత్వం సహయంపై సిఎంకి వివరించారు. మొత్తం 4,21,698 మందికి రూ.625 కోట్లు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కేవలం 70 మందికి మాత్రమే ఇంకా పరిహారం అందలేదన్నారు.అదికూడా వారిఖాతాలు యాక్టివ్‌గా లేకపోవడం వల్లనే సమస్య వచ్చిందన్నారు. మరో 200 దరఖాస్తుల ఇప్పటికీ పరిశీలనలో ఉన్నాయని వాటిలో అర్హులకు ప్రభుత్వం సాయం అందిస్తామని సిఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా వరద బాధితులకు ప్రభుత్వం సాయం చేసిందన్నారు. గతంలో ఇంత మొత్తంలో సాయం చేసిన సందర్భం లేదన్నారు. చివరి బాధితుడి వరకు ప్రభుత్వం సాయం చేరుతుంది.

ఎన్టీఆర్ జిల్లాలో వరదలకు నష్టపోయిన వాహనదారులకు బీమా చెల్లింపు దరఖాస్తుల్లో ఇంకా 262 పెండింగులో ఉండటంపై సిఎం అసంతృప్తి వ్యక్తం చేసారు.గతంలో విశాఖలో హుదూద్ తుఫాన్ వచ్చిన సమయంలో కేవలం నెల రోజుల్లోపే బాధితులకు బీమా సొమ్మును అందించామన్నారు. ఆ తరహాలో ఇప్పుడు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. భవిష్యత్తులో భవిష్యత్తులో బెజవాడకు వరద ప్రమాదం లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.దీనికి సంబంధించి డిపిఆర్ రూపొందించాలన్నారు. కాలవగట్లకు, కరకట్టలకు గండ్లు పడకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలన్నారు. దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులకు సంబంధించి కేంద్రం నుంచి నిధులు గ్రాంటు రూపంలో వస్తాయన్నారు.

## అణు పరీక్షలకు ఉత్తర కొరియా సన్నాహాలు 5లో



సంఘటన జరిగిన సాయి ఫైర్ వర్క్స్ ప్రాంతం

# పిడుగుపాటుకు బాణాసంచా కేంద్రం దగ్ధం!

## ఇద్దరు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఆకస్మిక వాన, అదిరిపడే పిడుగులు, చూస్తుండగానే పెద్ద శబ్దంతో పిడుగుపాటు, దట్టమైన పొగలు, మహిళల ఆర్తనాదాలు ఏం జరిగిందో తెలుసుకునే లోపే ఇద్దరు మహిళలు మృత్యువాత పడ్డారు. కాలిన గాయాలతో పరుగులు పెడుతూ రోడ్లపైకి కొందరు, వరిచేల వెంబడి మరి కొందరు పరుగులు పెడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం పసలపూడి రెవెన్యూ గ్రామ పరిధిలో సూర్యారావుపాలెం గ్రామ శివారులో వరిచేల మధ్యలో సాయి ఫైర్ వర్క్స్ బాణా సంచా తయారీ కేంద్రం ఉంది.

బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో ఉరుములు, పిడుగులతో భారీ వర్షం కురిసింది. హఠాత్తుగా ఒక పిడుగు బాణాసంచా తయారీ కేంద్రం వద్ద ఉన్న కొబ్బరి చెట్టుపై పడింది. కొబ్బరి చెట్టుపై చెలరేగిన మంటలు రెప్పపాటు కాలంలో బాణాసంచా తయారీ కేంద్రానికి వ్యాప్తి చెంది, మంటలు చుట్టుముట్టడంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. తయారీ కేంద్రంలో పనిచేస్తున్న వ్యక్తులు దట్టమైన పొగ, మంటలలో చిక్కుకుని ఆహాకారాలతో పరుగులు పెట్టారు. కొందరు మంటల్లో చిక్కుకు పోయారు. వారిలో ఇద్దరు మహిళలు సజీవ దహనం కాబడి మృత్యువాత పడగా, నలుగురు మహిళలు, ఒక వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యారు.

మృతి చెందిన వారిలో సాయి ఫైర్ వర్క్స్ యజమాని భార్య శ్రీవల్లి (35), మరో మహిళ గుమ్మడి సునీత (38) ఉన్నారు. కడిమి కుమారి, చుక్కా పెద్దింట్లు, మందలంక కమలరత్న, శీలం లక్ష్మి అనే నలుగురు మహిళలకు, విప్పర్తి >>2

వార్త

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివితేటలు ఉండీ అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యశుద్ధి అవసరం.

-సి.డబ్ల్యు. వెండైట్

# జ్వరాల వలయంలో ప్రజారోగ్యం!

ఏవరి గోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే రాజకీయాల వ్యూహాలు, ప్రతి వ్యూహాలు, ఎత్తులు, పైఎత్తులతో నేతలు మునిగి తేలుతున్నారు. డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ, ఇతర విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. విషజ్వరాల బారిన పడి ఎందరో అసువులు బాస్తుండగా, కోట్లాది మంది ఆస్పత్రిపాలవుతున్నారు. బహుశా తెలుగు రాష్ట్రాలతోసహా మరికొన్ని రాష్ట్రాల్లో ఇంతటి తీవ్ర పరిస్థితి గతంలో ఎదుర్కొన్న దాఖలాలు లేవని డాక్టర్లే చెబుతున్నారు. ఇంతటి పరిస్థితి ఉన్నా ప్రజల స్థితిని పట్టించుకునే తీరిక, ఓపిక పాలకులకు ఉన్నట్లు కన్పించడం లేదు. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్, గుండె, కిడ్నీజబ్బులు కూడా ప్రబలిపోతున్నాయి. ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అని కాకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని, ఎన్నో కొత్తమందులు కొనుగొన్నట్టు చెప్పుకుంటున్నా మానవుని మేధాశక్తిని సవాల్‌చేస్తూ ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. అవి ఎందుకు వస్తాయో,ఎలా వస్తాయో చెప్పలేని పరిస్థితి. సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల ప్రబలే రోగాలు, మరణాలను కొందరు రాజకీయ నేతలు రాజకీయ వివాదాలకు వాడుకుంటున్నారే తప్ప పరిష్కరించే ప్రయత్నం జరగడం లేదనే చెప్పొచ్చు. ముఖ్యంగా కొన్ని వ్యాధులు సోకిన లక్ష్మిప్రసన్నుల సంగతి ఎలా ఉంచినా మధ్యతరగతి, రెక్కాడితే డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారి పరిస్థితి దారుణంగా ఉంది. కొత్త కొత్త వ్యాధులు వారిని గడగడలాడిస్తున్నాయి. ఒకటి,రెండు రోజులుకాదు.వారాల తరబడి నెలల తరబడి మంచం వదలలేకపోతున్నారు. ఇటీవల కనుమరుగవుతుందనుకున్న చికెన్‌గున్యా ఈసారి రెట్టింపుస్థాయిలో విస్తరిస్తున్నది. చికెన్‌గున్యా వ్యాధిసోకిన వారు అయితే ఒకటి, రెండు రోజులుకాదు వారాల తరబడి మంచాన్ని వదలలేకపోతున్నారు. కాలకృత్యాలు కూడా మరొకరి సహాయం లేకుండా తీర్చుకోలేకపోతున్నారు. గత రెండు,మూడేళ్లుగా ఈ వ్యాధి కొంత తగ్గినట్టు కన్పించినా ఈ యేడాది చాలా ప్రాంతాల్లో సోకినట్టు వార్తలు అందుతున్నాయి. వాస్తవంగా చికెన్ గున్యా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. మొదటిసారిగా 1953లోనే టాంజేనియాలో దీనిని కొనుగొన్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. 1955లో కోల్‌కత్తాలో కన్పించింది. తిరిగి 1962 ప్రాంతంలో కేరళ, తమిళనాడులో వ్యాపించిఅప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించింది. ఈడిసీ ఈజిప్ట్ అనే దోమకాటువల్ల వచ్చే ఈవ్యాధిని నియంత్రించలేకపోతున్నారు. ఇప్పుడు డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ వంటి వ్యాధులు కూడా వీరవిహారం చేస్తున్నాయి. నగరాల్లో ఉన్న వారికి అంతో ఇంతో వైద్యం దొరుకుతున్నా దేశానికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికీ వైద్యం అనేది స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లుదాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడంలేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైయేడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో పేదలు,దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లలోఖర్చు చేస్తున్నారు. నకిలీ,నాసిరకం మందులు ప్రజల ఆరోగ్యాన్ని పతనం అంచునకు తీసుకుపోతున్నాయి. ప్రభుత్వరంగంలో వైద్యం అందని ద్రాక్షపండుగా తయారైంది. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్న చిన్న వ్యాధులకు కూడా సూదిమందు, మందుబిళ్లలు దొరకడం గగనమైపోతున్నది. అసలు నిబంధనల ప్రకారం మౌలిక వసతులు ప్రజారోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల్లో పాలకులకు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. మొన్న కరోనా విజృంభణ సమయంలో మౌలిక వసతుల పరిస్థితి ఎలాఉందో బయటపడింది. చివరకు ప్రాణవాయువు అందించలేకపోవడంతో ఎందరోఅమాయకులప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇటు కనీస మౌలిక వసతులు లేకపోవడం, మారుమూల ప్రాంతాలకు సిబ్బందిని పంపలేకపోవడంతో పరిస్థితి చేయిజారుతున్నది. కొన్నిపిఎస్‌ఇలు యేళ్లతరబడి డాక్టర్లు లేకుండానే నడుస్తున్నాయి. గ్రామీణ ప్రజలను అల్లాడిస్తున్న విషజ్వరాల సమాచారాన్ని సేకరించేవారే కరవయ్యారు. గతంలో గ్రామీణప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ కార్యక్రమం జరుగుతున్నట్టు కన్పించదు. సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవం. కానీ ఉన్న సిబ్బంది కూడా గ్రామాలకువెళ్లే పరిస్థితుల్లో లేరు. చాలావరకు పట్టణాలకు పరిమితమై అప్పుడప్పుడు గ్రామాలకు వెళ్లివస్తున్నారు. అందువల్ల వ్యాధుల తీవ్రత గురించి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. రోగులకు చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి. ఈ రోగాలకు మూలకారణలైన పారిశుధ్యం, మురుగునీరు,తదితరఅంశాల్లో ఒకనిర్దిష్టమైన ప్రణాళికతో చర్యలు చేపట్టాలి. ప్రజారోగ్య సంరక్షణబాధ్యత ప్రభుత్వంపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.



వోల్టేర్

జీవితంలో ప్రతి నిముషాన్నీ వ్యర్థంచేయక ఉపయోగించుకో! లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.



నెపోలియన్

# రాజ్యాధికారం వైపు బిసిల అడుగులు

**ప్రలోభాలకు లొంగి కులాలవారీగా చీలిపోకుండా తామంతా ఒకే జాతి అనే విషయం గ్రహించి యావత్తు బిసి సమాజం ఒకటిగా నడచి యువతను ఎక్కువగా భాగ స్వాములుగా చేస్తే తాము అనుకున్న రాజ్యాధికారం అనే లక్ష్యం సాధించేందుకు బిసిలకు సులభమౌతుంది. పార్టీపెట్టిన వెంటనే సత్ఫలితాలు రాకపోవచ్చు. అనేక ఒడిదుడుకుల అనంతరం కచ్చితంగా బిసిలు రాజ్యాధికారం సంపాదించే అవకాశం అత్యధికంగా ఉంది. తెలంగాణా రాష్ట్రంలో రాజ్యాధికారం వైపు బిసిలు వేసే అడుగులు దేశంలోని బిసిలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని కచ్చితంగా చెప్పవచ్చు. విత్తనం వేస్తేనేకదా మహావృక్షమై పదిమందికి నీడనిచ్చేది.**

కైలాసాని శివప్రసాద్

తెలుగు రాష్ట్రాలు రెండూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా కలసి ఉన్నప్పటినుంచి అనేక సంవత్సరాలుగా బిసిలు రాజకీయపార్టీ పెడతారని బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇంతవరకు ఆ వార్తలు కార్యరూపం దాల్చకపోవటం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండుగా విడిపోయి తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించాక బిసిలు రాజకీయ పార్టీ ప్రారంభిస్తున్నారనే వార్తలు విస్తృతంగా ప్రజలలోకి వెళ్లాయి. అయినా ఇప్పటివరకు బిసిల రాజకీయ పార్టీ ఏర్పాటుకు ఏ ఒక్క నాయకుడు నడుంబిగించిన దాఖలాలు లేవు. వాస్తవంగా తెలంగాణా రాష్ట్రంలో బిసిలుచాలా బలీయమైన శక్తిగా ఉన్నారనేది నిర్వివాదాంశం. రాష్ట్ర శాసన సభకు ఇటీవల జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిసిని ప్రకటించటం, కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించటం, ఇటీవల కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షునిగా బిసి అభ్యర్థిని నియమించటం రాష్ట్రంలోబిసిలు బలంగా ఉన్నారనేదానికి నిదర్శనం. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులలో 139కులాలున్నాయి. అంతకు రెట్టింపు స్థాయిలో ఆ కులాలకు సంఘాలు ఉండటం గమనార్హం. ఈ పరిణామం ఆహ్వానించదగినదే అయినా, ఆ కులసంఘ నాయకుల మధ్య ఐకమత్యం లేకపోవటం రాష్ట్రంలో బిసిల పార్టీ ఆవిర్భావానికి అవరోధంగా కనిపిస్తూఉంది. తెలంగాణా రాష్ట్రంలో సుమారు 58శాతం బిసిలున్నారు. రాష్ట్రంలోని బిసిలలో ఉన్న పోరాట పటిమ దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేదనేచెప్పాలి. తమ హక్కుల సాధన కొరకు తెలంగాణాలోని బిసిలు చేసే ఉద్యమాలు దేశానికి ఆదర్శమనటంలో ఎటువంటి సందేహంలేదు. బిసి కులాల జనగణన చేయటంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంటే ఈ విషయంపై బిసి సంఘ నాయకులు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి విజయం సాధించారు. మూడు నెలల్లోపు బిసిల జనగణన పూర్తిచేయమని రాష్ట్ర హైకోర్ట్ రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. బిసిల జనాభా అధికారికంగా లెక్కించటం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి సహేతుకంగా కనిపించింది. కాని బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి జనాభా లెక్కించటం సమంజసంగా కనిపించకపోవటం ఆశ్చర్యకరం. తెలంగాణా రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల సమయంలో 2023 నవంబర్ 9 తేదీన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించింది. ఆ బిసి డిక్లరేషన్ పట్ల ఆకర్షితులైన అత్యధిక శాతం బిసిలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు. పర్యవసానంగా రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. అప్పటి టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మాణిక్ రావ్ ఠాకూర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతల సమక్షంలో కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బిసి డిక్లరేషన్‌ను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు స్థానికసంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించటం వంటి అనేక హామీలు ఆ బిసి డిక్లరేషన్లో పొందుపరిచారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు గడుస్తున్నా బిసి డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్న ఆలోచన ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి తట్టలేదు. తమ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్‌ను అటకెక్కిస్తుందని భావించిన బిసి కుల సంఘాలన్నీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కాయి. బిసి కులగణన, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు, బిసి డిక్లరేషన్ అమలు చేయమని రాష్ట్రంలోని బిసిసంఘాలు అన్నీ ఉద్యమ బాటపట్టాయి. కొందరు బిసి నాయకులు ఏకంగా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవటం గమనార్హం. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలకు, బిసి సంఘాల ఉద్యమ తీవ్రతకు తలొగ్గిన రాష్ట్రప్రభుత్వం రెండు నెలల్లోపు రాష్ట్రంలోసంపూర్ణ కులగణన చేయాలని నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో కులగణన తర్వాతనే రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికలు




జరుపుతామని, బిసిల రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేసేందుకే రాష్ట్రంలో కులగణన చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ పరిణామం కచ్చితంగా రాష్ట్రంలోని బిసిలు సాధించిన విజయమనటంలోఎటువంటి సందేహం లేదు. రాష్ట్రంలోని బిసి సంఘనాయకుల ఉద్యమ స్ఫూర్తిని కూడా ఈ సందర్భంగా కచ్చితంగా అభినందించాలి. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని బిసి సంఘాలు, నాయకులు ఒకే వేదికపైకి వస్తే బిసిల రాజకీయ పార్టీ ఆవిర్భావాన్ని, అధికారంలోకి రావటాన్ని ఏశక్తీ అడ్డుకోలేదు. బిసి సంఘాలు విడిగా ఎవరికి తోచినరీతిలో వారు ఉద్యమాలు చేస్తున్నంత కాలం రాజకీయ పార్టీలకు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకు వచ్చే ఓటర్లుగానే బిసిలు మిగిలిపోతారు. బిసిల సమస్యలు ఎప్పటికీ తీరవు. ఎంతోకాలం నుంచి రాజ్యాధికారం కొరకు బిసిలు కంటున్న కలలు కలలుగానే మిగిలిపోతాయని కచ్చితంగా చెప్పవచ్చు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అత్యధికంగా నష్టపోయిందిరెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా 56 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల వారే అనటంలో ఎటువంటి సందేహం లేదు. దేశంలోని బిసిల జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోయి అన్నిరంగాలలో వెనుకబడిపోతున్నారు. దీనికి ప్రధాన కారణం దేశంలో ఉన్న రాజకీయ పార్టీల కుటిలబుద్ధే అని కచ్చితంగా చెప్పవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 43 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అనుభవించింది. ఆ సమయంలో ఒక్క బిసి వ్యక్తిని కూడా ముఖ్యమంత్రి స్థానంపై కాంగ్రెస్ పార్టీ కూర్చోబెట్టలేదు. ప్రస్తుతం కూడా తెలంగాణా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే ముఖ్యమంత్రి పీఠం కట్టబెట్టింది. అదే విధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించింది. ఆ సమయంలో బిసిలు, బిసిల సమస్యలు కాంగ్రెస్ పార్టీకి గుర్తుకురాకపోవటం శోచనీయం. అదేవిధంగా ఇటీవల తెలంగాణా రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తమ పార్టీ తరపున బిసిని ముఖ్యమంత్రి చేస్తామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. అదే బిజెపి కేంద్ర పరిధిలోని బిసి కులగణన, బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కేటాయించటం వంటి అనేకబిసిలకు సంబంధించిన విషయాలను గాలికి వదిలేసింది. బిసిల సమస్యలు పరిష్కరించకుండా బిసిలు ఈ పార్టీలను ఎందుకు నమ్ముతారు? వ్యక్తిగత పార్టీలైన ప్రాంతీయ పార్టీలకు బిసిల అభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటుందో ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవచ్చు. దేశంలో సగానికిపైగా ఉన్న బిసిల కులగణన చేయాలంటే దేశంలోని ప్రాంతీయ, రాజకీయ పార్టీలకు భయం. చిత్తశుద్ధితో శాశ్వత పథకాలు అమలుచేసి బిసిలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తే దేశం యావత్తు పాలనా పగ్గాలు వారి చేతులలోకి పోతాయని రాజకీయ పార్టీలు భావిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ విషయాన్ని స్పష్టంగాగ్రహించి రాజకీయ పార్టీలు గత ఏడు దశాబ్దాలుగా తమకు న్యాయం చేయటం లేదని భావించి రాజ్యాధికారంలో తమ జనాభాకు తగిన ప్రాతినిధ్యాన్ని సంపాదించుకొని తమ జాతుల జీవితాలు బాగు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో బిసిలు రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్నారు. కాని బిసిలను రాజ్యాధికారం వైపు నడిపించే నాయకత్వం మాత్రం కనిపించటం లేదు. దీనికిదశాబ్దాల తరబడి తమ జాతుల హక్కుల కొరకు ఉద్యమాలు చేస్తున్న నాయకులు,ఉన్నతస్థానాలలో రిటైర్ అయిన ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగులు, విద్యాధికులు, మేధావులు ఎటువంటి భేషజాలకు పోకుండా పంతాలు, పట్టింపులకు పోకుండా, ఒకే వేదికపైకి వచ్చి మొత్తం సంఘాలను, నాయకులను, ప్రజలను ఒకే తాటిపై నడిచేటట్లు చర్యలు తీసుకుని రాజకీయపార్టీ స్థాపించి బిసి జనానికి రాజ్యాధికార బాటచూపించవలసిన ఆవశ్యకత ప్రస్తుతం అధికంగా ఉంది. ప్రలోభాలకు లొంగి కులాలవారీగా చీలిపోకుండా తామంతా ఒకే జాతి అనే విషయం గ్రహించి యావత్తు బిసి సమాజం ఒకటిగా నడచి యువతను ఎక్కువగా భాగ స్వాములుగా చేస్తే తాము అనుకున్న రాజ్యాధికారం అనే లక్ష్యం సాధించేందుకు బిసిలకు సులభమౌతుంది. పార్టీపెట్టిన వెంటనే సత్ఫలితాలు రాకపోవచ్చు. అనేక ఒడిదుడుకుల అనంతరం కచ్చితంగా బిసిలు రాజ్యాధికారం సంపాదించే అవకాశం అత్యధికంగా ఉంది. తెలంగాణా రాష్ట్రంలో రాజ్యాధికారం వైపు బిసిలు వేసే అడుగులు దేశంలోని బిసిలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని కచ్చితంగా చెప్పవచ్చు. విత్తనం వేస్తేనేకదా మహావృక్షమై పదిమందికి నీడనిచ్చేది. ●

# భద్రతా మండలిలో భారత్ చేరితేనే బలం

కనుమ ఎల్లారెడ్డి

ఐక్యరాజ్య సమితి పేరుచాలా బలంగా ఉంది. కాని రాజ్యాలే ఐక్యంగా లేవు. దాడులు ప్రతిదాడులతోవిశ్వం భయకంపితమవుతూ ఉంది. పశ్చిమాసియాలో విధ్వంస కాండ పెచ్చరిల్లుతోంది. ఒకపక్క రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎప్పుడు ఆగుతుందో చెప్పలేం. మరి యుద్ధాలను నివారించే ఐక్యరాజ్య సమితి మాటలు ఆయా దేశాలు పెడచెవిన పెడుతున్నాయి. సమితిబలంగా లేనట్లు కనపడుతూ ఉంది. అయితే భద్రతా మండలిలో బలమైన దేశాలే శాశ్వత సభ్య దేశాలుగా ఉన్నాయి. మరోదేశం చేరికపై అవి అంతగాఆసక్తి కనపరచడం లేదు. సమితి ఏర్పడినప్పటి నుంచి అమెరికా, రష్యా, బ్రిటన్,ఫ్రాన్స్, చైనా దేశాలే శాశ్వత హోదా స్థాయిలో ఉన్నాయి. భారత్ చేరికకు అన్ని హంగులున్నా కొన్ని రాజకీయ కారణాలతో ఆ ప్రతిపాదన అమలుకు నోచుకోవడం లేదు. శాశ్వత సభ్య దేశాలలో చైనా మాట మాత్రం కూడా భారత్ పేరుఎత్తుడంలేదు. మిగిలిన దేశాలలో రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు సుముఖంగా ఉన్నా అగ్రదేశం అమెరికా ఆంతర్యం బయటపడటం లేదు. ఒకవేళ అమెరికా చెప్పినా, అది ఇరువురు నాయకులు కలిసినప్పుడు మాత్రమే భద్రతా మండలిలో మీకు అవకాశం అనే కంటితుడుపు మాటలతో భారత్‌ను ఊరిస్తూ ఉంటుంది. వాస్తవానికి భారత్, భద్రతా మండలిలో చేరడం చైనాకు సుతరాము లేదు. రష్యా, ఫ్రాన్స్ మాత్రం భారత్ చేరితే బలం చేకూరుతుందని చెప్పినా అది ఆచరణకు నోచుకోవడం లేదు. బ్రిటన్ కూడా భారత్ చేరితే సంతోషం వ్యక్తం చేస్తుంది. అయితే అది అమెరికా ఎలాచెబితే అలా నడుచుకుంటుంది. చైనా ఒక్కటే అడ్డంకి. అది భారత్ చేరికను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోదు. వీటోపవర్ ఉండడమే కారణం. అయితే అమెరికా నచ్చచెబితే చైనా వెనక్కి తగ్గవచ్చు. కాని చైనా, రష్యా, ఇప్పుడు కొత్త మిత్రత్వంతో ఉన్నాయి. భారత్‌కు, రష్యా అనుకూలమైన చైనా,రష్యా అంటే అమెరికాకు పొసగడం లేదు. పైకి చైనాతో మా సంబంధాలు బాగానే ఉన్నాయి అనిచెప్పినా రష్యాకు అమెరికా అంటేగిట్టదు. ఎందుకంటే ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇవ్వడం, యుద్ధం ఆగకపోవడం కారణం అమెరికానే అనే తలంపుతో రష్యాఉంది. ఇటువంటి తరుణంలో భద్రతా మండలిలో భారత్ చేరిక ఎంతో అవసరం. అందరికీ మిత్రదేశంగా భారత్ తన పాత్రను పోషిస్తుంది. అయితే చైనా ఎంతవరకు భారత్‌ను అంగీకరిస్తుందో చెప్పలేని స్థితి. భారత్ భద్రతా మండలిలో చేరితేనే దానికి అదనపు బలం. ఎందుకంటే భారత్ శాంతికి ప్రాముఖ్యత ఇచ్చే దేశాలలో ముందు ఉంటుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలి అంటే భారతే చొరవ తీసుకోవాలి. ఇక ఏ దేశంతోను సాధ్యంకాదు. కనుక ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఆరోవ దేశంగా భారత్‌చేరికను శాశ్వత సభ్య దేశాలు ఒప్పుకోవాలి. అందుకు అమెరికా ముమ్మరప్రయత్నం చేయాలి. కొన్ని దేశాలు అడ్డుపుల్లవేసినా అమెరికా ఆమోదం తెలిపితే భారత్ చేరిక సాధ్యం అవుతుంది. అయితే చైనా ఎంతవరకు సహకరిస్తుందో అనే సంశయం వ్యక్తమవుతోంది. ఏదిఏమైనా శాశ్వత సభ్య దేశాలు రాజకీయాలు పక్కనపెట్టి సమితిలో సంస్కరణలు చేపట్టాలి. ఇందులో ముందుగా చైనా ముందుకు రావాలి. చైనా ముందుకువస్తే రష్యా సహకరిస్తుంది. అంతేకాని కొన్ని శిఖరాగ్ర సమావేశాలలో భారత్‌కు స్థానంకల్పించాలి అని బాకా ఊదితేచాలదు. అందుకు తీవ్ర ప్రయత్నాలుచేయాలి. ఇటీవల బ్రిక్స్ సమావేశంలోమండలిలో భారత్‌కుస్థానం అనేమాట వినిపించింది. కేవలం మాటేకాక ఆ దిశలో చర్యలుచేపట్టాలి. విశ్వం శాంతిగా ఉండాలంటే భారత్ మండలిలో చేరితేనే ఇక యుద్ధాలమాటలు వినపడవు. ఎందుకంటే భారత్ శాంతికాముక దేశం కనుక. ఏతావాతా అగ్రదేశంశాసిస్తే భారత్‌కుప్రవేశం సులువుఅవుతుంది. భారత్ ప్రవేశానికి రాజకీయాలు అడ్డు ఉండకూడదు. ఇటీవల బ్రిక్స్ దేశాలు కూడా కొత్తదేశాల చేరికకు ఆమోదం తెలిపాయి. అలాగే భద్రతామండలిలో కూడావిస్తరణచేపట్టాలి. ●

# ప్రాణికోటి ఆయువు తగ్గిస్తున్న విషవాయువు



డా.చిట్యాల రవీందర్

ఇటీవలి కాలంలో ఢిల్లీలోవాయు కాలుష్యం మరింత తీవ్రమైందని వార్తలు వెలువడుతున్నాయి. దేశ రాజధాని అనేక సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాయు కాలుష్యం ఇప్పట్లో తగ్గే సూచనలేవీ కనిపించడంలేదు. ప్రజల ఆరోగ్యం పాలవుతుండడంతోపాటు, సాధారణ జీవన విధానంలోనూ తీవ్రమైన ప్రభావాలు కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పక్క దేశమైన పాకిస్థాన్‌లోని లాహోర్ నగరం ప్రపంచవ్యాప్తంగా అత్యంత చెడ్డైన వాతావరణ నాణ్యత సూచీతో వార్తల్లో నిలిచింది. ప్రధానంగా శీతాకాలంలో ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడం పరిపాటిగా మారింది. వాయువుల కాలుష్యానికి ప్రధాన కారణాలుగా పరిశ్రమల వ్యర్థాలు, ట్రాఫిక్ వ్యర్థాలు, పొగాకులు, పంట వ్యర్థాల దహనం, బిల్డింగ్ నిర్మాణం వంటి ఎన్నోఅంశాలు పేర్కొనవచ్చు. దీని వలన వాతావరణంలో విష వాయువులు, ప్రధానంగా కార్బన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్స్, వంటి కణాలు ఎక్కువ అవుతున్నాయి. ఈ విషవాయువుల ప్రభావం మన శరీరంపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతుంది. శ్వాసకోశ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల కేన్సర్ వంటి ప్రాణాంతక సమస్యలకు ఇది కారణమవుతోంది. ప్రపంచంలోనే అత్యంత అధ్వాన్న కలిగిన నగరాల జాబితాలో ప్రస్తుతం లాహోర్ ముందు వరుసలో ఉంది. అక్కడి సాధారణ స్థాయి కంటే చాలా ఎక్కువగా ఉండటం వలన ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. 500 కంటే ఎక్కువ స్థాయి ఉండటం దీని తీవ్రతను తెలిపే సూచిక. లాహోర్‌లోని కాలుష్య కారణాలుగా పరిశ్రమలు, రహదారి గందరగోళాలు, పంటవ్యర్థాల కాల్చివేత వంటివి ప్రధానమైనవి. భారతదేశంలో ఢిల్లీ వంటి నగరాల వాయుకాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వాలు అనేక ప్రయత్నాలు చేస్తున్నా, అవి సక్రమంగా అమలులోకి రాకపోవడం ఒక పెద్దసమస్యగా నిలిచింది. రైతులు పంట వ్యర్థాల దహనం తగ్గించడం, పంట వ్యర్థాలను కాల్చివేయకుండా వాటిని పునర్వినియోగపరచుకునే మార్గాలను ఆవిష్కరించడంపై దృష్టిపెట్టాలి. వాహనాలలో పరిశ్రమల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు పునర్వినియోగ ఇంధనాల వినియోగంపై దృష్టిపెట్టడం ముఖ్యం.



పచ్చదనాన్ని పెంచడం ద్వారా వాయుకాలుష్యాన్ని తగ్గించవచ్చు. వాయుకాలుష్యం ఒక్క ఢిల్లీనే కాదు, ప్రపంచంలోని అనేక మహానగరాలకు చెందిన సమస్యగాఉంది. ప్రత్యేకించి భారతదేశం, పాకిస్థాన్ వంటి దేశాలలో ఇది మరింత తీవ్రమవుతోంది. ఎక్యూఐ అధ్వాన్నం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ తరుణంలో మనం చేపట్టాల్సిన చర్యలు తక్షణమే అవసరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం వాయు నాణ్యత విషయానికివస్తే రెండు రాష్ట్రాల్లో వేర్వేరు ప్రాంతాల్లో వాయు నాణ్యత స్థాయిలు భిన్నంగా ఉన్నాయి. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో, వాయు నాణ్యతా సూచీ 71-99 మధ్యలో ఉంది. ఇది సాధారణంగా 'మధ్యస్థ' స్థాయిలో ఉంటుంది. ఇది ప్రజలు బయటకు వెళ్లే సమయంలో కొద్దిగా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో, కొన్ని పట్టణాల్లో పరిస్థితి కాస్త అధ్వాన్నంగా ఉంది. ఉదాహరణకు తుని, విజయనగరం, తెనాలి, వంటి ప్రాంతాల్లో ఎక్యూఐ పూర్వకస్థాయిలోఉంది. ఈ స్థాయిలో వాయుకాలుష్యం ఎక్కువగా ఉండటంతోకొంత మంది ప్రజలకు ఆరోగ్య సమస్యలు కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా శ్వాససంబంధిత సమస్యలు ఉన్నవారికి. అందువల్ల తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వాయు నాణ్యత సాధారణ స్థాయికి కంటే దిగువన ఉంది. కాబట్టి వాయు కాలుష్యాన్ని నివారించడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ముఖ్యంగా పిఎం2.5 స్థాయిలు ఎక్కువగా ఉండే సమయంలో, దీపావళి సమయంలో భారతదేశంలో వాయు నాణ్యతా సూచీ సాధారణంగా అధ్వాన్న స్థాయిలకు చేరే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీపావళి సందర్భంగా ఉపయోగించే పటాకుల వలన అధికస్థాయిలో వాయు కాలుష్యం జరుగుతుంది. ముఖ్యంగా పిఎం2.5, పిఎం10 పార్టికల్స్ విపరీతంగా పెరుగుతాయి. పటాకులు కాల్చడం వలన వాయుకాలుష్యం సాధారణ స్థాయి కంటే ఎక్కువగా ఉండి 'పూర్వక'లేదా 'తీవ్రమైన' స్థాయికి చేరే అవకాశం ఉంది. ఇందులోప్రధానంగా భారీనగరాలు, ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, కోల్‌కతా వంటి మెట్రో నగరాల్లో పరిస్థితి అత్యంత గణనీయంగా ఉంటుంది. ఢిల్లీలో గత సంవత్సరాల్లో దీపావళి సమయంలో ఎక్యూఐ అత్యధికంగా 'తీవ్ర కాలుష్యం' స్థాయికి చేరిందని నివేదికలు సూచిస్తున్నాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు జాగ్రత్త వహించాలి. దీపావళి సమయంలో ప్రభుత్వాలు తరచూ కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకుంటున్నాయి. అయితే పటాకుల వాడకాన్ని తగ్గించడంలేదా సాంకేతికంగా తక్కువ కాలుష్యం కలిగే పటాకులను వినియోగించడం వంటి చర్యలు తీసుకోవాలి. అందువల్ల దీపావళి సమయంలో వాయు నాణ్యత పతనం అవడం సాధారణం. ముఖ్యంగా పెద్ద నగరాల్లోని ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ●

# ప్రజావాక్కు



## రాజకీయాల్లో పెరుగుతున్న సినీనటులు

**తమిళనాట** రాజకీయాలు మొదటి నుంచి సినీ పరిశ్రమతో ముడిపడ్డాయి. సినీనటులు, రచయితలు ముఖ్యమంత్రులయ్యారు. కాని తరువాతితరం నటులైన విజయకాంత్,కమలాహసన్ రాజకీయ పార్టీలను పెట్టి నిలదొక్కుకోలేకపోయారు. సూపర్‌స్టార్‌గా వెలిగిపోతున్నరజనీకాంత్ కూడా ఓ పార్టీని స్థాపించి విరమించుకున్నాడు. విజయ్ అనే తమిళ నటుడు ఈ మధ్య కొన్ని సినిమాల్లో నటించి అవి సూపర్ డూపర్ హిట్లు కావడంతో తమిళనాట సూపర్‌స్టార్‌గా పేరు తెచ్చుకున్నాడు. కోట్లాది అభిమానులను సంపాదించుకున్నాడు. వీరందరూ తన ఓటు బ్యాంకుగా భావించి సినిమాలు మానేసి ఓ కొత్త ప్రాంతీయ పార్టీని నెలకొల్పాడు. సినిమా అభిమానులు వేరు ఓటర్లు వేరనే విషయం విజయన్‌కు తెలియని సంగతి కాకపోవచ్చు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## చర్చలతోనే సమస్యలకు పరిష్కారం

**భారత్,** చైనా మధ్య సరిహద్దు సమస్య చర్చల ద్వారా పరిష్కారం కావడంతో చర్చల ద్వారా ఎంతటి క్లిష్టమైన సమస్యఅయిన పరిష్కరించే అవకాశం ఉందని చాటినట్టు అయింది. దక్షిణచైనా సముద్రం,హిందూ మహాసముద్రం పైన ఆధిపత్యం వహించాలి అనే ధోరణికి చెక్ పెట్టినట్టు అయింది. వివిధ సెక్టర్లలో చెలరేగిన అశాంతియుత పరిస్థితికి చరమగీతం పెట్టినట్టుఅయింది. చారిత్రకంగా చూసినా 1964 నాటి పంచశిలా ఒప్పందం నాటి స్ఫూర్తి కొనసాగించినట్టు అయింది. మారణహోమం లేదా హక్కుల హననం గురించి విస్తృత విశాల చర్చ ఒకటి జరిగింది.

-భారత అవినాష్, జనగామ

## డిజిటల్ అరెస్టులు

**ప్రస్తుత** అంతర్జాల యుగంలో డిజిటల్ అరెస్టుల లాంటి సైబర్ మోసాలుఅధికమయ్యాయి. తాజాగా కేంద్రప్రభుత్వం సైబర్ మోసాల బారిన పడకుండా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇదే సందర్భంగా ప్రధాని మోడీ తన తాజా 'మన్ కీ బాత్'లో సైబర్ మోసాల బారిన పడకుండాతీసుకోవాల్సినజాగ్రత్తలను వివరించడం జరిగింది. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఉపయోగించుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా పౌర సమాజం స్వీయ విచక్షణతో సైబర్ మోసాలను ఎదుర్కోవాలి .

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్దిపేటజిల్లా

## విద్యార్థులకు 'అపార్' కష్టాలు

**కేంద్రం** నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా వన్ నేషన్ వన్ స్టూడెంట్ అనే నినాదంతో ప్రతి విద్యార్థికి అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) సంఖ్య అందించేందుకు శ్రీకారంచుట్టింది. ఇందు కొరకు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉంది. ఈనమోదుకు తప్పులు తడకగా ఉన్న ఆధార్‌వివరాలు ఆటంకంగా మారుతున్నాయి. విద్యార్థి ఇంటి పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, స్పెల్లింగ్ దోషాలు అధికంగా ఉంటున్నాయి. 50 శాతానికిపైగా విద్యార్థులలో ఈ దోషాలు ఉన్నాయి. ముందుగా ఆధార్ సరి చేసుకుంటేనే అపార్‌నమోదు సాధ్యమని ప్రధానోపాధ్యాయులు తెలపడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాల వద్ద పడికాపులు కాస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

## పిఎం కిసాన్ నిబంధనలు సవరించాలి

**ప్రధానమంత్రి** కిసాన్‌సమ్మాన్ నిధి పథకం ప్రారంభించినప్పటి పాత మార్గదర్శకాలనే ఇప్పటికీ కొనసాగించడం కారణంగా లక్షలాది మంది రైతులకు కేంద్రప్రభుత్వ సాయం అందడం లేదు. దేశవ్యాప్తంగా ఐదెకరాలలోపు సాగు భూమి ఉన్న రైతులకు కేంద్రం పిఎంకిసాన్ స్కీం ప్రవేశపెట్టింది. ఈ పథకం కిందయేటా రూ.ఆరువేల నగదును మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. 2018 డిసెంబరు నుంచి 2019 ఫిబ్రవరి1 మధ్య భూమిఎవరి పేరుతో ఉంటే వారే పిఎంకిసాన్ పథకానికి అర్హులని కేంద్ర మార్గదర్శకాల్లో పేర్కొంది. భూ యజమాని మరణిస్తే వారసులకు భూమి సంక్రమించడం అలాగే ఇతర రైతులు భూమి కొనుగోలు చేయడం చాలా వరకు భూ బదలాయింపులు జరుగుతున్నాయి. పిఎంకిసాన్ పథకంలో ప్రస్తుతం అమలుచేస్తున్న నిబంధనలను సవరించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ఎస్‌జిటిలకు ఓటు హక్కు కల్పించాలి

**ఉపాధ్యాయ** శాసన మండలి ఎన్నికలలో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఎనభై శాతం మంది సెకండరీ గ్రేడ్ టీచర్‌లకు, స్కూల్ అసిస్టెంట్‌లకు ఓటు హక్కు లేకపోవడం అప్రజాస్వామికం, విచారకరం. ఉన్నత విద్యార్హతలు ఉండి కనీసం ఓటు హక్కు లేకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. 1950లో చేసిన చట్టాన్ని సవరించి సెకండరీ గ్రేడ్ టీచర్‌లకు ఓటు హక్కు కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com




# అంగరంగ వైభవంగా అయోధ్యలో దీపోత్సవం

**అయోధ్య,అక్టోబరు 30:** అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగిన తర్వాత మొట్టమొదటిసారిగా వెలిగిస్తున్న 28 లక్షల దీపాలతో యుపి ప్రభుత్వం ప్రపంచ గిన్నిస్ రికార్డుల్లో నమోదయింది. పర్యాటకశాఖ అయోధ్యను అలంకరించి సుందరంగా తీర్చిదిద్దేబాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించింది. అయోధ్యలో కాలుష్యరహిత హరిత బాణసంచాకూడా కొత్తనమూనాను సృష్టించి అయోధ్యభక్తులు రికార్డుసాధించారు. 500 ఏళ్ల తర్వాత అయోధ్యలో నేడు బాలరాముడి సన్నిధిలో దీపావళి వేడుకలు అట్టహాసంగా ప్రారంభించారు. కొత్త ఆలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన జరిగిన తర్వాత ఇదే మొదటి దీపావళి. మొత్తం సరయూనాదిఘాట్లు, నగరంలోని వీధులు, కూడళ్లతోసహా అన్ని చోట్ల 28 లక్షల దీపాలతో అలంకరించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దీపాలను వెలిగించి లాంఛనంగాప్రారంభించారు.

రామ్‌కిపైడి, భజన సంధ్యాస్థల్, చౌదరిచరణ్‌సింగ్‌ఘాట్‌లవద్ద మొత్తం దీపాలన్నీ ఏర్పాటయ్యాయి. యుపి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో 25,12,585 దీపాలను వెలిగించి గిన్నెస్ రికార్డులు సాధించారు. అతిపెద్ద నూనెదీపాల ప్రదర్శనకుగాను మరో గిన్నెస్ వరల్డ్ రికార్డును అయోధ్య దీపోత్సవం సాధించింది. గిన్నెస్ వరల్డ్ రికార్డుల కన్సల్టెంట్ నిశ్చల్ బరోట్ నేతృత్వంలోని 30 మంది బృందం 55 ఘాట్‌లలో డ్రోన్‌లు ఉపయోగించి దీపాలను లెక్కించింది. యుపిలోని సరయూనదీ తీరాన దీపోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. లక్షల దీపాలతో సరయూ తీరం దేదీప్యమానంగా వెలుగుతోంది. ఈ కార్యక్రమానికి సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరయి ప్రత్యేక పూజలుచేసారు. 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డుల లక్ష్యంతో అధికారులు స్థానిక చేతివృత్తులవారినుంచి 289 లక్షల దీపాలు ఆర్డర్‌చేసారు.

ఈ వేడుక నేపథ్యంలోప్రజల భద్రతకసం అయోధ్య నగరం అంతా సుమారు పదివేలమందితో బందోబస్తు ఏర్పాట్లుచేసారు.పదోనంబర్‌ఘాట్ వద్ద కార్యక్రమానికి శుభసూచకంగా స్వస్తిక్‌రూపంలో 80వేల దీపాలను పెట్టారు. ఘాట్లవద్ద ఐదునుంచి ఆరువేలమంది అతిథులు బసచేసేందుకు ఏర్పాట్లుచేసారు. దీపోత్సవ్ నోడల్ అధికారి సంత్‌శరణ్‌మిశ్రా మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరుకాలేనివారికోసం నలబైకిపైగా జంబో ఎల్ఇడిస్క్రీన్‌లద్వారా ప్రత్యక్షప్రసారంచేసారు. ఈ వేడుకల్లో మైన్మార్, నేపాల్, థాయిలాండ్, మలేసియా, కంబోడియా, ఇండోనేసియా వంటి దేశాల కళాకారుల నృత్యప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి. లేజర్‌షో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.



# స్పెయిన్‌ను కుదిపేస్తున్న వరదలు

**మ్యాడ్రిడ్, అక్టోబరు 30:** స్పెయిన్‌లోని తూర్పు, దక్షిణప్రాంతాల్లో భారీ వరదలు తీవ్ర భీభత్సం సృష్టించాయి. ఈ వరదల్లో చిక్కుకుని ఇప్పటివరకూ సుమారు 51 మంది మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. తీవ్రమైన తుపాను కారణంగా సంభవించిన వరదల్లో పలువురు కొట్టుకునిపోయినట్లు తెలిపారు. ఇపుడు వీరికోసం గాలింపుచర్యలు ముమ్మరం అయ్యాయి. వాలెన్సియాపరిసర ప్రాంతాల్లో ముందురోజు భారీ వర్షం కురిసింది. భారీ వరదలకు వీదుల్లో ఉండే కార్లుసైతం కొట్టుకుని పోయాయి. కార్లు కొట్టుకుపోతున్న విడియోలు సోషల్‌మీడియాలోవైరల్‌గా మారాయి. వరదల్లో కొట్టుకుపోయిన బాధితులను గుర్తించేసహాయకచర్యలు కొనసాగుతున్నాయి. వాలెన్సియా ప్రభుత్వం అత్యవసర సేవలు అందిస్తోంది. రెస్క్యూకార్యకలాపాలు కొనసాగుతున్నాయి. బుధవారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలుచేసింది. వరదలకారణంగా కొన్ని ప్రాంతాల్లో రైలు సేవలకు అంతరాయం కలిగింది. మరోవైపు అండలూసియాలో 276 మంది ప్రయాణీకులతో వెళుతున్న హైస్పీడు రైలు పట్టాలు తప్పింది. అయితే ఈఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానిక అధికారులు వెల్లడించారు. కాగా స్పెయిన్ ప్రధానమంత్రిపెడ్రో శాంచెజ్ ఎక్స్‌లో స్పందిస్తూ తప్పిపోయిన వ్యక్తులు తపానుకారణంగా సంభవించిననష్టం గురించి ఆందోళనగా ఉందని అన్నారు. అధికారుల సలహాలనుప్రజలు అనుసరించి అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలనికోరారు.



# ఇజ్రాయెల్‌ను వేధిస్తున్న సైన్యం కొరత

**జెరూసలెం, అక్టోబరు 30:** హమాస్‌మెరుపుదాడి తర్వాత గాజాపై ప్రతీకార దాడితో మొదలయిన ఇజ్రాయెల్‌పోరు ఏడాదికాలంగా కొనసాగిస్తోంది. అదే సమయంలో లెబనాన్‌లోని హెజ్‌బొల్లాతోనూ యుద్ధంచేస్తున్న ఇజ్రాయెల్‌కు బలగాల కొరత ఏర్పడింది. ఇప్పటికే లక్షలమంది రిజర్విస్టుల సేవలను వినియోగించుకున్న ఇజ్రాయెల్ సైన్యం వారి గడువు ముగుస్తుండటం కొత్తసైన్యం నియమించుకోడంలో ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌లో నిర్బంధ సైనిక సేవ అమలులో ఉంది. 18 ఏళ్లు నిండిన స్త్రీపురుషులు కొంతకాలం తప్పనిసరిగా సైన్యంలోపనిచేయాలి. వీరిలో కొంతమందికి మినహాయింపు ఉంది. మరోవైపు సైన్యంలో కొంతకాలంపనిచేసినవారు రిజర్విస్టులుగా ఉంటారు. అత్యవసర సమయాల్లోనే వారి సైవలను సైన్యం వాడుకుంటుంది. గత ఏడాది అక్టోబరులో హమాస్ దాడిచేసిన వెంటనే ఇజ్రాయెల్ తన రిజర్విస్టులను ప్రవేశపెట్టింది. ఐడిఎఫ్ ప్రకారం ఇప్పటివరకూ మూడులక్షల అదనపు బలగాలసేవలు వినియోగించుకుంది. వీరిలో 18శాతం పురుషులు 40 ఏళ్లకు పైబడిన వారే. ఈక్రమంలో గాజా యుద్ధంలో 367 మంది సైనికులు ప్రాణాలుకోల్పోగా లెబనాన్‌లో 37మంది చనిపోయారు. గుడువును పెంచుతుండటంతో వారంతా తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అనేకమంది సోషల్‌మీడియాలో బహిరంగంగానే ఫిర్యాదులుచేస్తున్నారు. సొంత ఉపాధిమార్గాలను కుటుంబాలను విడిచి అనేకరోజులు యుద్ధంలో కొనసాగడం ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. సైన్యం కొరత ఉన్నందున యుద్ధాన్ని ముగించాలని వారంతా సర్కారుపై ఒత్తిడిపెంచారు.

# అణుపరీక్షలకు ఉత్తరకొరియా సన్నాహాలు



**సియోల్, అక్టోబరు 30:** ఉత్తరకొరియా తన ఏడో అణుపరీక్షలకు సన్నాహాలు పూర్తిచేసినట్లు తమకు నిర్దిష్టమైన సమాచారం ఉందని దక్షిణకొరియా వెల్లడించింది. ఆ దేశ మిలిటరీ ఏజెన్సీ చట్టసభ సభ్యులకు వివరాలు అందచేసింది. అమెరికాలోని లక్ష్యాలను ఛేదించగల దీర్ఘశ్రేణి క్షిపణిని పరీక్షించేందుకు కూడా ఆ దేశం సిద్ధం అవుతున్నట్లు తెలిపింది. ఉత్తరకొరియా ఈశాన్యపట్టణం పుంగ్గేరిలోని టెస్టింగ్ గ్రౌండ్‌లో అణుపరీక్షను నిర్వహించడానికి సన్నాహాలు పూర్తిచేసిందని, టన్నెల్‌నంబర్3 వద్ద పేలుడు జరిగే అవకాశం ఉందని ఏజెన్సీ వెల్లడించింది. అణుపరీక్ష నవంబరులో ఎప్పుడయినా జరిగే అవకాశం ఉందని తెలిపింది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి మద్దతుగా ఉత్తరకొరియా రష్యాకు పంపిన వేలమంది సైనికులను రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఇప్పటికే మొహరించిందని ఇదంతా చూస్తుంటే యుద్ధానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చన్న అభిప్రాయం వెల్లడించింది. ఈనెల ప్రారంభంలోనే దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ మాట్లాడుతూ వాషింగ్టన్, మిత్రదేశాలపై ఒత్తిడిని పెంచడబానికి అమెరికా ఎన్నికలు జరుగుతున్న సమయంలో అణు, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి పరీక్షలుచేపట్టాలని ఉత్తరకొరియా చూస్తోందని ఆరోపించారు. ఉత్తర, దక్షిణకొరియాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. మే చివరివారంనుంచి దక్షిణకొరియా గగనతలంపైకి వేలసంఖ్యలో చెత్తబెలూన్లుపంపించింది. ఈ క్రమంలోనే దక్షిణకొరియాతో తమకున్న సరిహద్దునుపూర్తిగామూసివేసి రోడ్లను పేల్చివేసింది. రోడ్లు, రైల్వే మార్గాలు కూడా ధ్వంసంచేసింది. ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి నిఘాను పెంచింది. కాగా రష్యా ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధసమయంలో రష్యాకు మద్దతుగా పెద్దసంఖ్యలో ఉత్తరకొరియా సైనికులు ఆదేశానికి వెళ్లడాన్ని దక్షిణకొరియా తీవ్రంగా వ్యతిరేకించింది.

# జస్టిన్‌ట్రూడోకు షాక్ ఇచ్చిన క్యూబెక్ నేతలు

**టొరంటో, అక్టోబరు 30:** కెనడా పార్లమెంటరీ ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. అధికారంలోకి మరోసారి రావాలన్న పట్టుదలతో ఉన్న ప్రధాని జస్టిస్ ట్రూడోకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంకీర్ణ ప్రభుత్వంలోని మిత్రపక్షంనుంచి ట్రూడోకు వ్యతిరేకత ఎదురయింది. క్యూబెక్‌పార్టీ ప్రతిపక్షంతో చేతులు కలపడంతో ట్రూడోకు సవాల్‌గా మారింది. దేశంలోని వృద్ధులభద్రత కోసం తాముచేసిన సూచనలను ప్రభుత్వం పెడచెవిన పెట్టినట్లు క్యూబెక్ పార్టీ ఆరోపించింది. దీనితో ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకున్నట్లు వెల్లడించింది. ప్రజాభివృద్ధికోసం ప్రతిపక్షాలతో చేతులు కలిపినట్లు తెలిపింది. వృద్ధుల భద్రతకోసం వారికి చెల్లింపులను పెంచాలనే డిమాండ్‌ను ట్రూడో ప్రభుత్వానికి ప్రతిపాదించామని దానికి డెడ్‌లైన్‌కూడా పెట్టామని, కానీ అమలుచేయడంలో విఫలం అయిందని క్యూబెక్ నేత ఒకరు వెల్లడించారు. కెనడా పార్లమెంటులో 338 స్థానాలుంటే ట్రూడో లిబరల్ పార్టీకి 153 మంది సభ్యులున్నారు. ప్రధానిమిత్రపక్షాల మద్దతుతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నెట్టుకొచ్చారు. అయితే ఆయన తీరుపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ట్రూడో రాజీనామాచేయాలంటూ 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్‌చేసారు. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి మరోసవాల్‌గా మారింది.వచ్చే ఎన్నికలకుచేసే సన్నాహాలుకూడా దారుణంగా ఉన్నాయని ఎంపిలు అన్నారు. మిత్రపక్షాల సూచనలను పట్టించుకోకపోవడంతో లిబరల్ పార్టీకి గట్టిదెబ్బే తగిలింది. క్యూబెక్‌పార్టీ ప్రతిపక్షంతో చేతులు కలపడంతో ట్రూడో పార్టీ భవిష్యత్తు చిక్కుల్లో పడినట్లు తెలుస్తోంది. కాగా ఖలిస్థానీ మద్దతుదారులను లక్ష్యంగాచేసుకుని భారత ప్రభుత్వ



ఏజెంట్లు పనిచేస్తున్నారని వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లతో సంబంధాలున్నాయి కెనడా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి కేవలం తమ వద్ద గతంలో నిఘా సమాచారం మాత్రమే ఉందని ప్రధాని జస్టిన్‌ట్రూడో ఇటీవల అంగీకరించారు. ఈ ఆరోపణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలుకూడా తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి.

# సల్మాన్ బెదరింపులకేసులో నోయిడా యువకుని అరెస్ట్

## ఎమ్మెల్యే జీషన్, సల్మాన్‌లకు మరోసారి హెచ్చరికలు చేసే ప్లాన్



**ముంబయి, అక్టోబరు 30:** నోయిడాకు చెందిన 20 ఏళ్ల యువకుడు గుర్ఫాన్‌ఖాన్ సల్మాన్ ఖాన్‌కు హెచ్చరికలు చేసినట్లు తేలడంతో పోలీసులు అరెస్టుచేసారు. ఎమ్మెల్యే జీషన్ సిద్ధికీ, సల్మాన్‌లు ఇద్దరికీ ఆతడే హెచ్చరికలుచేసినట్లు తేలింది. నోయిడాలో టాట్టూ ఆర్టిస్టుగా పనిచేస్తున్న గుర్ఫాన్‌ను ముంబయి పోలీసులు అరెస్టుచేసారు. తొలుత ఈ సందేశం ఎమ్మెల్యే ఆఫీస్ నంబరుకువెళ్లింది. దీనితో ఇద్దరినీ హత్యచేసేందుకు కుట్రలుచేస్తున్నారన్న భావనతో పోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. పోలీసులు ఈ నంబర్‌ను కూడా ట్రాక్‌చేసారు. దీనితో వెంటనే నోయిడానుంచి వచ్చినట్లుతేలిన పోలీసులకు గుర్ఫాన్‌ను పట్టుకోవడం సులువయింది. ట్రాన్సిట్ రిమాండ్‌పై ముంబయికి తీసుకు వచ్చారు.

విచారణలో మరోసారి హెచ్చరిక సందేశం కూడా పంపించాలని అందుకుప్రతిగా భారీ సొమ్ములు డిమాండ్‌చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. తన మెసేజ్ సల్మాన్, జీషన్ సిద్ధికీలను భయపెట్టి ఉంటుందని భావించామని నిందితుడు చెప్పాడు. జీషన్‌సిద్ధికీ తండ్రి మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధికీని కొడుకు ఆఫీసులోనే లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ చంపిన సంగతి తెలిసిందే. గడచిన కొన్ని వారాలుగా సల్మాన్‌కు బెదిరింపులు అందుతున్నాయి. జంషెడ్‌పూర్‌కు చెందిన కూరగాయాల వ్యాపారిని కూడా ఇందుకు సంబంధించి అరెస్టుచేసారు. ఐదు కోట్లు డిమాండ్‌చేసాడని తేలింది. అయితే తాను తప్పుచేసానని చెపుతూ మరోసందేశం పంపించి క్షమాపణలుక కోరాడు. మరోహెచ్చరిక సందేశం ముంబయి ట్రాఫిక్ కంట్రోల్‌కు అందింది.

సల్మాన్ రెండుకోట్లు చెల్లించకపోతే చంపేస్తామని ఆ సందేశం సారాంశం. అంతకు ముందు బాంద్రాలోని సల్మాన్‌నివాసం వద్ద గుర్తుతెలిని దండగులు కాల్పులుజరిపారు. బిష్ణోయ్‌గ్యాంగ్ సల్మాన్‌పై కక్షకట్టి ఉన్న సంగతి తెలిసిందే. బాబా సిద్ధికీ హత్యతర్వాత సల్మాన్‌ఖాన్ భారీ భద్రతమధ్య బిగ్‌బాస్ షో షూట్‌లో పాల్గొన్నారు. వాస్తవానికి ఈషూట్‌కు హాజరుకాకూడదని భావించినా తాను ముందుగానే కమిట్ అయినందున పూర్తిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని చెపుతూ షూట్‌ను పూర్తిచేసారు. షూట్ జరుగుతున్నంతసేపూ లోపలినుంచి బయటికి బయటినుంచి లోపలికి ఎవ్వరినీ అనుమతించలేదు.

# సైనికదళాల ఉపసంహరణ పూర్తి




## ఇక సరిహద్దుల్లో గస్తీ..

**ప్యాంగాంగ్,(తూర్పులడక్), అక్టోబరు 30:** ఇరుదేశాలమధ్య జరిగిన ఒప్పందానికి అనుగుణంగానే తూర్పులడక్‌ప్రాంతంలోని దేప్సాంగ్, డెమ్‌చోక్‌ప్రాంతాల్లో సైనికదళాల ఉపసంహరణ కార్యక్రమం పూర్తిచేసారు. ఇక రెండువైపులా పెట్రోలింగ్ అంటే గస్తీని మాత్రం ప్రారంభించాల్సి ఉందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. దీపావళి సందర్భంగా చైనా, భారత్ దళాల మధ్య మిఠాయిలు పంచుకుని వేడుకగా నిర్వహించారు. క్షేత్రస్థాయి కమాండర్లు ఇక పెట్రోలింగ్ విధివిధానాలను పర్యవేక్షిస్తారు. భారత్‌లో చైనా రాయబారి గ్జూఫీహాంగ్ మాట్లాడుతూ రెండుదేశాలు కూడా ఒకే పాయింట్‌పై పరస్పర ఒప్పందానికి వచ్చినట్లు తేలింది. 2020లో రెండువైపులా నెలకొన్న ఉద్రిక్తతలు, సైనిక ప్రతిష్టంభనలతో ఈ సరిహద్దుప్రాంతం నిత్యం ఉత్కంఠగానే కొనసాగింది. ఇపుడు భద్రతా బలగాల ఉపసంహరణతోపాటు సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక స్థావరాలను కూడా తొలగించి యధాతథ స్థితికి తీసుకురావాలని ఒప్పందంలో నిర్ణయించారు.

అనుకున్నట్లుగానే ముందుగాచైనా వైపు స్థావరాలను తొలగించారు. దేశ్‌పాంగ్ మైదాన ప్రాంతాలనుంచి వచ్చిన శాటిలైట్ చిత్రాలను పరికిస్తే నాలుగు వాహనాలు, రెండు షామియానాలు వెళుతున్నాయి. అలాగే ఈనెల 25న మొత్తం స్థావరాలకు వేసిన టెంట్లు అన్నీ తరలించారు.

వాహనాలుకూడా వెనక్కిమళ్లుతున్న కాన్వాయ్‌లు కనిపించాయి. వైజంక్షన్ సమీపంలో ఈ వాహనాలు వెళుతున్నట్లు కనిపించింది. పెట్రోలింగ్ పాయింట్లు ఇక ఇక్కడినుంచే ప్రారంభం అవుతాయని అంచనా. వాస్తవాధీన రేఖ అనేది నిర్దిష్టంగా లేకపోవడంతో ఇపుడు వైజంక్షన్‌నుంచే రెండువైపులా గస్తీ ప్రారంభం కావచ్చని క్షేత్ర స్థాయి కమాండర్లు తెలిపారు.

# ట్రంప్ కుమారుడు, అల్లుడు ఫోన్ కాల్స్ హ్యాక్!



**వాషింగ్టన్, అక్టోబరు 30:** అమెరికా అధ్యక్ష ఎన్నికల తేదీ సమీపిస్తున్న వేళ అభ్యర్థుల ప్రచారంపై చైనా హ్యాకర్లు పంజా విసురుతున్నారనే నివేదికలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. తాజాగా చైనా హ్యాకర్లు ట్రంప్ కుమారుడు, అల్లుడి ఫోన్‌కాల్స్‌ను లక్ష్యంగా చేసుకుని వారి డేటాను చోరీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు ఓ కథనం ప్రచురితమైంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ఎరిక్ ట్రంప్, అల్లుడు జారెడ్ కుష్నర్‌ల ఫోన్ సంభాషణలు, సందేశాలను హ్యాక్ చేస్తున్నట్లు అమెరికా అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు.

వీరితో పాటు ట్రంప్, ఆయన రన్నింగ్ మేట్ జేడీ వాన్స్, డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీలకు చెందిన కీలక సిబ్బందిని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ఆ కథనంలో పేర్కొంది. దీని తీవ్రత సాధారణ దానికంటే ఎక్కువగా ఉందని అధికారులు వెల్లడించినట్లు తెలుస్తోంది. అమెరికా టెలీకమ్యూనికేషన్ ప్రొవైడర్‌లలోకి చొరబడి జాతీయ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారంపై హ్యాకర్లు దృష్టిసారించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఎఫ్‌బిఐ, సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు ఇరాన్ హ్యాకర్లు యత్నిస్తున్నట్లు గతంలో ఎఫ్‌బిఐ అధికారులు ఆరోపించారు. డేటా చౌర్యం, కీలక సమాచారం బహిర్గతం చేయడం వంటి చర్యలను మార్గంగా ఎంచుకున్నట్లు తెలిపారు.

ట్రంప్ ప్రచారబృందానికి ఫిషింగ్ ఇ మెయిల్స్‌ను పంపినట్లు గుర్తించారు. ఈ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేసింది. ఈ ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్ చేసింది.



# అంతరిక్షంలోకి మహిళా వ్యోమగామిని పంపిన చైనా

## మహిళను పంపడం ఇదే మొదటిసారంటూ వెల్లడించిన సిఎంఎస్ఎ

**బీజింగ్, అక్టోబరు 30:** చైనా తమ దేశం తరఫున ఓ మహిళా వ్యోమగామిని తొలిసారి అంతరిక్షం లోకి పంపింది. తాజాగా గన్స్ ప్రావిన్స్‌లోని జియూక్వియాన్ స్పేస్ సెంటర్ నుంచి షెంఝూ 19 మిషన్‌లో భాగంగా నేడు ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాం గాంగ్‌కు తరలించింది. ఇందుకోసం లాంగ్‌మార్చ్ 2 ఎఫ్ అనే భారీ రాకెట్‌ను వాడారు. వ్యోమగాముల్లో 34 ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హావుజె కూడా ఉన్నారు. దాదాపు ఆరు గంటలపాటు ప్రయాణించినవారు స్పేస్‌స్టేషన్‌కు చేరుకొన్నారు. వీరు ప్రయాణించిన స్పేస్‌షిప్ అంతరిక్ష కేంద్రం కోర్‌మాడ్యూల్ తియాన్హేతో అనుసంధానమైంది. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్‌వాక్‌ను నిర్వహిస్తారు. దీని నుంచి వచ్చిన అనుభవంతో 2030 నాటికి చంద్రుడిపైకి యాత్రను చేపడతారు. ఈ ప్రయోగం విజయవంతమైందని చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ ప్రకటించింది. వీరు వివిధ రంగా లకు చెందిన మొత్తం 86 ప్రయోగాలు నిర్వహి స్తారు. మా మిత్రదేశాల వ్యోమగాములకు కూడా శిక్షణ ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నాయి అని సిఎంఎస్ఎ ప్రతినిధి చెప్పారు. ఈ యేడాది మొత్తం 100 అంతరిక్ష ప్రయోగాలు చేసి నాసాను వెనక్కినెట్టాలని చైనా నిర్ణయించింది. విశ్వాన్ని అన్వేషించి అంతరిక్షరంగంలో బలమైన శక్తిగా ఎదగాలని రెండేళ్లక్రితమే ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ పిలువునిచ్చారు. చైనాలో అంతరిక్ష కార్యక్రమాన్ని సైన్యం నిర్వహిస్తోందని కొన్నేళ్ల క్రితం ఆరోపణలు వచ్చాయి. దీంతో బీజింగ్‌ను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కార్యకలాపాల నుంచి దూరంపెట్టారు. ఈ నేపథ్యంలో సొంతం గానే తియాంగాంగ్ పేరిట ఏర్పాటుచేసుకుని ప్రయోగాలు చేపడుతోంది. ఒక దేశం సొంతంగా ఏర్పాటు చేసుకొన్న స్పేస్ స్టేషన్ అది.



# దీపావళి వేడుకల్లో యుఎస్ రాయబారి డాన్స్

**న్యూఢిల్లీ,అక్టోబరు 30:** అమెరికా రాయబార కార్యాలయంలో దీపావళి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భారత్‌లోని అమెరికారాయబారి ఎరిక్ గార్సెట్టి మరోసారి తన నృత్యప్రదర్శనతో అందరినీ విస్తుపోయేలా చేసారు. వేడుకల్లో గార్సెట్టి స్టేజ్‌పై బాలివుడ్ హిట్‌పాట తౌబాతౌబా పాటకు ఉత్సాహంగా స్టెప్పులు వేసారు. కుర్తాపైజామా సాంప్రదాయ దుస్తులుధరించి విక్కీకౌశల్ నటించిన బ్యాడ్‌న్యూస్ సినిమాలోని తౌబా తౌబా పాటకు కాలు కదిపారు. ప్రస్తుతం ఈ విడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది కాగా గార్సెట్టి ఇలా తన డాన్స్ స్కిల్స్‌తో ఆకట్టుకోవడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో కూడా ఆయన చాలా సందర్భాల్లో తన నృత్యప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేసారు.

# సికర్‌లో రోడ్డుప్రమాదం

## 12 మంది మృతి, 29 మందికి తీవ్రగాయాలు



**సికర్(రాజస్థాన్), అక్టోబరు 30:** రాజస్థాన్‌లోని సికర్ జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో 12 మంది స్పాట్‌లోనే చనిపోగా మరో 29 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రైవేటు బస్సు పూర్తిగా నిండిన ప్రయాణీకులతో సలాసర్ నుంచి నవాల్‌ఘర్‌కు వెళుతుండగా ఈప్రమాదం జరిగిందని ఎఎస్ఐ రామ్‌దేవ్‌సింగ్ తెలిపారు. బస్సు డ్రైవర్‌కు వేగంలో అదుపు తప్పడంతో ఈవాహనం లక్ష్మణ్‌ఘర్‌లోని ఒక ఫ్లైవర్‌లోకి దూసుకునిపోయింది. స్పాట్‌లోనే ఐదుగురుచనిపోగా మరో ఏడుగురు ఆసుపత్రిలో చనిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే మేం ఆ స్పాట్‌కువెళ్లామని అప్పటికే కొందరుచని పోయారన్నారు. మిగిలిన అందరినీ సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించామని చెప్పారు. విషమంగాఉన్న ఇద్దరిని సవాయి మాన్‌సింగ్ ఆసుపత్రికి తరలించామన్నారు. రాజస్థాన్ రవాణాశాఖ ఒక ప్రకటనచేస్తూ ఈప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లుతెలిపారు. రవాణా కార్యదర్శి సుశిత్యాగి మాట్లాడుతూ ఇందుకోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసామని నవంబరు పదవ తేదీలోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. రాజస్థాన్‌ప్రమాదంపై ప్రధానిమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సికర్‌లో రోడ్డుప్రమాదం హృదయాన్ని కలిచివేసిందని మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన వారు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు.రాజస్థాన్ సీఎం భజన్‌లాల్‌శర్మ మృతుల కుటుంబాలకు పరిహారంప్రకటించారు. ఐదు లక్షలరూపాయలుచొప్పున అందిస్తామని అన్నారు. ఆరోగ్య బీమా కిందకురానివారికి రూ.5 లక్షలు సాయం ప్రకటించినట్లు తెలిపారు. సిఎంఆర్ఎఫ్ పరిధిలో గరిష్టంగా ఒక కుటుంబానికి పదిలక్షలవరకూ అందించే అవకాశం ఉంది.

# కార్తీకమాసం ఏర్పాట్లపై ఎమ్మెల్యే పర్యవేక్షణ

ప్రభాత వార్త నరసాపురం

రానున్న కార్తీకమాసం పర్వదినాలు సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేసే పనులను పరిశీలించిన



నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.నరసాపురం గోదావరి నది తీరన్న వేంచేసి ఉన్న అమరేశ్వర స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అనంతరం వలందర్ రేవులో కార్తీక మాసంలో విచ్చేసే భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులను అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలను నిలిపివేసిన పోలీసులు

వార్త ప్రభావం



చాట్రాయి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

చాట్రాయి మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్తున్న భారీ వాహనాలను చాట్రాయి సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ నిలిపివేశారు. ఇటీవల ట్రాఫిక్ తో ఇబ్బందులు భారీ వాహనాలు తిరుగుతున్నా పట్టించుకోని పోలీసులు అనే కథనం ప్రభాతవార్త ప్రచురించడంతో ఎస్సై స్పందించారు. అధిక లోడులు వేసుకుని తిరుగుతున్న వాహనా లను నిలిపి హెచ్చరికలు జారీ చేశారు. భారీ వాహనాలు ఈ రోడ్డులో తిరగడానికి వీలులేదని దీనివల్ల రోడ్లు ఛిద్రమవటమే కాకుండా ట్రాఫిక్‌కు అంతరా యంగా మారిందని అని చెప్పారు. అనుమతి లేకుండా అధిక లోడులతో భారీ వాహనాలు ఈ రోడ్డులో తిరిగితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దీనిపై ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా చాట్రాయి సెంటర్లో కూడా ఉదయం సాయంత్రం వేళలలో ఒక కానిస్టేబుల్ నియమించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని చాట్రాయి ప్రజలు కోరుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో పాఠశాలకు వెళ్లి వస్తున్న చిన్నారులకు ట్రాఫిక్కు అంతరాయంగా మారుతుందని పిల్లలు ఇంటికి వచ్చేవరకు తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సి వస్తోందని దీనిపై ఎస్సై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.


శుభాకాంక్షలు
పద్దం వెంకటకృష్ణ
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
జీలుగుమిల్లి

మణికంఠ మోటార్స్
మెయిన్ రోడ్, జీలుగుమిల్లి
Hero 100% స్పాట్ ఫైనాన్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ అండ్ డెలివరీ
ప్రొ॥ కక్కిరాల ఉపేంద్రరావు
సెల్ : 96523 19563, 99510 56119

వార్త జాతీయ దిన పత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు
28 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వార్త దిన పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
వనమా రాంబాబు
సర్పంచ్, తాటియాకుల గూడెం

వనమా రామకృష్ణ
వైఎస్ఆర్‌సీపీ నాయకులు
రాచన్నగూడెం, జీలుగుమిల్లి

దీపావళి శుభాకాంక్షలు
రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు, రామచంద్రపురం శాసనసభ్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ గార్కి దీపావళి శుభాకాంక్షలు
శ్రీ లక్ష్మీ గణపతి ట్రావెల్స్
శ్రీ వెంకట దుర్గ ట్రేడింగ్ కంపెనీ
గోపిశెట్టి వీరబాబు, జనసేన నాయకులు

వార్త తెలుగు జాతీయ దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు
28వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వార్త తెలుగు జాతీయ దినపత్రిక యాజమాన్యానికి పాత్రికేయులకు సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
రామన వీర్రాజు
కుచ్చర్లపాటి పద్మనాభరాజు
దామ్మేటి శ్రీను
పాలకవర్గ మరియు కార్యాలయం సిబ్బంది

వార్త జాతీయ దిన పత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు
యు. దివ్య మాధురి
గ్రామ రెవెన్యూ అధికారి, జీలుగుమిల్లి

కొండేటి బుల్లబ్బులు
గ్రామ రెవెన్యూ అధికారి, తాటి ఆకుల గూడెం
జీలుగుమిల్లి మండలం

బుడుపుటి చిరంజీవి
తెలుగుదేశం పార్టీ నాయకులు,
దర్భగూడెం, జీలుగుమిల్లి మండలం,

దేశిరెడ్డి రాఘవరెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ ఛైర్మన్
వైఎస్ఆర్‌సీపీ నాయకులు, చాట్రాయి మండలం

యిళ్ల లక్ష్మి చంద్రిక శ్రీనివాస్
పాలకవర్గ మరియు కార్యాలయం సిబ్బంది

చిర్రి జగదాంబ
సర్పంచ్, జీలుగుమిల్లి గ్రామ పంచాయతీ
పాలకవర్గం మరియు సిబ్బంది

వార్త దినపత్రికకు దీపావళి శుభాకాంక్షలు
వై. రాజశేఖర్ మండల సర్వేయర్, తాతలపూడి

ఇజ్జగాని వెంకటేశ్వరరావు
మాజీ సర్పంచ్, ఆరుగొలను పేట, చాట్రాయి మండలం

బొట్టు లక్ష్మణరావు
టిడిపి నాయకులు, చీపురుగూడెం, చాట్రాయి మండలం

మందపాటి బసవరెడ్డి
ఏలూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి, చాట్రాయి మండలం

అత్తులూరి శ్రీనివాసరావు
టిడిపి మండల లీగల్ సెల్ నాయకులు, చిన్నంపేట

పలగాని దుర్గారావు
మాజీ సర్పంచ్, జనార్ధన వరం, చాట్రాయి మండలం

గుడాల శిరీష చంటి

పల్లగాని గంగాధర్‌స్వామి
మండల తెలుగుదేశం నాయకులు

వార్త జాతీయ దిన పత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వరాల వెంకటేశ్వరస్వామి వారు
శ్రీ కొండల రాయుడు స్వామి

ఆరేపల్లి శ్రీనివాసరావు

పెన్మత్స విజయలక్ష్మి

చుట్టుగొళ్ళ పూర్ణిమ
పాలకవర్గ మరియు కార్యాలయం సిబ్బంది

గంటా విజేత నాగరాజు
పెద్దపాటి గోపాలకృష్ణ ప్రసాద్
గురజాపు శ్రీనివాసరావు

గడ్డం కేశవరెడ్డి
టిడిపి నాయకులు, బూరుగుగూడెం, చాట్రాయి మండలం

గొట్టుముక్కల సంధ్యారాణి రమేష్
పాలకవర్గ మరియు కార్యాలయం సిబ్బంది

కేతా సత్యనారాయణ
శ్రీ కొండల రాయుడు స్వామి
కావ్వూరి వెంకటరెడ్డి

పానుగల్ల వెంకటేశ్వరరావు

గుబ్బల ఉషారాణి వీర బ్రహ్మం

సి.హెచ్. సువర్ణరాజు
పాలకవర్గ మరియు కార్యాలయం సిబ్బంది

పులవర్తి వెంకట సత్యనారాయణ
పుత్తినీడి శ్రీనివాసరావు
రంభ రాంబాబు

మోరంపూడి శ్రీనివాసరావు
ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి
చనుబండ, చాట్రాయి మండలం

నక్కా శ్యామలా సోని శాస్త్రి
పాలకవర్గ మరియు కార్యాలయం సిబ్బంది

పోలిశెట్టి రంగారావు
తిరుపతి శ్రీనివాస్
యోతం రాంబాబు


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps







# జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు ఛారిష్మ

**అంబాజీపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త..**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) నిర్వహించనున్న బాస్కెట్‌బాల్ అండర్17 జాతీయ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు అంబాజీపేటకు చెందిన నిమ్మకాయల ఛారిష్మా సాయి రుత్వి ఎంపికయ్యారు. అంబాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఛారిష్మా ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఏపీఎస్‌జీఎఫ్) అంతర జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఆ పోటీల్లో తూర్పు గోదావరి జిల్లా జట్టు మూడవ స్థానంలో నిలవగా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించిన ఛారిష్మ ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్టు పాఠశాల హెచ్ఎం కడలి సాయిరాం, పీడీ కె.ఆదిలక్ష్మిలు తెలిపారు. త్వరలో తమిళనాడులో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననుంది. ఛారిష్మ ఎస్‌జీఎఫ్ తరపున గతంలో అండర్-14 విభాగంలో రెండుసార్లు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యింది. రాజస్థాన్‌లోని బార్మర్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంది. సబ్ జూనియర్స్ విభాగంలో సైతం రాష్ట్రజట్టుకు ఎంపికై పాండిచ్చేరీలో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొంది. వాలీబాల్‌లో సహితం రాణిస్తూ సబ్ జూనియర్స్ విభాగంలో ఉమ్మడి తూర్పు గోదావరి జట్టుకు ఎంపికైందన్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన ఛారిష్మాను ఎస్ఎంసీ చైర్మన్ పితాని త్రిమూర్తులు, పీఈటీ ఎ.సూర్యకుమారిలు అభినందించారు.

## నిబంధనల మేరకే విక్రయాలు జరపాలి



**అంబాజీపేట,అక్టోబర్ 30, ప్రభాతవార్త**

బాణసంచా దుకాణాల వద్ద తప్పనిసరిగా నిబంధనలు పాటించాల్సిందేనని తహసీల్దార్ జె.వెంకటేశ్వరి, పి.గన్నవరం సీఐ ఆర్.భీమరాజులు సూచించారు. అంబాజీపేట మండలంలో స్థానిక జెడ్పీ హైస్కూలుతో పాటు ముక్కామల, పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూళ్లలో తాత్కాలిక లైసెన్సులు పొందిన బాణసంచా దుకాణాలను తహసీల్దార్, సీఐలతో పాటు ఎస్సై కె.చిరంజీవి బుధవారం తనిఖీ చేశారు. ప్రతీ ఒక్కరూ లైసెన్సులోని నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ప్రతీ దుకాణం వద్ద డ్రమ్ములతో నీటిని నిల్వ ఉంచుట, బస్తాలతో ఇసుకను సిద్ధం చేసుకోవడం, నో స్మోకింగ్ బోర్డులు వేలాడ దీయడం వంటి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సొంతంగా ఎటువంటి మందుగుండు సామగ్రి తయారు చేయరాదని సూచించారు. పరిమితిలకు మించి సామగ్రి ఉండరాదన్నారు. ఏ మాత్రం నిబంధనలు అతిక్రమించినా వెంటనే మూయించేస్తామని హెచ్చరించారు. ఎటువంటి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని దుకాణదారులకు సూచించారు. వీరి వెంట ఆర్ఐ కె.ఏడుకొండలు, వీఆర్వోలు ఉన్నారు.

## ఉపాధి పనులను చేపట్టండి



**రౌతులపూడి అక్టోబర్ 30(ప్రభాతవార్త):**

గ్రామ పంచాయతీల్లో ఉపాధి వేతన దారులను సమీకరించి పనులు చేపట్టాలని కత్తిపూడి క్లస్టర్ ఏపీ డి పి జగదాంబఅన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను అధికంగా గుర్తించాలన్నారు. బుధవారం రౌతులపూడి ఉపాధి పథక కార్యాలయం నందు శంఖవరం, రౌతులపూడి మండలాలకు చెందిన ఏపీవో, జేఈ, టి ఏ, ఎఫ్ ఏ, బి ఎఫ్ టి లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఉపాధి పనులను ఎక్కువగా గుర్తించి, అంచనాలు వేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీవో సురేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌ను గెలిపించాలి

### ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, అక్టోబర్ 30(ప్రభాతవార్త):**


ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పిలుపునిచ్చారు. స్థానిక బోటు క్లబ్ ఎదురుగా ఖుషి భవన్ లో బుధవారం సాయంత్రం కూటమి నేతలు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ వేపాటి చిరంజీవి రావు, స్థానిక ఎమ్మెల్యే నానాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ కూటమి నేతలు ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను ముందుకు తీసుకుని వెళ్లి అభ్యర్థి రాజశేఖర్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ, కోకో ఆర్డినేటర్ కటకం శెట్టి బాబి, తెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, శ్రీనివాస బాబా, మట్ట ప్రకాష్ గౌడ్, బోళ్ల వెంకట కృష్ణమోహన్, జనసేన పార్టీ నాయకులు కరెడ్ల గోవిందు ,కూటమి నాయకులు అధిక సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ప్రారంభం



**అమలాపురం,అక్టోబరు 30, ప్రభాతవార్త**

అమలాపురం సర్ సివి రామన్ స్కూల్ వ్యవస్థాపకులు రవణం రాంబాబు మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో కొంకాపల్లిలో నిర్మించిన బస్సు షెల్టర్‌ను లైన్స్ క్లబ్ గవర్నర్ ఈవివి ఈశ్వర్ కుమార్ చేతులు మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతల సేవా కార్యక్రమాల ద్వారా తమ అభిమానాన్ని చాటుకున్నారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రవణ%శీ% వేణుగోపాలరావు, సెక్రెటరీ సెక్రటరీ డాక్టర్ మద్దెల వెంకటేశ్వర రావు,జి వి ఎస్ మల్లిబాబు, జంపన సుమన్ వర్మ ,సుగ్గు గోపాలకృష్ణ,అరిగెల బలరామ మూర్తి, నడింపల్లి వెంకట రామరాజు, రాజేంద్ర, ఎస్ గణపతి పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు బాణాసంచా తయారీ కేంద్రం దగ్ధం

### ఇద్దరు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు
### హుటాహుటిన ఆస్పత్రి తరలింపు
### ఔదార్యం చాటిన పోలీసులు
### నేతల పరామర్శ



**నిడదవోలు, అక్టోబర్ 30,ప్రభాతవార్త :**

ఆకస్మిక వాన, అదిరిపడే పిడుగులు,చూస్తుండగానే పెద్ద శబ్దం తో పిడుగుపాటు, దట్టమైన పొగలు, మహిళల ఆర్తనాదలు ఏం జరిగిందో తెలుసుకొనే లోపే ఇద్దరు మహిళలు మృత్యువాత పడ్డారు. కాలిన గాయలతో పరుగులు పెడుతూ రోడ్లపైకి కొందరు, వరిచేల వెంబడి మరి కొందరు పరుగులు పెడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం పసలపూడి రెవిన్యూ గ్రామ పరిధిలో సూర్యారావుపాలెం గ్రామ శివారులో వరిచేల మధ్యలో సాయి ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రం వుంది. బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో ఉరుము లు, పిడుగులతో భారీ వర్షం కురిసింది. హటాత్తుగా ఒక పిడుగు బాణాసంచా తయారీ కేంద్రం వద్ద ఉన్న కొబ్బరి చెట్టుపై పడింది. కొబ్బరి చెట్టుపై చెలరేగిన మంటలు రెప్పపాటు కాలంలో బాణాసంచా తయారీ కేంద్రానికి వ్యాప్తి చెంది, మంటలు చుట్టుముట్టడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.తయారీ కేంద్రంలో పనిచేస్తున్న వ్యక్తులు దట్టమైన పొగ, మంటలలో చిక్కుకొని ఆహాకారాలతో పరుగులు పెట్టారు. కొందరు మంటల్లో చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు మహి ళలు సజీవ దహనం కాబడి మృత్యువాత పడగా, నలుగురు మహిళ లు, ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యారు. మృతి చెందిన వారిలో సాయి ఫైర్ వర్క్స్ యజమాని భార్య వేగిరోతు శ్రీవల్లి (35),మరో మహిళ గుమ్మడి సునీత (38) ఉన్నారు. కడిమి కుమారి, చుక్కా పెద్దింట్లు, మందలంక కమలరత్న, శీలం లక్ష్మి అనే నలుగురు మహిళలకు, విప్పర్తి వెంకటేశ్వరావు తీవ్ర గాయాలపాలయ్యారు.

**పలువురు సంతాపం :**

మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు,కలెక్టర్ పి. ప్రశాంతి సంఘటన పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందే విధంగా చర్యలు చేపట్టారు.

**పోలీస్ సేవలు :**

సంఘటన స్థలానికి అంబులెన్సు రావడానికంటే ముందే పోలీస్ జీపులో క్షతగాత్రులను ఆసుపత్రి కి తరలించి త్వరితగతిన వైద్యం అందేవిధంగా ఉండ్రాజవరం పోలీసులు చేసిన కృషి అభినందనీయం.

# కేబికే బయోటెక్ కంపెనీలో సిఐడి అధికారులు సోదాలు

### ఆల్కహాల్ తయారీకి వినియోగించే వివిధ రకాల ఉత్పత్తులపై వివరాలు సేకరణ

**పెద్దాపురం, అక్టోబర్ 30: ప్రభాత వార్త:**

రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులో భాగంగా మద్యం తయారీకి వినియోగించే అనుబంధ ఉత్పత్తుల తయారీ కంపెనీలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపడుతుంది. గత ప్రభుత్వ హయాంలో అనధికారికంగా జరిగిన మద్యం విక్రయాల్లో దస్తరీల పాత్రలు ఉన్నట్టు స్పష్టం కావడంతో ఆయా ఉత్పాదక సంస్థ ల ఉత్పత్తి సామర్థ్యం, గత ఐదు ఏళ్లగా ఉత్పత్తి చేసిన వివరాలు, పంపిణీ వివరాలు, ఏ ఏ సంస్థలకు ఎంతెంత సరఫరా చేశారు, తదితర అంశాలను సిఐడి అధికారులు విస్తృతంగా పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే పలు మద్యం తయారీ డిస్టలరీ లను తనిఖీ చేసిన సిఐడి బృందం బుధవారం పెద్దాపురం మండలం చిన్న బ్రహ్మదేవం గ్రామంలో గల కే బి కే (కందుల బలరామ కృష్ణ) బయోటెక్ పరిశ్రమలో సోదాలు నిర్వహించింది. డిస్టలరీ లకు ఎంత మొత్తంలో మద్యం సరఫరా అయింది. నిల్వ, సరఫరా వివరాల రికార్డులను పరిశీలించిన అధికారులు పలు వివరాలు సేకరించినట్టు సమాచారం.



కె బి కె బయోటెక్ పరిశ్రమలో సోదాలు చేస్తున్న అధికారులు 8 మంది సిఐడి అధికారుల్లో ఒక డిఎస్పీ స్థాయి అధికారితో పాటు ఇద్దరు సిఐలు ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. పోర్టబుల్ ఆల్కహాల్, ఇథనల్, ఇథైల్, శానిటైజర్,ఫీడ్,ఫార్మా గ్యాస్ ప్రోడక్ట్ ఈ కంపెనీలో తయారవుతున్నాయి. ఇది అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న సిఐడి బృందం ఈ విషయాలపై గోప్యత ప్రదర్శించడం పారిశ్రామిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో ఉండాలి



**మామిడికుదురు, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

మామిడికుదురు మండలం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేటట్టు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు కోరారు. బుధవారం నగరం గ్రామ శాఖ అధ్యక్షుడు జాలెం సుబ్బారావు ఆధ్వర్యంలో మామిడికుదురు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నామన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వర్దినేని బాబ్జి నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి ముకరం హుస్సేన్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బోణం బాబు,చుట్టుగుళ్ళ కిషోర్,గుబ్బల నరసింహశెట్టి, మొల్లేటి పార్వతి, కోళ్ల సురేష్ బాబు,రాయుడు శ్రీనివాస్, బొంతు శ్రీనివాస్, జాలెం ప్రసాద్ అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సెయింట్ ప్యాట్రిక్స్‌లో దీపావళి సంబరాలు

**రావులపాలెం, అక్టోబరు 30 (ప్రభాతవార్త) :**

రావులపాలెం సెయింట్ ప్యాట్రిక్స్ అకాడమీ విద్యా సంస్థల్లో బుధవారం దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మను మాథ్యూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి అజ్ఞానమనే అంధకారాన్ని విజ్ఞానమనే వెలుగుతో ప్రారద్రోలాలంటే దానికి ప్రధాన ఆయుధం చదువు మాత్రమే అన్నారు. అజ్ఞానంపై విజ్ఞానం ఎప్పుడూ విజయం సాధిస్తుందని దీనికి ఉదాహరణే దీపావళి పండుగ అన్నారు. ప్రిన్సిపాల్ మను మాథ్యూ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజ్ఞానమనే దీపాన్ని తన హృదయంలో వెలిగించుకుంటే ఆ విజ్ఞానమే విద్యార్థి జీవితంలో వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ ఫిలిక్స్ అరుణ్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శానిటరీ వర్కర్‌పై చర్యలు తీసుకోవాలి

### నగర పంచాయతీ సమావేశంలో సభ్యుల డిమాండ్

**గొల్లప్రోలు,అక్టోబర్30, ప్రభాతవార్త**

పారిశుద్ధ్య సిబ్బందిపై అజమాయిషీ చలాయిస్తూ సాధారణ వర్కర్ అయినా అధికారిలా చలామణి అవుతున్న ఎర్రంశెట్టి సత్యమోహన్ పై చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం బుధవారం చైర్ పర్సన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కౌన్సిలర్లు గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి, గంటా అప్పలస్వామి,గుళ్ల సుబ్బారావులు మాట్లాడుతూ శానిటరీ మేస్త్రి గా చలామణి అవుతున్న సత్య మోహన్ పట్టణ పరిధిలో కళ్యాణ మండపాల వద్ద నగర పంచాయతీకి చలానా కట్టాలంటూ ఒక్కొక్క కళ్యాణ మండపం నుండి 2000 నుండి 3000 రూపాయల వరకు వసూలు చేస్తూ నగర పంచాయతీకి జమ చేయడం లేదన్నారు. పట్టణ పరిధిలో 7 సచివాలయాల సెక్రటరీలు ఉండగా సాధారణ వర్కర్ పారిశుద్ధ్య సిబ్బందిపై అజమాయిషి చేయవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పట్టణ పరిధిలో పారిశుద్ధ్య నిర్లక్ష్యం చేస్తూ లంచాలకు అలబాటుపడిన లంచాలకు అలవాటు పడి కళ్యాణ మండపముల వద్ద కే సిబ్బందిని ట్రాక్టర్‌ను పంపిస్తున్నారని తెలిపారు. అలాగే పారిశుద్ధ్య సిబ్బంది ఇచ్చే వేతనాలు నుండి ప్రతి నెలా కమీషన్ కూడా వసూలు చేస్తున్నట్టు వివరించారు.విధుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సత్యమోహన్ ను తొలగించాలని కమిషనర్ ను కోరారు. అంతకుముందు వరద సహాయక చర్యల నిమిత్తం లక్ష రూపాయలు ఖర్చు చేసినట్లు అజెండాలో పొందుపరచడంతో బిల్లులు చూపించాలని సభ్యులు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఏఈ ప్రభాకర్ బిల్లులను సభ్యులకు చూపించారు.పట్టణంలో ఇటీవల ఏర్పాటు చేసిన వీధి దీపాలకు సంబంధించిన బిల్లును సభ్యులు తిరస్కరించారు. వీధి దీపాలు టెండర్ల ద్వారానే ఏర్పాటు చేయాలని గతంలోనే తీర్మానించినట్లు సభ్యులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ లు తెడ్లపు అలేఖ్య రాణి,గంధం నాగేశ్వరరావు, కౌన్సిలర్లు మొగలి దొరబాబు,సింగం నాగేశ్వరరావు, గొల్లపల్లి అచ్చమాంబ,మైనం భవాని,కో ఆప్షన్ సభ్యుడు మొగలి జయబాబు తదితరులు పాల్గొన్నారు.





# సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

**పెద్దాపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కోటమి ప్రభుత్వం పని చేస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తుమ్మల పద్మజ లక్ష్మి పేర్కొన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్ట్ గా నియమితులైన సందర్భంగా ఆమె బుధవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తుమ్మల పద్మజా లక్ష్మీ పేర్కొన్నారు.. పెద్దాపురం నియోజవర్గ పరిధిలోని సామర్లకోట లయన్స్ క్లబ్ భవనంలో ఈ మేరకు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేయడంతో పాటు సంక్షేమం,అభివృద్ధి, కి పెద్ద పీట వెయ్యడం జరుగుతుందని అన్నారు.సంవత్సరానికి 3 సిలెండర్లు పథకాన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.అలాగే రేషన్ డిపోల ద్వారా బియ్యం మాత్రమే కాకుండా పంచదార..కందిపప్పు వంటి నిత్యావసర సరుకులు కూడా అందచేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే రైతు బజార్లు లో కందిపప్పు బియ్యం నూనెలు సబ్సిడీ ధరలకు అందిస్తున్నట్టు ఆమె తెలిపారు భవిష్యత్తులో మరిన్ని నిత్యవసర వస్తువులను సరఫరా చేసేందుకు పౌర సరఫరాల సంస్థ చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా ఆశయాలను కొనసాగిద్దాం

**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

మానవహక్కుల పరిరక్షణ కోసం, ఆదివాసిల సంక్షేమం కోసం జీవితకాల పోరాటం చేసి అశువులు బాసిన ప్రొఫెసర్ జి. నాగ సాయిబాబా అమరుడని ప్రొఫెసర్ జి. లక్ష్మణ్ పేర్కొన్నారు.అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామంలో సామాజిక సేవకులు గంగుమళ్ళ శ్రీనివాస్ నివాసం వద్ద బుధవారం జరిగిన చేసిన ఆచార్య గోకరకొండ నాగ సాయిబాబా సంస్మరణ సభ లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు.అభిమానులు బంధుమిత్రులు ప్రజా సంఘాల సమైక్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు కొప్పుల సత్తిబాబు అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ జి లక్ష్మణ్ ప్రొఫెసర్ జి రామ్ దేవ (సాయిబాబా సోదరులు, తెలంగాణ రాష్ట్రం) ముఖ్య వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ప్రధాన వక్త జి.లక్ష్మణ్ మాట్లాడుతూ, సాయిబాబాను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు టార్గెట్ చేసి, చేయని నేరానికి"ఉపా"వంటి చట్టాల చట్రంలో బిగించి మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా నాగపూర్ సెంట్రల్ జైల్లో జీవిత ఖైదీగా కఠిన కారాగార శిక్ష విధించి 10 సంవత్సరాలు విధించటం విచారకరం అన్నారు. ఈ విషయమై విశ్వవ్యాప్తంగా తీవ్ర నిరసనలను ఎదుర్కొన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేసినా, ఆయన నిర్దోషిగా బయటపడటం జరిగిందనీ, కానీ ఏడు నెలలకే అనారోగ్యంతో అశువులు బాయటం బాధాకరం అన్నారు. లోపభూయిష్టమైన ఈ వ్యవస్థల వల్ల ఇటువంటి మేధావి వర్గం కూడా నశించిపోతుంది అనడానికి సాయిబాబా జీవితమే ముఖ్య ఉదాహరణగా పెర్కొన్నారు. 90శాతం అంగవైకల్యం కలిగి చేయని నేరానికి ఆయన కుటుంబానికి విషాదమే మిగిల్చిందన్నారు.సాయిబాబా తమ్ముడు రాందేవ్ మాట్లాడుతూ సాయిబాబా జీవితం పట్టుదల, కృషి,చైతన్యం ప్రజాసంఘాల కార్యకర్తలకు దిశానిర్ధేశం కావాలన్నారు. సాయిబాబా కార్యాచరణ నుండి మనం నేర్చుకునే అంశాల్లో ముఖ్యమైన వివిధ ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీలను కలుపుకుని ఒక విశాల దళిత,బహుజన,శ్రామిక పోరాటాన్ని నిర్మించి ప్రజలందరికీ సమానమైన అవకాశాల కోసం పోరాటం చేయడం అవసరం అన్నారు. ఎటువంటి కష్టం వచ్చినా దాన్ని అధిగమించి లక్ష్యసాధ నకు పోరాటం చేయడమే ప్రొఫెసర్ సాయిబాబాకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షు లు అమలదాసు బాబురావు ప్రజా సంఘాల నాయకులు బొంతు రమణ, దళిత సంఘాల నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు, వామపక్షాల నాయకులు మచ్చా నాగయ్య, అధ్యాప కులు గెల్లా వెంటేష్, అయినవిల్లి లంక సర్పంచ్ కుమ్మరి మాధవి రమణ, సిరిపల్లి మాజీ సర్పంచ్ బొక్కా రామచం ద్రరావు, బొంతు రాజేంద్రప్రసాద్, సరెళ్ళ దాసు, మాజీ ఎంపీటీసీ కోటిపల్లి ఓం సద్గురు ప్రసాద్, దాకారపు సత్యనారాయణ, గోకర కొండ గంగాచలం బంధుమిత్రులు పాల్గొన్నారు.



# 'గేమ్ ఛేంజర్' పంపిణీ హక్కులు ఎఏ ఫిల్మ్స్ సొంతం



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ మీదున్న అంచనాల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ప్రస్తుతం ఈ చిత్రం నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ ఫ్యాన్సీ మొత్తానికి అమ్ముడయ్యాయి. ఇది రామ్ చరణ్ కెరీర్‌లోనే హయ్యస్ట్. భారీ రేటుకే నార్త్‌లో గేమ్ ఛేంజర్ అమ్ముడైపోయింది. ప్రఖ్యాత దర్శకుడు శంకర్ తెరకెక్కించిన గేమ్ ఛేంజర్ కోసం దేశవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. జనవరి 10, 2025న సంక్రాంతికి ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. ఇటీవల విడుదలైన జరగండి, రారా మచ్చ అనే రెండు ఎలక్ట్రిఫైయింగ్ పాటలు శ్రోతలను తెగ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం నుంచి రావాల్సిన టీజర్, ట్రైలర్, మిగిలిన పాటల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం విదితమే. గేమ్ ఛేంజర్ ప్రీ-రిలీజ్ బిజినెస్ గురించి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ మూవీని నార్త్‌లో అనిల్ తడాని ఎఏ ఫిల్మ్స్ ద్వారా రిలీజ్ చేయబోతోన్నారు. ఉతనతర భారతదేశ పంపిణీ హక్కులను భారీ మొత్తానికి కొనుగోలు చేసినట్లు ఈ మేరకు మేకర్స్ ప్రకటించారు. ఇక నార్త్‌లో ఈ చిత్రాన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేయబోతోన్నారు. గేమ్ ఛేంజర్‌లో రామ్ చరణ్ నిజాయితీగా గత ఐఏఎస్ అధికారిగా, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడే రాజకీయ నాయకుడిగా కనిపించబోతోన్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా, తెలుగు నటి అంజలి కీలక పాత్రలో నటిస్తున్నారు. తమన్ సంగీతం, నేపథ్య సంగీతం స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఎడిటింగ్‌ను బాధ్యతను ప్రఖ్యాత ద్వయం షమ్మర్ ముహమ్మద్, రూబెన్ నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, న్యూజిలాండ్, ఆంధ్రప్రదేశ్, ముంబై, చండీగఢ్‌తో సహా విభిన్న ప్రదేశాలలో షూట్ చేసిన గేమ్ ఛేంజర్ విజువల్ వండర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. కార్తీక్ సుబ్బరాజ్ అందించిన పరల్ ఫుల్ స్టోరీకి శంకర్ తన విజన్‌ను జోడించి భారీ ఎత్తున తెరకెక్కించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, జీ స్టూడియోస్ బ్యానర్‌పై దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

తెర

# మంచి సినిమా చేయాలనే తపనతో 'క' నిర్మించాను

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీరామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. "క" సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. లేటెస్ట్ ఇంటర్వ్యూలో "క" సినిమా ప్రొడ్యూస్ చేసిన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు నిర్మాత చింతా గోపాలకృష్ణరెడ్డి. మా "క" సినిమాకు సపోర్ట్ చేస్తున్న మీ అందరికీ థ్యాంక్స్. మాది రాజమండ్రి. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చాను. నాకు చిన్నప్పటి నుంచి పాటలు వినటం ఇష్టం. అలా సినిమాల మీద బాల్యం నుంచే ఆసక్తి ఏర్పడింది. వృత్తిపరంగా వ్యాపారవేత్తగా మారినా సినిమాల మీద ఇంట్రెస్ట్ అలా ఉండిపోయింది. లాక్‌డౌన్ టైమ్‌లో "ఇప్పుడు కాక ఇంకెప్పుడు" అనే సినిమా ప్రొడ్యూస్ చేశాను. కొత్త వాళ్లను ఎంకరేజ్ చేయాలనే ఆ మూవీ చేశాను. నాకు ఇందులో డబ్బులు సంపాదించాలని కాదు. మంచి సినిమా చేశామనే గుర్తింపు వస్తే చాలు. నా సినిమా కోట్లమంది చూశారనే సంతృప్తి ఎంతో విలువైనదిగా భావిస్తా. సమంత నటించిన యశోద సినిమాతో ఇండస్ట్రీలో కొద్దిగా గుర్తింపు తెచ్చుకున్నా. పదిమందికి మంచి చేయాలనే ఉద్దేశంతో, ఉపాధి కల్పించాలనే కోరికతో వచ్చాను కాబట్టి నిర్మాతగా నాకు నష్టం జరగదు అని భావిస్తాను. హీరో కిరణ్ అబ్బ వరంపై నాకు మంచి అభిప్రాయం ఉంది. ఆయన ద్వారా ఈ ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చింది. "క" సినిమా కథ విన్నప్పుడు కంటెంట్ చాలా కొత్తగా ఉంది అనిపించింది. ఇందులో సస్పెన్స్, సెంటిమెంట్ ఉన్నాయి. ఇద్దరు దర్శకులు సుజీత్, సందీప్ స్క్రిప్ట్ బాగా నేరేట్ చేశారు. వాళ్లు చెబుతుంటే బాగా చేయగలరు అనే నమ్మకం కుదిరింది. నా దగ్గరకు ఈ ప్రాజెక్ట్ వచ్చేసరికే వాళ్లు ఈ సినిమాలో రాము అనే కుక్కపిల్లకు ట్రెయినింగ్ ఇస్తు న్నారు. అంతగా డైరెక్టర్స్ ప్రిపేరయి ఉన్నారు. ఇప్పుడు "క" సినిమా రిలీజ్‌కు ముందే మా కాస్ట్‌అండ్ క్రూకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. వాళ్లకు అవకాశాలు వస్తున్నాయంటే నాకు సంతోషమే. హీరో కిరణ్ అబ్బవరం కష్టపడే తత్వం ఉన్న హీరో. ఈ సినిమాకు పనిచేసిన టీమ్ అంతా కిరణ్‌తో గతంలో వర్క్ చేసినవాళ్లే. కాబట్టి వాళ్లంతా ఒక టీమ్ వర్క్‌లాగా కలిసి పనిచేశారు. "క" సినిమా 300కు పైగా థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఒక మంచి సినిమా చేయాలని హీరోతో పాటు యూనిట్ అంతా తపించింది.




# డిసెంబర్ 20న 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్ హుడ్. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 2పాటలు, 6రోజుల టాకీ షూట్ మాత్రమే పెండింగ్ ఉంది. నితిన్, శ్రీలీల, డైరెక్టర్ వెంకీ కుడుముల ఉన్న వర్కింగ్ స్టిల్స్‌ని రిలీజ్ చేశారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఎంటర్‌టైనింగ్ అడ్వంచర్ రాబిన్‌హుడ్



క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 20న గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కానుంది. నవంబర్ మొదటి వారంలో టీజర్ విడుదల చేయడా నికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్‌తో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు. టాప్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్ డీఓపిగా పని చేస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నా రు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదిత రులు.

# 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సెకండ్ సింగిల్

యంగ్ అండ్ డైనమిక్ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అంటూ ఆడియెన్స్‌ను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నా రు. వైవిధ్య భరితమైన చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న బ్లాక్ బస్టర్ దర్శకుడు సుధీర్ వర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. స్వామి రారా, కేశవ తర్వాత, నిఖిల్, సుధీర్ వర్మల కలయికలో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ లక్ష్యంగా అప్పుడో ఇప్పుడో ఎప్పుడో రాబోతోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన టీజర్, ఫస్ట్ సింగిల్‌తో టీం అందరినీ ఆకట్టుకుంది. ఫస్ట్ సింగిల్ హే తారకు మంచి స్పందన రావడంతో మ్యూజికల్ ప్రమోషన్స్ కూడా ఊపందుకున్నాయి. ఇక ఇప్పుడు ఈ మూవీ సెకండ్ సింగిల్ నీతో ఇలా అంటూ సాగే పాటని రిలీజ్ చేశారు. ఈ మెలోడియస్ ట్రాక్‌లో నిఖిల్, దివ్యాంశ కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. టాప్ సింగర్ కార్తీక్ అందించిన బాణీ..రాకేందు మౌళి సాహిత్యం.. కార్తీక్, నిత్యశ్రీ గాత్రం ఈ మెలోడీ గీతాన్ని మరింత ప్రత్యేకంగా, అద్భుతమైనదిగా చేసింది.



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. సీనియర్ నిర్మాణ బివిఎస్ఎన్ ప్రసాద్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించారు. యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రమణ్యం ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును బాపినీడు బి సమర్పిస్తున్నారు. సింగర్‌కార్తీక్ పాటలు కంపోజ్ చేస్తుండగా, సన్నీ ఎంఆర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. రిచర్డ్ ప్రసాద్ సినిమాటో గ్రఫీని, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు. అప్పుడో ఇప్పుడోఎప్పుడో నవంబరు 8న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# 'ముర' ట్రైలర్ రిలీజ్

క్రాష్ కోర్స్ ముంబైకర్, థగ్స్ వంటి వైవిధ్యమైన చిత్రాల్లో నటించి మెప్పించిన యువ కథానాయకుడు హ్రిదు హరూన్, విలక్షణ నటుడు సూరజ్ వెంజారముడు ప్రధాన పాత్రల్లో రూపొందిన రియల్ రా యాక్షన్ ఫిల్మ్ ముర. కప్పేల వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు మహ్మద్ ముస్తఫా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. నవంబరు 8న ఈ చిత్రం



ప్రపంచవ్యాప్తంగా భారీ విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మురా సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. సాఫీగా సాగిపోతున్న నలుగురు టీనేజ్ కుర్రాళ్ల జీవితం, ఓ వ్యక్తి కారణంగా అనుకోని మలుపులు తీసుకుంటుంది. దీంతో వారు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి? వాటిని వారు ఎలా అధిగమించారనేదే సినిమా కథాంశం. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉంది. కేరళ, త్రివేండ్రంలో జరిగిన నిజ ఘటనల ఆధారంగా సినిమాను తెరకెక్కించారు. మలయాళంలో రూపొందిన ఈ చిత్రంలోని పాటలు యూ ట్యూబ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. హ్రిదూ హరూన్, సూరజ్ వెంజారుముడు వెర్సటైల్ యాక్టింగ్ ఆడియెన్స్‌ను ఆకట్టుకోనున్నాయి. ఇంకా ఈ చిత్రంలో మాలా పార్వతి, కని కుస్రుతి, కన్నన్ నాయర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. ఫాజిల్ నజీర్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి క్రిస్టి జోబి మ్యూజిక్, బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందించారు. నటీనటులు: హ్రిదు హరూన్, సూరజ్ వెంజారుముడు, మాలా పార్వతి, కని కుస్రుతి, కన్నన్ నాయర్, జోబిన్ దాస్, అనుజిత్ కన్నన్, యెదు కృష్ణ తదితరులు.




# 'లక్కీ భాస్కర్' మాకు ఎంతో సంతృప్తినిచ్చింది

## నిర్మాత సూర్యదేవర నాగవంశీ

ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలను రూపొందిస్తూనే, మరోవైపు వైవిధ్య భరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ తెలుగు సినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పేరు సంపాదించుకుంది. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించటానికి సిద్ధమైంది. దేశ వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రానికి నిర్మాతలు, జి.వి.ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. తెలుగునాట ఒకరోజు ముందుగానే, అనగా అక్టోబర్ 30 సాయంత్రం నుంచే ప్రీమియర్ షోలు ప్రదర్శితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన నిర్మాత సూర్యదేవర నాగవంశీ, ఈ చిత్ర విశేషాలను పంచుకున్నారు. విడుదలకు ముందే లక్కీ భాస్కర్‌పై ఈ స్థాయి అంచనాలు ఏర్పడటం సంతోషంగా ఉంది. కొన్ని సినిమాలు మంచి సినిమా చేశామనే సంతృప్తిని కలిగిస్తాయి. అలాంటి సంతృప్తిని 'లక్కీ భాస్కర్' కలిగించింది. ప్రీమియర్లకు మంచి స్పందన వస్తుండటంతో, షోల సంఖ్య కూడా పెంచాము. దర్శకుడిగా వెంకీ అట్లూరిని మేము నమ్మాము. అందుకే ఆయనతో వరుస సినిమాలు చేస్తున్నాము. మనిషి డబ్బు సంపాదించాలనుకున్నప్పుడు ఎంత దూరమైనా వెళ్తాడు అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. బ్యాంకింగ్ నేపథ్యంలో థ్రిల్లర్ జానర్‌లో ఉండే ఫ్యామిలీ సినిమా ఇది. ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లినట్టు ఉంటూ ఆసక్తిని రేకెత్తిస్తూ నడుస్తుంది. భాస్కర్ అనే వ్యక్తి జీవితం చుట్టూనే ప్రధానంగా ఉంటుంది ఈ చిత్రం. సాధారణ ప్రేక్షకులు భాస్కర్ పాత్రలో తమని తాము చూసుకుంటారు. ఇది తెలుగులో వస్తున్న ఒక విభిన్న చిత్రం. ఒక మంచి అనుభూతితో ప్రేక్షకులు థియేటర్ నుంచి బయటకు వస్తారు. అందరం సినిమా పట్ల ఎంతో నమ్మకంగా ఉన్నాం. అందరికీ దీపావళి శుభాకాంక్షలు. 'లక్కీ భాస్కర్' సినిమా చూసి కుటుంబంతో కలిసి దీపావళి సెలబ్రేట్ చేసుకోండి. అలాగే ఈ దీపావళికి విడుదలవుతున్న ఇతర సినిమాలు కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఇది సందేశాత్మక చిత్రం కాదు. తెలుగులో వస్తున్న ఒక విభిన్న చిత్రం. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటాయి. కమర్షియల్ సినిమా అంటే ఫైట్స్ ఒకటే కాదు, ఫైట్స్ లేకుండానే ప్రేక్షకులను మెప్పించే అంశాలు ఈ సినిమాలో ఎన్నో ఉన్నాయి. ఎక్కడా బోర్ కొట్టకుండా సినిమా నడుస్తుంది. సినిమా చూసి, ఒక మంచి అనుభూతితో ప్రేక్షకులు థియేటర్ నుంచి బయటకు వస్తారు. ఎడిటర్ నవీన్ నూలి ఏ సినిమా చూసి అంత తేలికగా సంతృప్తి చెందడు. అలాంటి నవీన్ సినిమా బాగుంది చూడమని చెప్పాడు. నాకు త్రివిక్రమ్‌తో సహా మా అందరికీ సినిమా బాగా నచ్చింది. అందరం సినిమా పట్ల ఎంతో నమ్మకంగా ఉన్నాం.



# 'మెన్స్‌ఎక్స్‌పి'పై శృతి హాసన్

శృతిహాసన్ మల్టీ టాలెంట్ గురించి అందరికీ తెలిసిందే. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోవడంతో శృతిహాసన్ ముందుంటారు. తాజాగా ఆమె మెన్స్‌ఎక్స్‌పి మ్యాగజైన్ అక్టోబరు 2024 సంచిక కోసం ఏఐ టెక్నాలజీని వాడి ఫోటో షూట్ చేశారు. ఈ ఏఐ టెక్నాలజీ వాడి చేసిన ఫోటో షూట్ చూస్తుంటే, వీక్షకులను భవిష్యత్ ప్రపంచంలోకి తీసుకు వెళుతున్నట్టుగా ఉంది. ఇక్కడ శృతిహాసన్ టైమ్-ట్రావెలింగ్ కథానాయికగా కనిపిస్తున్నారు. ఈ డిజిటల్ అద్భుతం భౌతిక, డిజిటల్ రంగాలను మిళితం చేస్తున్నట్లుగా ఉంది. ఈ డిజిటల్ విధానం చూస్తుంటే, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, కొత్త టెక్నాలజీని స్వీకరించడానికి శృతి హాసన్ ఎంతగా ఇష్టపడుతుంటారో అర్థం అవుతోంది. శృతి హాసన్‌ను ఈ మ్యాగజైన్ ప్రకృతి శక్తిగా సముచితంగా వర్ణించింది. మ్యాగజైన్ అక్టోబరు 2024 సంచిక శృతి హాసన్ టైమ్ ట్రావెలింగ్ అడ్వెంజర్, ఆవిష్కరణ, కల్పనతో రూపొందించబడిన భవిష్యత్తును అందిస్తుంది. ఇలాంటి వినూత్న ప్రయత్నాలకు అతీతంగా శృతి హాసన్ తన సినీ కెరీర్ మీద ఫోకస్‌గా ఉన్నారు. ఆమె ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్‌తో కలిసి కూలీ చిత్రంతో ఆడియెన్స్‌ను ఆకట్టుకోనున్నారు. శృతిహాసన్ తన క్రాఫ్ట్ పట్ల అచంచలమైన అంకిత భావంతో ఉంటారు. విభిన్న మాధ్యమాలు, భిన్న కళల ద్వారా శృతిహాసన్ తన టాలెంట్‌ను ప్రదర్శిస్తుంటారు.





దీపం జ్యోతి పరబ్రహ్మ,
దీపం జ్యోతి జనార్ధన ! దీపో
హరతుమే పాపం,
దీపం జ్యోతి నమోస్తుతే !!

ఆశ్వీయుజ శుక్ల త్రయోదశి మొదలు దీపావళి ఉత్సవం ప్రారంభం అవుతుంది. నరకాసుర వధానంతరం సత్యభామ సాధించిన విజయానికి లోకంలో చీకట్లు పోయి వెలుగులు ప్రారంభం కాబడ్డాయి. అజ్ఞానాంధకారంలో మునిగిన ప్రపంచాన్ని వెలుగులతో నింపే సాంప్రదాయమే దీపావళి ఉత్సవం లేదా పండుగగా మనం జరుపుకుంటున్నాము. వళీ అనగా వరుస క్రమం, దీపావళి అనగా దీపముల వరుస.



# దివ్వెల వెలుగుల దీపావళి

త్రయోదశి రోజున ఇంటి యజమాని దీర్ఘ ఆయుష్షుతో జీవించటానికి దక్షిణం వైపు ఆకాశం కనిపించే విధంగా మట్టి ప్రమిదలో ఆముదంతో మూడు వత్తులతో దీపం పెట్టాలి. యమధర్మరాజు ఆశీర్వాదంతో గృహయజమాని శతాయువు పొందుతాడు. దీపానికి క్రింద వరిపిండితో ముగ్గువేసి దీపం పెట్టి, ఆ నూనెలో ప్రకృతి ప్రసాధించిన ఒక చిన్న గవ్వ వేసి ఆ దీపం వెలుగులు ఆకాశం చూస్తున్నట్లు పెట్టాలి. ఈ త్రయోదశిని ధన త్రయోదశి అని కూడా పిలుస్తారు. స్వర్ణం ఇంటికి వస్తే లక్ష్మీదేవి వస్తుందనే భావనతో ఎంతో కొంత బంగారం ఈ మధ్య కొనుగోలు చేస్తున్నారు. ఈ సంప్రదాయన్ని మీ అనుకూలంగా పాటించవచ్చును. రెండవ రోజు చతుర్దశి నాడు ఇల్లు శుభ్రం చేసుకుని రంగవల్లులు తీర్చిదిద్ది పనికిరాని వాడని సామాన్లను గృహం నుండి వేరుచేసి, పిల్లల తలకు నువ్వుల నూనె వ్రాసి, దీవించి తదుపరి అభ్యంగన స్నానం చేయించి, నూతన వస్త్రములు ధరింప చేసి పిండివంటలతో భోజనం పెట్టాలి. సాయంత్రం ద్వార బంధానికి ఎదురుగా రెండు కొత్త మట్టి ప్రమిదలలో కుడి ఎడమలుగా దీపం పెట్టాలి. జీవితంలో వచ్చే ఆనంద ఆగమనానికి సంకేతంగా టపాసులు కాల్చి దీపావళి పండుగను ఆహ్వానించాలి.



అమావాస్య ఉదయమే సూర్యుడు ఉదయించకుండా గృహస్తులు నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి గ్రహారాజుసుకి నమస్కరించి మహాధనలక్ష్మీని కలశతోగాని, లేక సంప్రదాయాన్ని అనుసరించిగాని లక్ష్మీనారాయణ ప్రతిమతో కుబేర ముగ్గులో స్థాపించి పూజాదికాధికాలు చేసి శక్తికి తగినట్లుగా నైవేద్యం సమర్పించాలి. మహాలక్ష్మిని సహస్రంతో గాని అష్టోత్తరంతో గాని పూజించాలి. కుబేర ముగ్గు వేసి ఎదురుగా ఆవునేతి దీపం శ్రేష్ఠం. ముగ్గుపై ఒక్కొక్క రూపాయి అమర్చి, దానిపై విధిగా ఎర్ర పుష్పములు పెట్టవలెను. ఈ ముగ్గుపైగాని పక్కనగాని లక్ష్మీనారాయణులను అమర్చి పూజించవచ్చును ఈ విధంగా పూజించినట్లయితే ఐశ్వర్యం మనేచెంతే నివాసం ఉండటానికి అవకాశం ఎక్కువగా వుంటుంది. విప్పనూనె లక్ష్మీ పూజలకు ప్రత్యేకంగా వాడటం మంచిది. విప్పనూనె మహాలక్ష్మిని మనకు అత్యంత సన్నిహితం చేసే కారకం. ముందుగా పసుపు వినాయ కుడిని తమలపాకులో స్థాపించి పూజించటం మరువకూడదు. శ్రీ మహావిష్ణువు వామనావతారమెత్తి బలి చక్రవర్తిని పాతాళానికి పంపించాడు. అయినప్పటికి బలి శ్రీహరినే సదా ధ్యానించినందుకు విష్ణువు సంతోషించి బలి చక్రవర్తికి ఒక గొప్పవరం ప్రాసదించాడు. ఆ వరం కారణంగా ప్రతి సంవత్సరం దీపావళి రోజున బలి చక్రవర్తి పాతాళం నుంచి భూలోకానికి వచ్చి ఒకే ఒక్క రోజు పరిపాలిస్తాడు. కనుక ప్రజలు సంతోషంతో ఇంటినిండా దీపాలు వెలిగిస్తే బలి చక్రవర్తిని మహావిష్ణు సమేత శ్రీ మహాలక్ష్మిని ఆహ్వానించినట్లవుతుంది. ఆ విధంగా ధనలక్ష్మి ఐశ్వర్య ప్రదాతగా అనుగ్రహించి మనలను ఆశీర్వదిస్తుంది. దీనిని కౌముదీ వుత్సవంగా కూడా వ్యవహరిస్తారు. సంధ్యా సమయంలో గృహంలో ప్రతి దిక్కుని చూసేలాగ ఇల్లంతా నువ్వులనూనె దీపం పెట్టాలి. ధనలక్ష్మికి అదే ఆహ్వానం. ముందుగా తలసికోట వద్ద కార్కీ దామోదరాయనమ. అని దీపం పెట్టి ఒదరికీ అందుబాటులో వుండే ఉసిరిక దీపం పెట్టాలి. ఇది లక్ష్మీనారాయణులకు అత్యంత ప్రీతికరమైనది. గోగు కర్రలకు క్రొత్త బట్ట కట్టి నూనెలో ముంచి దివిటీలుగా తయారుచేసి చిన్నారులతో కొట్టించాలి. అనంతరం వాళ్ల పాదాలు శుభ్రం చేసి వారితో గుగ్గిలం లేదా సాంబ్రాణి వేరుంచి ఇంటిలోపలికి తీసుకుని పచ్చి మిఠాయిలు తినిపించాలి. ఇది కూడ మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైనవని. ఆ చిన్నారులు తీపి తింటున్నప్పుడు వారి మనసుపడే ఆనందమే ధనలక్ష్మి ఆశీర్వాదం. అనంతరం గృహిణి నూతన వస్త్రములు ధరించి పూజాస్థానంలో ఉదయమే స్థాపించిన లక్ష్మీనారాయణులను పూజించటం ప్రారంభించాలి. ఈ పూజ సాయంత్రం 6.30గం.లోగా ప్రారంభించాలి. పూజలో కరివేరు లేక గన్నేరు, తామర, సన్నజాజి విరజాజి, చామంతులు, గులాబీలు, నీలిరంగు పుష్పాలు వాడవచ్చును. కనకాంబరం, బంతి పూలను పూజలో వాడరాదు. అలంకరణలో వాడుకోవచ్చును. పూజను మంత్ర పూర్వకంగాగాని, శ్లోక పూర్వకంగాగాని చేసుకోవచ్చును. పూజ పూర్తి అయిన తరువాత యధాశక్తి పలు రకాల నైవేద్యాలు సమర్పించాలి. చక్కటి కర్పూర హారతిని సమర్పించి, ఆ కర్పూర హారతి ఇల్లంతా తిప్పాలి. ప్రసాదాన్ని భక్తి శ్రద్ధలతో ఇంటిలోని వారంతా స్వీకరించి ధనలక్ష్మి అమ్మవారి కృపకు పాత్రులు కావాలి. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లలతో టపాసులు కాల్పించి ఇల్లంతా వెలుగులతో నింపాలి. కొన్ని ప్రాంతాలలో అర్ధరాత్రి సమయంలో మహాలక్ష్మికి పరమాన్నం నైవేద్యం సమర్పించే సాంప్ర దాయం కూడా ఉంది. ఇంటిలో అందరిలో ఆనందోత్సాహాలను నింపే పండుగ కాబట్టి ఉత్సాహంగా కలిసి మెలసి చేసుకోవాలి. టపాసులు కాల్చే క్రమంలో ప్రకృతిని ధ్వని కాలుష్యం, పొగ కాలుష్యం నుంచి కాపాడుకోవడం అందరి బాధ్యతగా గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా ఇంటిలోని లేదా మన చుట్టు పక్కల ఉండి ముసలివారి లేదా రోగుల పరిస్థితిని కూడా గమనించుకోవాలి. మనం జరుపుకునే పండుగ ఇతరులకు నరకప్రాయం కారాదు. సర్వత్ర సమతౌల్యం పాటిస్తూ పండుగ జరుపుకుంటే సర్వభూత క్షేమాన్ని కాంక్షిస్తూ పండుగ జరుపు కుంటే తప్పక మన ఇంటిలో సర్వ సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆనందోత్సాహాలతో దీపావళి జరుపుకుని, మరునాటి నుండే రాబోయే కార్తీక మాసం ఉత్సవాలకు సిద్ధం కావాలి. అమావాస్య నాటి దీపాల వెలుగులలో చీకటిని పోగొట్టి మనలో నిక్షిప్తమైన అజ్ఞానమనే నరకాసురుడిని తొలగించి యోగ దీపావళిగా చేసి, యోగ మిత్రుల దీపాలను వెలిగించి ఈ కలియుగంలో సత్యయుగాన్ని స్థాపిద్దాం. సర్వేజనా సుఖినోభవంతు..

**- డా. దేవులపల్లి పద్మజ**

# నరకాసురుని వధ



దీపావళి అనగానే నరకాసుర వధ, సత్యభామ కథలు మనసులో మెదులు తాయి. శ్రీకృష్ణునితో కలిసి ఆమె ప్రదర్శించిన శౌర్యప్రతాపాలు స్ఫురిస్తాయి. సత్య ద్వాపరయుగంలోని పాత్రే అయినా ఆధునిక వనితల స్వభావాలన్నీ ఆమెలో కనిపిస్తాయి. కంప్యూటర్ కాలంలోని వనితల మనోభావాలకు సమీపంగా తోస్తాయి. నరక చతుర్దశి సందర్భంగా సత్యభామ శక్తిసామర్థ్యాలను సుగుణ స్వభావాలను తరచిచూద్దాం.

సత్యభామ తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలనే తత్త్వం ఆమెది అందుకే మిగతా యువతుల కంటే భిన్నంగా సంగీత, నృత్య కళలతోపాటు యుద్ధ నైపుణ్యాన్నీ సంపాదించింది. నేటితరం మగువలు ఆమెను చూసి అలవరచుకోవాల్సిన మంచి లక్షణమిది. అందం, అనురాగం, సకల కళానైపుణ్యం, రాజనీతిజ్ఞత, వీరత్వం సమపాళ్లలో కలిసిన స్త్రీమూర్తి సత్య. మన వ్యక్తిత్వం గొప్పదైనప్పుడే మన మాటకు విలువ ఇస్తారన్న సత్యానికి నిదర్శనం. సాక్షాత్తూ శ్రీకృష్ణుడినే 'మీర జాలగలడా నాయానతి సత్యాపతి' అని ధీమాగా అనగలిగింది. సత్యభామ కథలు మనసులో మెదులుతాయి. శ్రీకృష్ణునితో కలిసి ఆమె ప్రదర్శించిన శౌర్యప్రతాపాలు స్ఫురిస్తాయి. సత్య ద్వాపరయుగంలోని పాత్రే అయినా ఆధునిక వనితల స్వభావాలన్నీ ఆమెలో కనిపిస్తాయి. కంప్యూటర్ కాలంలోని వనితల మనోభావాలకు సమీపంగా తోస్తాయి. నరక చతుర్దశి సందర్భంగా సత్యభామ శక్తిసామర్థ్యాలను సుగుణ స్వభావాలను తరచిచూద్దాం. ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్దశిగా ప్రసిద్ధి పొందింది. నరకాసురుడునే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్ధ్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్యాపర యుగంలో శ్రీ కృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. అప్పటికి నరకాసుడు లోక కంటకుడై చేస్తున్న ఆధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలివెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్య జరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్థశిగా పిలువడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు. పదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డాయి. ధర్మం సుప్రతిష్ఠమైంది. నరకాసుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరు సటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

## దివ్వెల తారలై ..



వెలుగుల నిండాలని
బాధలు తొలగి
నవ్వులు పండాలని
వ్యధలు తొలిగి
వెన్నెలలు పూయాలని
ఆశపడి హృదయాల
నిరక్షణ తెరతొలిగినట్లు
నిశి బారిన జీవితాలు
చైతన్య ప్రభాతాన
క్రొత్తగ రెక్కలు విప్పిన
గువ్వలలా ఎగిసినట్లు..
ఎదురు చూపుల
భావావేశం సంధ్యాకాలాన
దివిజను అంటిపెట్టుకున్న
మబ్బుతెర వీడినట్లు..
అగ్గి రవ్వలు
నింగిన దివ్వెల తారలై
ముగ్గులు వేసినట్లు..
చెడుపై విజయం సాధించిన
ప్రతిసారీ బాణాసంచా
కాంతులీడుతూనే ఉంటుంది
దీపావళిగా..

**- బాలాజీ దీక్షితులు పి.వి.**

## రంగుల్లో రెజిన్ దీపాలు..












వత్తులు వెలిగించడంతోనే సరిపెట్టుకోవడం లేదు ఈతరం. ఇంటిని వైవిధ్యంగానూ అలంకరించాలనుకుంటున్నారు. అలాగని ఏ ఎల్ఇడి సీరియల్ లైట్‌తోనో నింపేత్తే పోలా అనీ అనుకోవడం లేదు. తమ సృజననూ జోడించాలనుకుంటున్నారు. అందుకోసం వచ్చేశాయి రెజిన్ దియాస్. క్యాండిల్ టీహోల్డర్ తరహాలో కనిపించే వీటిని ఎక్కడైనా పెట్టుకోవచ్చు. రంగవల్లులనూ, ఉర్లీలనూ, మైమరిపించేలా పూలనూ, చక్కటి ఛాయలను పులుముకుని పారదర్శకంగా కనినిందు చేస్తున్నాయివి. దీపకాంతులకు తళుక్కున మెరుస్తూ వర్ణ సౌరభాలను వెదజల్లుతున్నాయి. వివిధ ఆకృతుల్లోనూ ఆకట్టుకుంటున్నాయి. మరి ఇంకెందుకాలస్యం నచ్చినవి

## మోతీచూర్ లడ్డూ..



**కావాల్సినవి :** శనగపిండి, చక్కెర-రెండు కప్పుల చొప్పున, ఆరెంజ్ ఫుడ్ కలర్-పావు చెంచా, ఇలాచీ పొడి-చెంచా, నెయ్యి-పెద్ద చెంచా, బాదం, కాజు తరుగు-చెంచా చొప్పున, నూనె- సరిపడా, ఉప్పు-చిటికెడు.

**తయారీ :** గిన్నెలో శనగపిండి, ఉప్పు, ఫుడ్ కలర్ వేసి తగినన్ని నీళ్ల పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో పంచదార వేసి, నీళ్ల పోసి చిన్న మంటపై తీగపాకం వచ్చేలా కలుపుతూ ఉండాలి. మరో పొయ్యి మీద కడాయి పెట్టి నూనె వేడి చేయాలి. ఇప్పుడు చిల్లుల గరిటెలో పిండి పోసి నూనెలో బూందీలా వేస్తూ మంటను మధ్యస్థంగా పెట్టి చక్కగా వేయించాలి. ఇలా తయారుచేసి పెట్టుకున్న బూందీలా మిశ్రమాన్ని వెడల్పాంటి గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో ఇలాచీ పొడి, సన్నగా తరిగిన కాజు, బాదం పలుకులను వేసుకోవాలి. నెయ్యినీ జత చేయాలి. ఇప్పుడు వేడి వేడి పంచాదార పాకాన్ని పోసి వేడి తగ్గకముందే చక్కగా కలిపి చేతులతో లడ్డూల్లా చేసుకోవాలి. అంతే తియ్యటి నోరూరించే మోతీచూర్ లడ్డూలు సిద్ధం.

## ఇల్లంతా వెలుగులు



ఇల్లూ.. వాకిలీ వెలుగులతో నిండిపోతూ దీపావళి చూడముచ్చటగా ఉంటుంది కదా! కానీ ఆ ఆలంకరణకే మనేం చాలా కష్టపాడల్సి ఉంటుంది. పండగ శ్రమలా ఉండొద్దు. ఇల్లూ కళకళలాడాలా? అయితే ఈ చిట్కాలు ప్రయత్నం చేయాండి.

❖ ఫర్నిచర్ ఒక చోట నుంచి మరో పక్కకి మార్చేయండి. ఆపై కిటికీలకు కాస్త ముదురు రంగు కర్టెన్లు వేశారంటే చాలు.కొత్త కళ వచ్చేస్తుంది. ఇక సోఫాల్లోని దిండ్లకు కాంతిమతమైన రంగుల కవర్లు వేశారంటే లుక్కే మారిపోతుంది. ❖ మూలల్లో పచ్చని కుండీలు ఉంచి, చుట్టూ పూలనూ సర్దితే చాలు. అక్కడక్కడా దీపాలు పెట్టండి చూడముచ్చటగా ఉంటుంది. ❖ గోడలకి రంగు రంగుల చున్నీలను ఎగుడు దిగుడుగానో.. భిన్న ఆకారాల్లోనో వేలాడదీసినా కొత్తగా ఉంటుంది. లేదంటే హాలు గోడంతా భిన్న రంగుల పూలను అంటించుకుంటూ ఏ వెళ్లండి అదీ కొత్తగానే ఉంటుంది. ❖ ముగ్గ కోసమంటూ నానా తిప్పలు పడొద్దు. రెడీమేడ్ ముగ్గ స్టిక్కర్లనో, పూలనే ముగ్గులా అమర్చో దీపాలను ఉంచినా చక్కగా ఉంటుంది. ఇక మెట్లకు ఇరు వైపులా దీపాలను ఉంచి చుట్టూ పూల రెక్కలను వేయండి. ప్రత్యేకంగా కనిపిస్తాయి. ❖ ఎక్కువ స్థలం లేకపోతే హాలు మధ్యలో చిన్న టేబుల్ వేయండి. ఒక రాగి పాత్రలో నీళ్ల పోసి పూలరెక్కలు, నీటిలో తేలే క్యాండిళ్లను వెలిగించి ఉంచండి అక్కడక్కడా సెంటెడ్ క్యాండిళ్లను వెలిగిస్తేపరిమళాలతో నిండిపోతుంది. తాజాగానూ అనిపిస్తుంది.

## వ్యథ

## విడాకులు తీసుకుంటే తప్పకాదు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**



**ప్రశ్న :** నేను నాలుగేళ్ళ క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. ఏడాదికంతా ఒక బిడ్డకు తల్లి అయ్యాను. పెళ్ళికి ముందు నావెంట తిరిగిన భర్త మరొక అమ్మాయి మోజులో పడ్డారు. నన్ను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. నిలదీసి అడిగితే ప్రేమ విశాలమైనది, నీకు ఏలోటు లేకుండా చూస్తున్నాను కదా అంటూ వితండ వాదన చేస్తున్నాడు. గట్టిగా వాదించనందుకు రెండు సార్లు విపరీతంగా కొట్టారు. దీంతో ఏమీ చేయలేక నిస్సహా యంగా ఉండిపోయాను. నా బాధలను తల్లితండ్రులకు చెప్పుకోలేక పోయాను. వారి మాట కాదని, వారిని ఎదిరించి పెళ్లి చేసుకోవడమే ఇందుకు కారణం పెళ్ళికి ముందు మా అమ్మ, నాన్న అన్నయ్య నా హితవు కోరి చెప్పిన మాటలు పెడచెవిన పెట్టాను. కాబట్టి వారికి చెప్పుకోలేక కడుపులో దాచుకుని మదన పడ్డాను. అలా ఏడాది గడిచే సరికి డిప్రెషన్‌కు గురయ్యాను. ఆకలి మందగించింది. నిద్రపట్టడం లేదు. క్రమంగా బరువు తగ్గి చిక్కి శలయం అయ్యాను. ఆత్మహత్య చేసుకోవాలి అనిపించినా, బిడ్డకోసం బ్రతకాలలని బాధలను తట్టు కుంటున్నాను. అయినా నా బిడ్డను సరిగా సంరక్షించలేక పోతున్నాను. అనవసరంగా విసుగు పెంచుకుని బిడ్డనుకొడుతున్నాను. నా బాధలు, వ్యధలు తెలుసుకున్న అమ్మా, నాన్న ఏడాదిన్నర క్రితం మా ఇంటికి వచ్చి మావారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. అయితే ఆయన చాలా విడ్డూరమైన సమాధానాలు చెప్పి అవమాన పరిచారు. మా అత్త కొడుకుని వెనకేసుకుని వచ్చారు. మగాడు అన్నాక ఏదో ఒకటి రెండు తప్పులు చేయడం సహజం అంటూ సమర్థించారు. ఆడది సర్దుకుని సంసారం చేయాలి తప్ప ఎదురు మాట్లాడటం మంచిది కాదని అన్నది. ఇష్టం ఉండేకాపురం చేయాలి, లేకపోతే వెళ్ళి పోవాలి. అంతేతప్ప ఇలా రాద్ధాంతం చేస్తే సహించము అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీనితో అమ్మా, నాన్న మాటవిని వారితో వచ్చేసాను. అయినా నా మనస్సు ఆయన వెంటే తిరుగుతున్నది. ఎలాగైనా మార్చుకోవాలని మధ్యవర్తుల ద్వారా ప్రయత్నం చేస్తున్నాను. అయినా ఫలితం లేదు. అమ్మా నాన్న స్నేహితులు విడాకులు ఇచ్చేయమని అంటున్నాను. నాకు మనసురావడం లేదు. గత కొద్ది రోజులుగా సైకియాట్రిస్టు ద్వారా మందులు వాడుతున్నాను. నేను నా భర్త ఇద్దరం బిటెక్ చదివాము. ఇద్దరి వయస్సు 28 సంవత్సరాలు. ఈ దశలో నాకు సరైన మార్గదర్శనం చేయండి. **- ఒక సోదరి, కర్నూలు.**

**జవాబు:** అమ్మా మీ ఆవేదన అర్థం అయ్యింది. చట్టాలలో వచ్చిన కొన్ని మార్పులు, ఆధునిక సమాజపు పోకడల వల్ల అక్కడక్కడా ఇలాంటి వారు తయారు అవుతున్నారు. ఇలాంటి కొందరి వల్ల ప్రేమకు ఉన్న పవిత్రత దెబ్బతింటున్నది. ఇప్పటి యువతలో ఎక్కువ శాతం వ్యామోహానికి ప్రేమ ముసుగు వేసుకుంటున్నారు. పెళ్లయిన తరువాత ప్రేమ విశాలమైనదంటూ కొత్త నిర్వచనం చెపుతుంటారు. ఇలాంటి వారిలో ప్రవర్తనా లోపాలు, అసాంఘిక ప్రవృత్తి, లైంగిక సంబంధ రుగ్మతలు ఉంటాయి అని చెప్పడానికి సంకోచం అవసరం లేదు. ఇలా దారి తప్పినవారు సహజీవనం, వివాహేతర సంబంధం తప్పుకాదని సుప్రీంకోర్టు చెప్పిన తీర్పుని వాడు కుంటున్నారు. కోర్టు చెప్పిన కోణం వేరైనప్పటికి వీరు దుర్వినియోగం చేస్తున్నారు. పెళ్లి తరువాత జీవిత కాలం కట్టుబానిసగా బ్రతకడం కంటే విడాకులు తీసుకోవడం తప్పులేదు. అలాగే మరొకపెళ్లి చేసుకున్నా నేరం కాదు. చట్టం కూడా అదే చెపుతున్నది. అయితే భర్తను మార్చుకోవాలన్న మీ అభిప్రాయం మంచిదే. అందుకు తగిన నిపుణుల ద్వారా ప్రయత్నం చేయండి. ఎంతకూ మారకపోతే విడాకులు తీసుకోవడంలో తప్పులేదు. అది మీ ఇష్టం అన్నది గుర్తించండి.

# టపాసులతో జాగ్రత్త



కొన్ని పండగల్లో సందడంతా ! ఇక దీపావళి అంటే చెపేది ఏముంది. వారం రోజుల ముందు నుంచే పిల్లలు టపాసులు కాల్చి హడావుడి చేస్తుంటారు. ఈ సంతోషాలు మనకి చేదు జ్ఞాపకాలుగా మిగలకూడదంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. దీపాలు, కొవ్వొత్తులు, విద్యుత్తు లైట్లతో ఇంటిని అందంగా అలంకరిస్తాం. వీటితో పొంచి ఉండే ప్రమాదం గురించి పిల్లలకి తగిన జాగ్రత్తలు చెప్పాకే వాళ్లని బయటకు వదలాలి. అలాగే చిన్నారులకు వదులుగా ఉండే కాటన్ దుస్తుల్లే వేయండి. జుట్టుని వదిలేయకుండా జడ అల్లేయండి. అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

★ టపాసులు కాల్చడం సరదాగానే ఉంటుంది. కానీ కాలుష్యం మాటేంటి. శద్ధ, వాయు కాలుష్యాన్ని నివారించే దిశగా ఈ తరాన్ని సిద్ధం చేద్దాం. విలునంతవరకూ కాలుష్య రహిత దీపవళిని చేసుకొనేలా ప్రోత్స మిద్దాం. పెంపుడు జంతువులకీ, పెద్దవాళ్లకి ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్ధం చేసేవి. పొగ వెదజల్లని టపాసులనే ఎంచుకొమ్మని పిల్లలకి నచ్చ చెప్పాలి. వారు మీ పర్యవేక్షణలోనే టపాసులు వెలిగించేలా కనిపెట్టుకుని ఉండండి. చిన్న చిన్న గాయాలైతే ఉపశమనం కోసం బర్నాల్ వంటివాటిని ఉపశమనం కోసం బర్నాల్ వంటివాటిని అందుబాటులో ఉంచుకోవడం చాలా అవసరం.

★. నాలుగు టపాసులు కాల్చడం ఆ రసాయనాలు అంటిన చేతులతోనే స్వీట్లు తినడం చేస్తుంటారు పిల్లలు. తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకున్నాకే తినేలా వాళ్లని సిద్ధం చేయాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే పండగ ఆనందం రెట్టింపు అవ్వదూ!

# ప్రశ్నార్థకంగా రాష్ట్ర జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ భవితవ్యం

**మంగళగిరి,అక్టోబర్ 30,ప్రభాతవార్త:** ఏపి జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.కేరళ,రాజస్థాన్,గుజరాత్,మహారాష్ట్రల్లో అనుసరిస్తున్న విధానంపై అధ్యయనం చేయకుండానే (ఏపిజిఐసిఎల్)ను 2020లో ఏర్పాటుచేశారు.ప్రభుత్వ రంగ సంస్థగా కాకుండా ప్రైవేట్ సంస్థలా కొనసాగించారు.నాలుగేళ్ళుగా ఐఆర్డిఏ రిజిస్ట్రేషన్ అనుమతులు లభించలేదు.,ఎట్టకేలకు ఐఆర్డిఏ రిజిస్ట్రేషన్ అనుమతి వచ్చే సమయంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.గత ప్రభుత్వంలో సీఎం ఒక రివ్యూ మీటింగ్ కూడా దీనిపై నిర్వహించకపోవడంతో ఈ దుస్థితి నిదర్శనంగా కనిపిస్తుంది.కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ పై శీతకన్ను వేయడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది.ప్రభుత్వ రంగ సంస్థలు,పశు,పంట,వ్యక్తిగత,సాధారణ బీమా సౌకర్యం కల్పించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నా ఎల్ఐసి,ఐఆర్డిఏ నిబంధనలకు అనుగుణంగా వ్యవహారించాల్సిన గత ప్రభుత్వ యంత్రాంగం తగు రీతిలో ముందడుగు వేయకపోవడంతో పాటు కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించుకోవడం గమనార్హం

## - రాజకీయ చట్రంలో ఉద్యోగుల భవిష్యత్

ఎన్నికలకు ముందు పనిచేసిన ఎండి.బోర్డు సభ్యులు రాజీనామాలు చేయగా, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ అల్లాడి గౌతమ్ ను ఇన్‌ఛార్జిగా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4నెలల కాలంలో కార్పొరేషన్ అభివృద్ధి పై దృష్టి సారించకపోవడంతో ఉద్యోగుల భవిష్యత్ ఆందోళన కరంగా మారింది. కార్పొరేషన్ ప్రారంభంలో కన్సల్టెంట్ గా చేరిన సుజీత్ కార్పొరేషన్ చీఫ్ రిస్క్ ఆఫీసర్ గా కాంట్రాక్టు ప్రతిపాదనను నేటివరకు కొనసాగుతున్నారు.ఇటీవల ఏపిజిఐసిఎల్ సీఈవోగా సుజీత్ ను ప్రతిపాదిస్తూ సెక్రటేరియట్ ప్రతిపాదనలు వెళ్ళగా ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి ఉన్నతాధికారులు తీసుకెళ్లకుండా ఆర్థిక శాఖకు ప్రతిపాదన ఆమోదానికి పంపించడంతో ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.సెక్షన్ ఆఫీసర్ ను సస్పెండ్ చేసినట్లు సమాచారం.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆమోదం తీసుకోవాల్సిన బాధ్యత ఎవరిది అనేది ప్రశ్న తలెత్తింది. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలు అవాస్తవమని సుజీత్ అన్నారు.బుధవారం మంగళగిరి ఆటోనగర్‌లోని ఐహెచ్ఎస్ భవన్‌లోని ఏపి జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మీడియా ప్రతినిధులు ఆరోపణలపై సుజీత్‌ను వివరణ కోరారు.సుజీత్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ క్లెయిమ్ లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయని,బోర్డు పున: నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కార్పొరేషన్ పరిస్థితి మెరుగుపడుతుందని ఆశించామని తెలిపారు. తనపై ఉద్దేశపూర్వకంగా అవినీతి ఆరోపణలు వచ్చాయని,అంతా పారదర్శకంగానే జరిగిందని అన్నారు. సలహాలు ప్రతిపాదనలు వరకు నా బాధ్యత అని కీలక నిర్ణయం ఉన్నతాధికారులదే అన్నారు.ప్రభుత్వ రంగ ఇన్సూరెన్స్ కంపెనీలు అనుసంధానం అయ్యాయని తెలిపారు.పశు బీమా సెంట్రల్ స్కీమ్ అని,వైఎస్సార్ భీమా స్కీమ్ కు కార్పొరేషన్ కు సంబంధం లేదని డాక్యూమెంట్ వెరిఫికేషన్ మాత్రమే జరుగుతుందన్నారు.అటవీ శాఖ ఎర్రచందనం గోడౌన్ల ఇన్సూరెన్స్ 2024-2025ఏడాదికి గాను రూ.60,77,



# వైఎస్ కుటుంబం అక్రమాస్తులు ప్రజలకు పంచాలి

**ఒంగోలు, ప్రభాతవార్త :** వైఎస్ కుటుంబం దోచుకున్న ఆస్తులను కేంద్రం జాతీయ తరం చేసి పేదలకు పంచాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలు పార్లమెంట్ సమన్వయ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఇన్‌ఛార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కూటమిలో విభేధాలు, సమస్యలు, అభివృద్ధి గురించి చర్చించి సమావేశంలో చర్చించారు. ఈ సమావేశం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి నివాస గృహంలో తెలుగుదేశం శాసనభ్యులు, ఎమ్మెల్సీలు, చైర్మన్‌లు, వివిధ కార్పొరేషన్ చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్, బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్‌తో పాటు దర్శి, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జీలు ఈ సమన్వయకమిటీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి అధికారంలో ఉండగానే లక్షకోట్లు జగన్‌మోహన్‌రెడ్డి దోచుకున్నారని, ఈ దోపిడిలో రాజశేఖర్‌రెడ్డి పాత్ర ఎంత అనది తేలాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు వైఎస్ ప్రస్తావన తేవడానికి కారణం విజయమ్మ, ఆమె బిడ్డలేనని ఆయన పేర్కొన్నారు. కుటుంబ కలహాలను రాజకీయ పార్టీలకు అంటకట్టి రాష్ట్రాన్ని తగలబెట్టే పరిస్థితి తెచ్చారని ఆయన ఆరోపించారు. జగన్, షర్మిల మధ్య ఆస్తుల గొడవ వారి కుటుంబానికి సంబంధించినదని, ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదన్నారు. నేడు ప్రధానమంత్రి మోడీ అండతో కూటమి ప్రభుత్వంలో ఎటువంటి వివక్ష లేకుండా ముందుకు సాగుతున్నామన్నారు. జిల్లాలో విభజన సంతృప్తి కరంగా లేనందున రాష్ట్రంలో అన్ని ప్రాంతాల విభజనపై మా ప్రభుత్వం పున:సమీక్ష చేస్తుందన్నారు. దీనిపై

## - సమన్వయంతో పని చేసి జిల్లాను ఉత్తమంగా తీర్చిదిద్దుదాం

## - జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

చర్చించి సమగ్ర స్వరూపాన్ని మా కూటమి ప్రభుత్వం తయారు చేస్తుందన్నారు. ఇందులో కొత్త జిల్లాల డిమాండ్ కొన్ని ప్రాంతాల్లో కలపడంతో పాటు అన్ని జిల్లాల్లో మార్పు ఉంటుందని అన్నారు. జిల్లాలో కూటమి ప్రాతినిద్యం లేని యర్రగొండపాలెం, దర్శి ప్రాంతాల్లో కూటమి నాయకుల ప్రోద్బలంతో ఎటువంటి ప్రాంతీయ వివక్షత లేకుండా అభివృద్ధి చేస్తామన్నారు. దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్నారని అన్నారు. వచ్చే నెల 4న జరగనున్న డీఆర్‌సీ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై చర్చించామని ఆయన పేర్కొన్నారు. జిల్లా పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలంటే అంశాల వారీగా చర్చ జరగాలన్నారు. మూడు ప్రాంతాల కలయికతో ఏర్పడిన ఈ జిల్లాలో అభిప్రాయాలు, విధానాలు వేరుగా ఉంటాయన్నారు. జిల్లా విభజన సంతృప్తికరంగా జరగలేదన్నారు. వెనుకబడిన జాబితాలో ఉన్న ప్రకాశం జిల్లాకు కేంద్రం నుంచి అధిక నిధులు రాబట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నీటి కేటాయింపుల్లో నెల్లూరు, ప్రకాశం రెండు జిల్లాలు వెనుకబాటు తనానికి గురయ్యాయని అన్నారు. ఎన్టీఆర్ హయాంలో సోమశీల ప్రాజెక్టు నీటిని నెల్లూరు రాబట్టడంతో కొంత మేర నెల్లూరు జిల్లాకు న్యాయం జరిగిందని ఆనం పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారాయి కాని ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్ల దశాబ్దాలుగా ప్రకాశం జిల్లా లాంటి ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లాకు అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆనం స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి డోలా వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా రావడం జిల్లా అభివృద్ధికి శుభపరిణామమన్నారు. ఈ రోజు జరిగిన సమన్వయసమావేశంలో జిల్లాకు సంబంధించిన అన్ని సమస్యలపై చర్చించామన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల అభివృద్ధి కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, నగర మేయర్ గంగాడ సుజాత, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు హాజరయ్యారు. ఈ తెలుగుదేశం పార్టీ సమన్వయకమిటీ సమావేశానికిఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం అధ్యక్షులు, ఏపి టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ అధ్యక్షత వహించారు.

# లక్షా 10 వేల రూపాయలకు బాలుడిని అమ్మిన యువతి

## బాలుడి కిడ్నాప్ కేసులో నలుగురు అరెస్ట్ :కావలి డిఎస్పీ పి.శ్రీధర్



**కావలి, (నెల్లూరు)అక్టోబరు 30 ప్రభాతవార్త** లక్షా 10 వేల రూపాయలకు ఓ యువతి బాలుడిని కిడ్నాప్ చేసి అమ్మిన వైనం కావలి ప్రాంతంలో తీవ్ర సంచలనం సృష్టించింది. కావలి పట్టణంలోని వెంగళరావునగర్‌లో జరిగిన 14 నెలల బాలుడు తేజ కిడ్నాప్ కేసులో నలుగురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చినట్లు కావలి డిఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. బుధవారం కావలి డిఎస్పీ కార్యాలయంలో కిడ్నాప్ చేధించిన వైనాన్ని డిఎస్పీ పి.శ్రీధర్ వివరించారు. 24 గంటల్లో కిడ్నాప్ అయిన బాలుడిని చేధించిన ఘనత కావలి పోలీస్‌కు దక్కిందన్నారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌కు చెందిన పల్లపు రాజేశ్వరి తన 14 నెలల బాబు తేజతో కలిసి నివాసం వుంటున్నారన్నారు. ఆమె భర్త బేల్దారి పనుల నిమిత్తం 10 రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లాడన్నారు. ఈ నెల 28వ తేది మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో తన బాబును ఉయ్యాలలో నిద్రపుచ్చిందన్నారు. ఆ బాబు నిద్ర పోతుండగా ఇంటి డోర్ గడి పెట్టి ఇంటి బయట వున్న బాత్‌రూమ్‌లోని స్నానానికి వెళ్లిందన్నారు. స్నానం చేసిన తర్వాత ఇంట్లోకి వెళ్లి చూడగా ఉయ్యాలలో వున్న తన బాబు కనపడకపోవడంతో కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. దీంతో పోలీసులు దర్యాప్తును ప్రారంభించడం జరిగిందన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు ఎస్‌బి డిఎస్పీ, నెల్లూరు రూరల్ డిఎస్పీ, కావలి డిఎస్పీల పర్యవేక్షణలో కావలి టు టౌన్ సిఐ,ఎస్ఐలు, సిబ్బంది, కావలి వన్‌టౌన్ సిఐ, ఎస్ఐ సుమన్, సిబ్బంది, కావలి రూరల్ సిఐ, ఎస్ఐ తిరుమలరెడ్డి, కావలి రూరల్ సర్కిల్ సిఐ, బిట్రగుంట ఎస్ఐ భోజ్యనాయక్, సిబ్బంది నాలుగు టీములుగా ఏర్పడి బాలుడి ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కిడ్నాప్ అయిన 24 గంటల లోపే బాలుడిని అపహరించిన ముద్దాయిల్ని ఈ నెల 29వ తేది రాత్రి పట్టుకోవడం జరిగిందన్నారు. కందుకూరు గ్రామ శివార్లలో ముద్దాయిల్ని పట్టుకొని వారి వద్ద నుండి బాబును కాపాడి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. వెంగళరావునగర్ ప్రాంతంలో పనిమనిషిగా వున్న స్వరూప ఆమెకు గతంలో పరిచయమైన ఉపేంద్ర అనే అతను పెంచుకోవడానికి పిల్లలు కావాలని అడిగాడన్నారు. ఉపేంద్ర అన్నకు పిల్లలు లేకపోవడంతో పిల్లలు కావాలని స్వరూపను అడగడం జరిగిందన్నారు. స్వరూప డబ్బులు కోసం బాబును కిడ్నాప్ చేసి వింజమూరుకు చెందిన ఉపేంద్ర అనే అతనికి లక్షా 10 వేల రూపాయలకు బాబును అమ్మేసిందన్నారు. ముద్దాయిల్ని అరెస్ట్ చేసి వారి స్వాధీనంలో వున్న నేరానికి ఉపయోగించిన కారును, లక్షా 10 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ శ్రీధర్ తెలిపారు. 14 నెలల బాబును కిడ్నాప్ చేసిన నలుగురు ముద్దాయిల్ని మీడియా సమావేశంలో నిలబెట్టారు.

కావలి జనతాపేటకు చెందిన శెట్టిపల్లి స్వరూప, ఎఎస్‌పేట మండలం పొనుగోడు గ్రామానికి చెందిన గండవరపు ఉపేంద్ర, కావలి నార్తు జనతాపేటకు చెందిన షేక్ నజీమ్, కావలి పట్టణ బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన పెరణంపాటి అశోక్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో టు టౌన్ సిఐ గిరిబాబు, ఎస్ఐ సుమన్, టు టౌన్ ఎస్ఐ గోపీలు పాల్గొన్నారు.

# కెబికె బయోటెక్ కంపెనీలో సిఐడి అధికారులు సోదాలు!

## - ఆల్కహాల్ తయారీకి వినియోగించే ఉత్పత్తులపై వివరాల సేకరణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులో భాగంగా మద్యం తయారీకి వినియోగించే అనుబంధ ఉత్పత్తుల తయారీ కంపెనీలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపడుతుంది. గత ప్రభుత్వ హయాంలో అనధికారికంగా జరిగిన మద్యం విక్రయాల్లో డస్టిల్లరీల పాత్రలు ఉన్నట్టు స్పష్టం కావడంతో ఆయా ఉత్పాదక సంస్థల ఉత్పత్తి సామర్థ్యం, గత ఐదు ఏళ్లగా ఉత్పత్తి చేసిన వివరాలు, పంపిణీ వివరాలు, ఏఏ సంస్థలకు ఎంతెంత సరఫరా చేశారు, తదితర అంశాలను సిఐడి అధికారులు విస్తృతంగా పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే పలు మద్యం తయారీ డిస్టలరీలను తనిఖీ చేసిన సిఐడి బృందం బుధవారం పెద్దాపురం మండలం చిన్న బ్రహ్మదేవం గ్రామంలో గల కేబికే (కందుల బలరామకృష్ణ) బయోటెక్ పరిశ్రమలో సోదాలు నిర్వహించింది. డిస్టలరీలకు ఎంత మొత్తంలో మద్యం సరఫరా అయ్యింది, నిల్వ, సరఫరా వివరాల రికార్డులను పరిశీలించిన అధికారులు పలు వివరాలు సేకరించినట్లు సమాచారం. కేబికే బయోటెక్ పరిశ్రమలో సోదాలు చేస్తున్న అధికారులు 8 మంది సిఐడి అధికారుల్లో ఒక డిఎస్పీ స్థాయి అధికారితో పాటు ఇద్దరు సిఐలు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

పోర్టబుల్ ఆల్కహాల్, ఇథనల్, ఇథైల్, శానిటైజర్, ఫీడ్, ఫార్మా మరియు గ్యాస్ ప్రోడక్ట్ ఈ కంపెనీలో తయారవుతున్నాయి. ఈ అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న విషయాలపై గోప్యత ప్రదర్శించడం పారిశ్రామిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# వైభవంగా మహాలక్ష్మి యాగం



మహాలక్ష్మి యాగంలో పూర్ణాహుతులు సమర్పిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** విజయవాడ దుర్గమ్మవారి ఆలయంలో ధన త్రయోదశి సందర్భంగా బుధవారం వైభవంగా శ్రీమహాలక్ష్మి యాగం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిప్యూటి ఇఓ రత్నరాజు పాల్గొన్నారు.

# హాల్‌మార్క్ ఉన్న బంగారం కొనుగోలు చేయండి: బిఐఎస్

**విజయవాడ, అక్టోబర్ 30, ప్రభాత'వార్త' :** ధనతేరస్‌సందర్భంగా బంగారం, వెండి కొనుగోలు చేసే వినియోగదారులు బిఐఎస్ ఆమోదముద్ర పొందిన హాల్‌మార్క్ ముద్ర వున్న వాటిని కొనుగోలు చేయాలని బిఐఎస్ అధికారులు ప్రకటించారు. బంగారు ఆభరణాల్లో హాల్‌మార్కింగ్ 3 గుర్తులను కలిగి వుంటుందని, బిఐఎస్ స్టాండర్డ్ మార్క్, క్యారెట్లలో బంగారం స్వచ్ఛత, చక్కదనం గుర్తించడానికి 6అంకెల ఆల్ఫా న్యూమెరిక్‌కోడ్ (హెచ్‌యుఐడి) ను తాము ప్రవేశపెట్టామని బిఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ తివారి వెల్లడించారు. వినియోగదారుల బంగారం పెట్టుబడులను రక్షించడానికి బిఐఎస్ కట్టుబడి వుందన్నారు. బిఐఎస్ కేర్ యాప్‌తో వినియోగదారులకు హామీ ఇవ్వవచ్చన్నారు. బిఐఎస్ యొక్క హాల్‌మార్కింగ్ పథకం కింద హాల్‌మార్క్ చేయబడ్డ ఆభరణాలను విక్రయించడానికి నగల వ్యాపారులకు రిజిస్ట్రేషన్ మంజూరు చేశామన్నారు. హాల్‌మార్కింగ్ ఆభరణాల పరీక్షకోసం ఏర్పాటు చేసిన కేంద్రాలకు గుర్తింపునిచ్చామన్నారు. మొదటి దశలో 23జూన్ 2021 నుండి దేశంలోని 256 జిల్లాల్లో బంగారు ఆభరణాలు, బంగారు కళాకండాల హాల్‌మార్కింగ్ అమలు చేయడంలో బిఐఎస్ విజయవంతమైందన్నారు. రెండో దశలో 32 జిల్లాలు, మూడవ దశలో 55 జిల్లాలు వున్నాయన్నారు. నమోదిత నగల వ్యాపారుల సంఖ్య 1,93,567, ఏహెచ్‌సిలు 1.611లు వున్నాయని, 40 కోట్ల కంటే ఎక్కువ బంగారు ఆభరణాలు హెచ్‌యుఐడి తో హాల్‌మార్క్ చేయబడ్డాయన్నారు.

# ఆర్చరీ క్రీడాకారిణికి సత్కారం



**మంగళగిరి,అక్టోబర్ 30,ప్రభాతవార్త :** అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి,అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతిసురేఖ మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లిలోని వారి నివాసంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం మర్యాదపూర్వంగా కలిశారు.ఈ సందర్భంగా శాప్ చైర్మన్ ఆమెను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆమె గెలుపొందిన అవార్డులను,మెడల్స్ ను జ్యోతిసురేష్ తండ్రి సురేంద్రకుమార్ చైర్మన్‌కు చూపించి వివరాలు తెలియజేశారు.జ్యోతి సురేష్ సాధించిన విజయాలపై ఆమెను రవినాయుడు ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్రంలో విలువిద్య క్రీడల నిర్వహణ,తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలపై జ్యోతిసురేఖతో చర్చించారు.జ్యోతిసురేష్ కి డిప్యూటీ కలెక్టర్ పదవి రావడంతో ఆమెను అభినందించారు.రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను సాధించి రాష్ట్రానికి కీర్తిప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప చేయాలని రవినాయుడు కాంక్షించారు.శాప్ చైర్మన్ రవినాయుడుని జ్యోతిసురేఖ,కుటుంబ సభ్యులు దుశ్శాలువా కప్పి అభినందించారు.

# అక్రమార్జన ఆశలను వీడి సత్యనిష్ఠతో పనిచేయండి - విజిలెన్స్ వారోత్సవ సదస్సు

**గుంతకలు రైల్వే,అక్టోబరు 30,ప్రభాతవార్త** అత్యాశ,అక్రమార్జనలను వీడి సత్యనిష్ఠ నియమ,నిబంధనలకు కట్టుబడి పనిచేయాలని దక్షిణ మధ్య రైల్వే నిఘా విభాగం ప్రధాన అధికారి జె వినయన్,డిఆర్ఎం విజయ కుమార్‌లు ఉద్బోదించారు. అవినీతి రహితంగా,పారదర్శకంగా పనిచేసేందుకు కేంద్ర విజిలెన్స్ కమీషన్ ప్రతి ఏటా అక్టోబరు 28 నుంచి నవంబరు 3వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం స్థానిక రైల్వే డివిజనల్ నియంత్రణ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సదస్సులో వక్తలు మాట్లాడుతూ కలలు,ఆశలను నిజం చేసుకునేందుకు ప్రతిఒక్కరు కష్టపడి వాటిని సార్థకం చేసుకోవాలని అలాకాకుండ అత్యాశకు వెళ్లి అక్రమార్జనల వైపువెళితే సమాజంలో అవమానాలతో పరువు ప్రతిష్టలను కోల్పోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆయా విభాగాలకు చెందిన జోనల్ సంబంధిత విభాగాల నిఘా ఉన్నతాధికారులు రాకేష్, శ్రీనివాస్,షెల్కాలతో పాటు డివిజన్‌కు చెందిన కీలక విభాగాల ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, శ్రీనివాస్, రామిరెడ్డి, మనోజ్, శ్రావణ్‌కుమార్,వీరయ్య,సుదర్శన్ రెడ్డి,యల్లయ్య, మురళీకృష్ణ,మణికుమార్,రామక్రిష్ణ,మంగాచార్యులు, ముఖేష్ కుమార్ లు పాల్గొన్నారు.

# చిన్నారి హత్యకు అక్రమ సంబంధమే కారణం

## ప్రియురాలు రానందుకు కుమారుడిని చంపిన ప్రియుడు

**చిల్లకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలం వరగలి గ్రామంలో ఈ నెల 7న 11 సంవత్సరాల లాసిక్ అనే చిన్నారిని కండలేరు వాగులో ముంచి చంపిన ఘటన తెలిసిందే. ఈ కేసును దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరి ముద్దాయిలను అరెస్టు చేసి నిందితుల వివరాలను బుధవారం చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు డిఎస్పి వివి రమణ కుమార్ మాట్లాడుతూ కోట మండలం కుక్కపాడు గ్రామానికి చెందిన కతారి అనిల్‌కి చిల్లకూరు మండలం వరగలి గ్రామానికి చెందిన సంధ్యకు వివాహం కాకముందు నుండి అక్రమ సంబంధం ఉండేది. తర్వాత సంధ్య వరగలి గ్రామంలో వివాహం చేసుకుంది. ఆమెకు కొడుకు, కుమార్తె ఉన్నారు. అయితే అనిల్, సంధ్యలు తరచూ కలుస్తూ ఉండేవారు. ఇటీవల అనీల్ భర్తను పిల్లలను వదిలేసి రమ్మని చెప్పడంతో నేనే రావాలంటే నా బిడ్డను వదిలి రాలేదని చెప్పడంతో ఈ క్రమంలో ఈ నెల 7వ తేదిన సంధ్య కుమారుడు లాసిక్‌ను తీసుకుని వెళ్లి గ్రామ సమీపంలో కండలేరు వాగు వద్దకు వెళ్ళినారు.

ఈ క్రమంలో అనీల్ వరగలి గ్రామానికి చెందిన బైనా చరణ్‌లు సంధ్య ఇంటి వద్ద ఉన్న కుమారులు లాసిక్‌కి తినుబండారాలు పెట్టి సమీపంలో ఈత నేర్పిస్తానని తీసుకువెళ్లి నీటిలో ముంచి చంపి వేయడం జరిగింది. అనుమానస్పదంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రూరల్ సిఐ కిషోర్ బాబు, ఎస్ఐ సురేష్ బాబు దర్యాప్తు చేపట్టగా ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు.

# కాళహస్తీశ్వరాలయంలో తెలంగాణ సిఎం సతీమణి పూజలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 30 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి భక్తి శ్రద్దలతో మహిమాన్విత మైన రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. ఆమె రాక సందర్భంగా ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్‌మేరకు దక్షిణ గోపురం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ స్వాగతం పలికారు. ఏర్పాట్లును ఎఇఓ సతీష్‌మాలిక్ పిఆర్ఓ రవి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్,సుదర్శనం నాయుడు,ఎస్ఓ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. ఆమె కుటుంబసభ్యులతో రాగా ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకోవాలని కోరారు. వెంటనే ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ వివిపిలు నిర్వహించుకునే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం కల్పించారు. కాగా గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు ఏర్పాటు చేసారు.ఆలయ కార్యనిర్వహాణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ శేష వస్త్రాలను అందించారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఉమ్మడి కృష్ణాజిల్లా విద్యార్థుల ఎంపిక

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అభినందించిన సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఐఎఎస్, 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 బాలబాలికల హ్యాండ్ బాలన చాంపడియన్షిప్ 2024-25 గుంటూరు జిల్లా తెనాలిలో అంతరాష్ట్ర పోటీలు ఈ నెల 26 నుండి 28 వరకు జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి బాలికల జట్టు రెండోస్థానం సాధించగా, బాలురు జట్టు నాలుగోస్థానంలో నిలిచింది. త్వరలో చత్తీస్ ఘడ్‌లో జరిగే జాతీయ స్థాయిపోటీలకు ఎంపికైన సందర్భంగా ఈ బృందానికి సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ఐఎఎస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో హ్యాండ్ బాల్ పోటీలకు కృష్ణాజిల్లా పటమట కేబీసీ బాయ్స్ హైస్కూల్లో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థినిలు పి.సఫియా, బి.జాహ్నవి, మొదటి స్టాండ్ బైగా డి.జోత్యత్స్నలత, బాలుర విభాగం నుంచి కె.సంతోష్ కుమార్ ఆర్. ఏసు, స్టాండ్ బైగా ఎస్కె అబ్దుల్ రహీం భాష, బి.యశ్వంత్ ఎంపికయ్యారు. వీరికి కేబీసీ బాయ్స్ హైస్కూల్ పీఈటీ ఎల్.దుర్గారావు కోచ్‌గా వ్యవహరించనున్నారు.

# ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫైనల్‌కీ విడుదల

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ అక్టోబరు మూడవ తేదీ నుంచి 21వ తేదీ వరకుఉపాధ్యాయ అర్హత పరీక్షలు నిర్వహించింది. తొలి కి విడుదల చేసిన తర్వాత అభ్యర్థుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. అభ్యంతరాలు అన్నింటినీ పరిశీలించి తయారుచేసిన ఫైనల్ కీని విడుదలచేసినట్లు పాఠశాల విద్యా డైరెక్టర్ విజయ్‌రామరాజు, ఐఎఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు అభ్యర్థులు ఫైనల్ కీ వివరాలను వెబ్సైట్ ద్వారా పొందవచ్చు అని తెలియజేశారు.

# తెలంగాణలో అవినీతి పాలన కొనసాగుతోంది

## మిల్లర్ల నుంచి రికవరీ చేయకుండా మళ్లీ ధాన్యం అప్పగించడం వెనుక ఉన్న చీకటి ఒప్పందం ఏమిటి?: బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిమయమైన పరిపాలన సాగిస్తుందని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి, వసూళ్లు విచ్చలవిడిగా జరుగుతుందని, అదే సమయంలో పరిపాలన మాత్రం సక్రమంగా కొనసాగడం లేదన్నారు. తెలంగాణలో అన్ని అంశాలు అవినీతిమయం అయ్యాయన్నారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, అభివృద్ధి పనులు పేరుతో కాంట్రాక్టులు, కమిషన్ల దందా సాగుతుందన్నారు. జిఓలను కూడా పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం లేదన్నారు. కేవలం ఢిల్లీకి వందల కోట్లు చెల్లించేందుకు వసూళ్ల చేయడం తప్పా ప్రజలకు ఇచ్చిన హామీలపై ధ్యాస లేదన్నారు. రూ.1150కోట్ల సివిల్ సప్లై కుంభకోణంలో ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా, అక్రమాలకు పాల్పడిన మిల్లర్ల నుంచి రికవరీ చేయకుండా మళ్లీ ధాన్యం అప్పగిస్తున్నారని అన్నారు. దీని వెనుక చీకటి ఒప్పందం ఏమిటని ప్రశ్నించారు. ఇందులో సిఎంకు, సివిల్ సప్లై మంత్రుల ప్రమేయం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలకులు మిల్లర్ల నుంచి భారీ ఎత్తున ముడుపులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు వ్యవహారంలో జిఓనెంబరు 27ను తీసుకుని వచ్చి అక్రమాలకు పాల్పడితే మిల్లర్లకే బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వడం వెనుక మతలబు ఏమిటన్నారు. 20వేల కోట్ల ధాన్యం మిల్లర్ల నుంచి రావాల్సిన ఉందని చెప్పిన మంత్రి రికవరీ ఎందుకు చేయడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని, ప్రజాక్షేత్రంలో పోరాడుతామని చెప్పారు. బిఆర్ఎస్ పాలనా విధానాలనే అనుసరిస్తూ వందల కోట్ల దోపిడికి కాంగ్రెస్ పాలకులు పాల్పడుతున్నారన్నారు.

# 8 జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలం గాణలోని ఎనిమిది జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూలమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందించింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యంగా కలిగి ఉంది. తెలంగాణలో అధికారులు నిర్ధారించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి.



## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, అక్టోబరు 30 ప్రభాతవార్త:** గురజాల నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుడు యరపతి నేని శ్రీనివాసరావు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకుంటారన్నారు. రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో స్థిరపడిన, నివసిస్తున్న తెలుగు వారంతా సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడుని వేడుకుంటున్నట్లు చెప్పారు. భక్తి ప్రపత్తులతో పండుగ జరుపుకోవాలని కోరారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. ప్రజలందరి జీవితాల్లో చీకట్లు తొలగివెలుగులు ప్రసరించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## రైతన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటంచేస్తా

- అధైర్య పడకండి.. తోడుగా నేనున్నా
- మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**పులివెందుల, అక్టోబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతన్నల సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటాలు చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రజల వెంటే తాను ఉంటానని, ఏ కార్యకర్త కూడా అధైర్యపడవద్దని, మీకు నేను తోడుగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు బుధవారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి నాయకులు, కార్యకర్తలతో బిజీబిజీగా గడిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు పులివెందుల నియోజకవర్గం నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. ఉదయం నుండి రాత్రి వరకు తన కోసం వచ్చిన కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ అధైర్య పడకండి.. నీకు నేను తోడుగా ఉంటానని, రైతన్నలకు మేలు చేయకపోతే పోరాటం చేస్తానని, అభిప్రాయ భేదాలు ఉంటే నాతో చెప్పాలని జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీ నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా ఉల్లి రైతులు వైఎస్ జగన్‌ను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత పది రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఉల్లిపంట దెబ్బతిందని, దీనివల్ల తీవ్ర నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయలేదని రైతులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ రైతులకు న్యాయం జరగకపోతే పోరాటంచేసందుకు సిద్ధంగా ఉన్నామని, వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్‌సీపీ నాయకులు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతర్గత వైషమ్యాల వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఎప్పుడైనా మీ సమస్యలు నాకు చెప్పుకోవచ్చుని, ఎప్పటికీ అందుబాటులో ఉంటానని నాయకులకు స్పష్టత ఇచ్చారు. ఈ మధ్య నూతనంగా వివాహం చేసుకున్న దంపతులను ఆశీర్వదించి, ఈ మధ్య కాలంలో మృతిచెందిన కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, మనోహర్‌రెడ్డి, జిల్లాలోని వైఎస్ఆర్‌సీపీ నాయకులుపాల్గొన్నారు.

## కార్తీక మాసం స్వామి అమ్మవార్ల నిత్య లక్షార్చన : ఇఒ చంద్రశేఖర్ ఆజాద్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరునికి కార్తీక మాసంలో నిత్యలక్షార్చన నిర్వహించుటకు ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ సూచనల మేరకు అమలు చేస్తున్నట్లు ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ బుధవారం తెలిపారు.ప్రస్తుతం కార్తీక మాసంలో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలతో పాటు నిత్యలక్షార్చన స్వామి అమ్మవార్ల గర్భాలయంలో నిర్వహించబడుతుందని వివరించారు.ఈ కార్యక్రమాలకు నిర్వహించుటకు ప్రత్యేకంగా 25 మంది రుత్వికులను నియమించినట్లు వివరించారు. వేద మంత్రానికి ఉన్న పవర్‌తో అన్ని కార్యక్రమాలు సజావుగా జరుగుతాయని ఇఓ ఆజాద్ వివరించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రుత్వికులకు సకల సదుపాయాలు కల్పించుటకు ఉత్తర్వులు జారి చేసినట్లు వివరించారు. రుత్వికులు ఉండటానికి బస సదుపాయం భరద్వాజతీర్థంలో నిర్మించిన గంగాసదన్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.క్రతువును హాజరు పట్టికలో నమోదు చేసి ప్రతి రోజూ ప్రధానార్చకులు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సేవలను నిర్వహించుటకు ప్రత్యేక దిట్టంను కేటాయించారు. ప సుపు,కుంకుమ, బిల్వం,టెంకాయలు, కర్పూరం, రుత్వికులుకు దీక్షా వస్త్రాలు ఒక్కొక్కరికి రెండేసి చొప్పున,దర్బా చాపలు వాటితో పాటు సకల సదుపాయాలు కల్పించాలని ఇఓ ఆదేశించినట్లు వివరించారు.ఇంజనీరింగ్ విభాగం నిత్య లక్షార్చనకు వచ్చే ప్రత్యేక బస సదుపాయాలతో పాటు భోజన వసతిని కల్పిస్తున్నట్లు ఇఓ ఆజాద్ వివరించారు.పూజలను సమయపాలనతో నిర్వహించాలని ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయం ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.తాను బాధ్యతలు చేపట్టిన తరువాత నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పార్వేట ఉత్సవంలో ప్రత్యేకత కల్పించామన్నారు. యువ కళాకారులు సుమారు 150 మందితో గ్రామోత్సవం నిర్వ హించామన్నారు.ఈ ఏడాది కార్తీక మాసం సందర్భంగా మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసినట్లు వివరించారు.అంతేకాక సంప్రదాయ కార్యక్రమాలను నిత్యం నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామన్నారు.

## లారీ ఢీకొని గుర్తు తెలియని ఇద్దరు మృతి

### పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన డ్రైవర్

**గుడివాడ, 30 ప్రభాతవార్త:** విజయవాడ-మచిలీపట్నం 14వ జాతీయ రహదారిపై లారీ ఢీకొని గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన ఇది. సేకరించిన వివరాలు ప్రకారం విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తుల్ని లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవరు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. పామర్రు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నన్నారు.

## బంటుపల్లి యునైటెడ్ బ్రూవరీస్‌లో సిఐడి తనిఖీలు




**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా) అక్టోబర్ 30ప్రభాతవార్త** ఏపీలో మద్యం తయారీ కేంద్రాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపద్యంలో బుధవారం శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలం బంటుపల్లి యునైటెడ్ బ్రెవరీస్‌లో ఏపీ సీఐడీ తనిఖీలు చేప్టింది. సీఐడీ బృందం యుబీ పరిశ్రమలో సోదాలు నిర్వహించింది. 2019-24 ఐదేళ్ల కాలంలో మద్యం అమ్మకాల్లో అవకతవకలపై సీఐడీ అధికారులు ఆరా తీశారు. పరిశ్రమలో ఎంత మద్యం తయారు చేశారు..

ఎంత విక్రయించారు అనే వివరాలు సేకరించి అందుకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేవా అని సీఐడీ అధికారులు పరిశీలించారు. వైసీపీ ప్రభుత్వ మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపడుతున్నట్లు సమాచారాం. పరిశ్రమలో సీఐడీ సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది.

## జాతీయ టెన్నిస్ స్కూల్ గేమ్స్‌లో బంగారుపతకం



జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికైన తాటిపర్తి సోదరీమణులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో క్రీడాకారులు,కళాకారులకు కొదవ లేదు. ఇక్కడి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అర్హత సాధిస్తున్నారు.ఈ నేపథ్యంలో జాతీయ టెన్నిస్ స్కూల్‌గేమ్స్‌లో తమ ప్రతిభను చూపి జాతీయ స్థాయికి ఎంపికైంది. రాష్ట్రంలో బంగారు పతకం సాధించి తమ గ్రామం పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం ఏంపేడు గ్రామానికి చెందిన తాటిపర్తి హిమజారెడ్డి తాటిపర్తి తన్విశ్రీలు జాతీయపోటీలకు ఎంపికయ్యారు.ఇటీవల కాకినాడలోని బీఎస్‌పి కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న ఇద్దరిలో హిమాజారెడ్డి అండర్ 19 పోటీల్లో బంగారుపతకం సాధించారు. తన్విశ్రీ అండర్ 17 పోటీల్లో కాంస్య పతకం సాధించారు. ఇద్దరు జాతీయ టెన్నిస్ గేమ్స్ పోటీలలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎంపికయ్యారు. డిసెంబర్ 9న జార్ఖండ్‌లో జరిగే పోటీలకు హాజరు కానున్నారు.వీరిద్దరు కోచ్ పిజి రాజు వద్ద కోచింగ్ తీసుకుంటున్నారు.తమ నియోజకవర్గానికి చెందిన చిన్నారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి,ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డిలు అభినందించారు.

## 2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల పోస్టర్‌ఆవిష్కరణ

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ విజ్ఞాన మండలి మరియు సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కౌశల్ 2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల పోస్టర్ ను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వి విజయరామరాజు ఆవిష్కరించారు. ప్రభుత్వం పాఠశాలలో చదివే 8,9,10 విద్యార్థులకు క్విజ్, పోస్టర్ మరియు రీల్స్ విభాగాల్లో పాఠశాల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతిపాఠశాల నుంచి క్విజ్‌కు తరగతికి ముగ్గురు చొప్పున 9 మంది విద్యార్థులు పోస్టరు రీల్స్‌కు తరగతికి ఇద్దరుచొప్పున ఆరుగురు విద్యార్థులు మొత్తం ఒక్కొక్క పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనుటకుఅవకాశం కలదు. పాల్గొను విద్యార్థులు నవంబర్ 15వ తేదీలోగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బివిఎంఎపి.ఓఆర్‌జి ద్వారా ఆన్లైన్లోనమోదు చేసుకొనవలెను. పాఠశాల స్థాయి పరీక్ష ఆన్లైన్ ద్వారా నవంబర్ 20,21,22 తేదీల్లోనూ జిల్లా స్థాయి పరీక్ష ఆన్లైన్ ద్వారా డిసెంబర్ 6వ తేదీన, రాష్ట్రస్థాయి పరీక్ష డిసెంబర్ 30వ తేదీన నిర్వహించబడుతుంది. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు 1500 ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పు అదే విధంగా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు 5000 ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు 3000. తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు 2000 చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రం జ్ఞాపిక అందజేయబడును. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భారతీయ విజ్ఞాన మండలి ప్రతినిధులు సుమంత్ వెంకటేశ్వరరావు, పద్మావజి, విజయరత్నబాబు, అరుణ పాల్గొన్నారు.

## ఢిల్లీలో నూతన ఎపి భవన్ నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఢిల్లీలో నూతన ఆంధ్రప్రదేశ్ భవన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.రీ డెవలప్‌మెంట్ ఆఫ్ ఏపీ భవన్ పేరుతో 11.53 ఎకరాల్లో నిర్మాణం కోసం డిజైన్లకు టెండర్లను ఆహ్వానించింది. ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని నోటిఫికేషన్ జారీ చేసింది. సాయంత్రంలోపు కాంట్రాక్టర్లు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అందులో పేర్కొంది. నవంబర్ 28 లోపు ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దిల్లీలోని ఏపీ భవన్‌ను విభజించారు. ఎన్నికలకు ముందు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజనను ఖరారు చేశారు. 2 రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్రం హోం శాఖ ఆమోదం తెలిపింది. భవనాలను తెలుగు రాష్ట్రాలు కలిసి వినియోగించుకుంటున్నాయి.

## పోలవరం బాధితులకు న్యాయం చేయాలి: సిపిఐ నేత రామకృష్ణ

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కరవు జిల్లాకు నీరు అందించే హంద్రీనీవాపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగ వ్యవహారిస్తున్నాయని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఆ మేరకు సీపీఐ రాష్ట్ర సమితి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.. నవంబర్‌లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులకు ఒక్కొక్కదానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు మంత్రి పయ్యావులు కేశవ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రాష్ట్రానికి ప్రయోజనాలు చేకూర్చే పోలవరం ఎత్తు కుదించడానికి కేంద్రం ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ప్యాకేజీ డబ్బులు ఎగ్గొట్టడానికి కేంద్రం ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

పోలవరం ప్రాజెక్టు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆలాగే పోలవరం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

త్వరలో పోలవరం ప్రాజెక్ట అంశంపై విజయవాడలో సమావేశం కానున్నట్లు తెలిపారు.

## క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా త్వరలో సమగ్ర క్రీడా విధానం

### ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు

**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి ఆశయాలు, ఆకాంక్షలను అనుగుణంగా రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే సమగ్ర క్రీడా విధానాన్ని తేనున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిన రవి నాయుడు వెల్లడించారు.శాప్ చైర్మన్ రవి నాయుడు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహించి అత్యుత్తమ శిక్షణ అందించి రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా




కార్యాచరణతో క్రీడా విధానం రూపం కల్పనకు కసరత్త చేస్తు న్నట్లు తెలిపారు. గత అయిదేళ్లలో రాష్ట్రం లో క్రీడా వ్యవస్థను సర్వ నాశనం చేశారని క్రీడారంగాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసు కెళ్లారన్నారు. దాదాపు రూ.119 కోట్లతో ఆడుదాం ఆంధ్రా, అంటూ క్రీడలను రాజకీయ ప్రయో జనాల కోసం ఉపయోగించుకున్నారని విమ ర్శించారు. ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయే బయటపడతామని నిర్దిష్టప్రణాళికతో అక్రమాలను వెలికితీసి చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒలింపిక్స్‌లో మెడల్స్‌ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తేవొచ్చని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి పరిశ్రమలు పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, క్రీడల ద్వారా ఉన్నతస్థానాలకు వెళ్లినవారు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఫేక్ సర్టిఫికేట్లను సహించేంది లేదని అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని డిజిటల్ సర్టిఫికేషన్ పైనా చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## ఈ దీపావళి రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకం:మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం. అక్టోబర్ 30. ప్రభాతవార్త.** ప్రజలందరికి ఈ దీపావళి పండుగ ఎంతో ప్రత్యేకమైనదని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఏర్పడిన చీకట్లను తొలగించి నవ్యాంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వెలుగులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో తిరిగి ప్రారంభమైన అభివృద్ధి పనులతో రాష్ట్రానికి వస్తున్న నూతన ప్రాజెక్టులతో సమగ్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో ఐదేళ్ల తర్వాత రాష్ట్రంలో నిజమైన పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు.

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తు న్నారన్నారు. ప్రతి పేద వాడి ఇంటా పండుగ జరగాలనే తలంపుతో ఈ దీపావళి పండుగ కానుకగా ధీపం పథకాన్ని శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో శుభం కలుగచేయాలని ఆకాంక్షిస్తూ తెలుగు

ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలను మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# తిరుమల సమాచారం

## నేడు దీపావళి ఆస్థానం - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ వైకుంఠం తిరుమల కొండపై దేవదేవుడు వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నేడు ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. నేటి సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఒడు(మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు. ఆర్జితసేవలు రద్దయ్యాయి.

## హామీలు నెరవేర్చే శక్తిని ఇవ్వమని వేడుకున్నా

### - తెలంగాణ సిఎం సతీమణి గీత



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణాప్రజలకు మంచిజరగాలని, సిఎం రేవంత్‌రెడ్డి హామీలన్నీ నెరవేర్చే శక్తిని ఇవ్వమని వేడుకున్నానని సిఎం సతీమణి గీత తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబసభ్యులతో,మనవడితో కలసి బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న ఆమె విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బంగారు మహిళలు - తిరుమలలో సికింద్రాబాద్ వాసుల ఆకర్షణ



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బంగారుదేవుడుగా ఖ్యాతి చెందాడు. ఆ స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన తల్లీకుమార్తె ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి తిరుమలకు రావడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులు వీరిని తదేకంగా చూసి ఆశ్చర్యం చెందారు. సికింద్రాబాద్ రామ్‌నగర్‌కు చెందిన జోగిని తల్లి కుమార్తెలు జ్ఞానాంబ,అభితారెడ్డి బుధవారం ఉదయం తిరుమలకు వచ్చారు. వీరిరువురూ ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆనంతరం ఆలయం వెలుపలకు రావడంతో ఒక్కొక్కరు ఒంటిపై 7కిలోల బంగారు ఆభరణాలు వేసుకుని స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేకంగా నిలిచారు. బంగారు మహిళలు బుధవారం ఉదయం తిరుమలలో ప్రత్యేక ఆకర్షణగా మారారు.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని సినీనటి ప్రేమ, యాంకర్ ప్రదీప్ సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం వీరు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో ఓ మోస్తరు వర్షం



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో బుధవారం సాయంత్రం తిరుమలలోమోస్తరగూ వర్షం కురిసింది.. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీయడంతో మధ్యాహ్నం నుండి చిరుజల్లులతో మొదలైన వర్షం సాయంత్రం అర్ధగంట మోస్తరుగాకురిసింది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది.చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

## బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా?:

### మాజీ సిఎం జగన్‌ను ప్రశ్నించిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల



**విజయవాడ అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ బెయిల్ రద్దుకు కుట్రగా తాను వ్యాఖ్యానిస్తున్నానని ఆ పార్టీ నేతలు పేర్కొనడం ఈ శతాబ్దపు పెద్దజోక్ అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఆస్తులకు సంబంధించి మాజీ సీఎం జగన్‌తో ఆమెకు వివాదస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు.దీనికి బదులుగా వైకాంగ్రెస్ పార్టీ నేతలు షర్మిలపై ఆరోపణలు చేస్తున్నారు.జగన్, షర్మిల కన్నతల్లి విజయమ్మపై బహిరంగ లేఖ రాసారు.తన బిడ్డల విషయంలో ఎవ్వరు రెచ్చగొట్టవద్దన్నారు.ఈ క్రమంలో షర్మిల మరోసారి స్పందించారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదు. రూ.32 కోట్ల విలువైన కంపెనీ స్థిరాస్తి. షేర్ల బదలాయింపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు లేవు, స్టేటస్‌కో ఉన్నది షేర్లపై కాదు. గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. వాటికి స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ ,బదిలీలు మాత్రం ఆపలేదు. ఈడీ అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదనడం హాస్యాస్పదం. నాకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై జగన్ సంతకం చేశారు. బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా? 2021 లో రూ. 42 కోట్లకు క్లాసిక్ రియాలిటీ, సండూర్, సరస్వతి షేర్లను విజయమ్మకు ఎలా అమ్మారు? బెయిల్ రద్దవుతుందని షేర్లు విక్రయించినప్పుడు తెలియదా? అలా అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా? షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని మీకు తెలుసు. షేర్లు విక్రయించి ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారు. జగన్ బెయిల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు తెలుసు అని షర్మిల పేర్కొన్నారు.

# కెప్టెన్లు ఔట్!

## మెగా వేలంలోకి డైనమేట్స్
### స్టార్ ప్లేయర్లు వద్దంటున్న ఫ్రాంచైజీలు



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 మెగా వేలానికి సమయం దగ్గరపడుతోంది. ఫ్రాంచైజీలు ఈ నెల 31, సాయంత్రం 5 గంటల లోపు తమ రిటైన్ ప్లేయర్ల లిస్ట్‌లను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు (బిసిసిఐ)కు సమర్పించాల్సి ఉంది. ఈ తరుణంలో కెప్టెన్లు, హేమాహేమీలు, టీ 20 డైనమేట్‌లు నవంబరులో జరిగే వేలంలోకి రానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఐపీఎల్ వేలానికి ముందుగా ఆరు ఫ్రాంచైజీలు తమ జట్ల కెప్టెన్లను వదులుకోవాలని భావిస్తున్నాయి. ఈ జాబితాలో పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ టీమ్ కెప్టెన్ శిఖర్ ధావన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కెప్టెన్ డుప్లేసిస్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్, కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్, గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఉన్నట్లు తెలు స్తోంది. వీరిని ఆయా ఫ్రంచైజీలు వదులుకునేందుకు సిద్ధపడ్డాయి. ఈ ఆరుగులు కెప్టెన్లలో శిఖర్ ధావన్ మినహా మిగిలినవారందరూ త్వరలో జరగబోయే ఐపీఎల్ మెగా వేలంలోకి రానున్నారు. అలాగే సన్ రైజర్స్ హైదరబాద్ ఫ్రాంచైజీలో ఉన్న వాషింగ్టన్ సుందర్‌ను ఆ జట్టులో కొనసాగించే అవకాశం లేదు. అయితే రైట్ టు మ్యాచ్ కార్డు కింద సన్ రైజర్స్ హైదరాబాద్ అతడిని కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ మెగా వేలంలో వీరిలో పలువురిని కోట్ల రూపాయలకు కొనుగోలు చేసేందుకు ఇతర ఫ్రాంచైజీలు కూడా సిద్ధపడుతున్నాయి. ఇక పలు ఫ్రాంచైజీలు పేరొందిన టీ20 డైనమేట్‌లు డికాక్, ఇషాన్ కిషన్, చాహల్, మ్యాక్స్‌వెల్, మిచెల్ స్టార్క్, వార్నర్, రబడా లాంటి అంతర్జాతీయ ప్లేయర్లను విడుదల చేయనున్నాయి. కాగా పలుమార్లు ఛాంపియన్‌లుగా నిలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లతో పాటు, గుజరాత్ టైటాన్స్ ఏ ధరకైనా కెప్టెన్లు, టీ20 టైనమైట్లు, హేమాహేమీలైన ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందరి కంటే ముందు మూడు జట్లు టీమిండియా ఆలౌ రైండర్ వాషింగ్టన్ సుందర్‌ను కొనుగోలు చేసేందుకు పోటీపడుతున్నాయి. ఇక రాయల్స్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు కెప్టెన్‌గా తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని విరాట్ కోహ్లీ ఆ ఫ్రాంచైజీని కోరినట్లు సమాచారం. అయితే ఇందుకు అంగీకరించకపోతే అక్కడ నుండి బయటకు వెళ్లిపోయే అవకాశా ఉన్నాయని, వేలంలోకి వస్తే కోట్లు రూపాయలు కుమ్మరించి కొనుగోలు చేయాలని వివిధ ఫ్రాంచైజీలు ఎదురు చూస్తున్నాయి.



## బంగ్లాదేశ్‌పై దక్షిణాఫ్రికా 575 పరుగుల భారీ స్కోరు

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా భారీ స్కోర్ దిశగా దూసుకెళింది. చట్టోగ్రామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు ఫస్ట్ ఇన్నింగ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 144. ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 575 పరుగులు చేసింది. టోనీ డి జోర్జి 177 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 106 పరుగులు, వియాన్ ముల్డర్ 105 పరుగులతో సెంచరీ చేసి కదం తొక్కగా, డేవిడ్ బెడింగ్హామ్ 59 పరుగులు, సెణరన్ ముత్తుస్వామి 68 పరుగులు చేసి అర్ధ సెంచరీలతో రాణించాడు. టోనీ, ట్రిస్టన్‌కు టెస్టుల్లో ఇవి తొలి శతకాలు. ఇక ర్యాన్ రికెల్టన్ 12 పరుగులు, ఆడిన్ మార్క్రమ్ 33 పరుగులు చేశాడు. దీంతో దక్షిణాఫ్రికా స్కోరు 575కు చేరింది. కాగా ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా కోల్పోయిన 5 వికెట్లు బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లాం ఖాతాలోకే వెళ్లాయి. తైజుల్ కెరీర్‌లో ఇది 14వ ఐదు వికెట్ల ఘనత. అలాగే బాంగ్లాదేశ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 9 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 38 పరుగులు చేసింది.

షద్మాన్ ఇస్లామ్ ఒక్క పరుగు కూడా చేయకుండానే ఔటయ్యాడు. మహ్మదుల్ హస్సా న్ జోయ్10 పరుగుల్లోనే, జకీర్ హుస్సే న్ 2 పరుగులకు, హుసేన్ మహమూద్ 3 పరుగులతో పేలవ ప్రదర్శ న చేశారు. ప్రస్తుతం క్రీజులో మామ్మునల్ హక్ 6 పరుగులు, నజ్మత్ హుస్సే న్ శాంతో 4 పరుగులతో ప్రస్తుతం క్రీజులో ఉన్నారు.




## వన్డే ర్యాంకింగ్స్‌లో మహిళల సత్తా
### దీప్తికి రెండు, స్మృతికి నాలుగు



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుతంగా రాణించిన భారత్ మహిళా క్రికెటర్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వన్డే ర్యాంకింగ్స్‌లో సత్తా చాటారు. ఈ మేరకు ఐసీసీ వన్డే బ్యాటింగ్, బౌలింగ్, ఆల్ రౌండర్ ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ మూడు కేటగిరీల్లోనూ టీమిండియా నుండి దీప్తి, స్మృతిలు మాత్రమే టాప్ 10లో చోటు దక్కించుకున్నారు. మూడు వన్డేల సిరీస్‌లో బంతితో మ్యాజిక్ చేసిన ఆల్ రౌండర్ దీప్తి శర్మ రెండో ర్యాంక్ సాధించింది. ఆమెకు 687 పాయింట్లు రావడంతో ఈ ర్యాంక్ వచ్చింది. ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లోనూ అదరగొడుతూ నాలుగో స్థానంలో దీప్తి నిలిచింది. ఇక ఆఖరి వన్డేలో సెంచరీతో చెలరేగిన ఓపెనర్ స్మృతి మంధాన బ్యాటింగ్ విభాగంలో నాల్గవ ర్యాంక్‌కు ఎగబాకింది. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ క్రికెటర్ నాట్ సీవర్ బ్రంట్ అగ్రస్థానం సాధించింది. టీ20 వరల్డ్ కప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ వొల్వార్డ్ రెండో స్థానంలో ఉండగా, శ్రీలంక సారధి చమరి ఆటపట్టు మూడు, స్మృతి నాలుగు స్థానాలు దక్కించుకున్నారు. కాగా ఆలౌ రౌండర్ల జాబితాలో సఫారీ క్రికెటర్ మరినే కాప్ టాప్‌లో ఉంది. విండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ రెండు స్థానంలోను, నాట్ సీవర్ బ్రంట్ మూడోస్థానంలోను, దీప్తి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన అమేలియా కేర్ 356 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్‌కు ప్రపంచ కప్ కలను నిజం చేసిన కెప్టెన్ సోఫీ డెవినె ఏడో ర్యాంక్‌ను కైవసం చేసుకుంది.

**భారత్ పురుషుల జట్టుకు షాక్**

ఈసారి ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారతన పురుషుల జట్టుకు షాక్ తగిలింది. యశస్వి జైస్వాల్ మినహా మిగిలిన ప్లేయర్లు ర్యాంకులు పడిపోయాయి. బంగ్లాదేశ్‌ను చిత్తు చేయడంలో కీలక పాత్ర పోషించిన దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడ 860 పాయింట్లతో టాప్ ర్యాంక్‌కు చేరాడు. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్ వుడ్ 847 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇప్పటి వరకూ అగ్ర స్థానంలో ఉన్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 846 పాయింట్లతో ర్యాంకుల్లో రెండు స్థానాల కిందికి దిగజారాడు. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 831 పాయింట్లతో రెండు ర్యాంకులను చేజార్చుకున్నాడు. యువ బ్యాటర్ యశస్వి ఒక స్థానం మెరుగుపర్చుకుని మూడో ర్యాంకుకు చేరాడు. రిషబ్ పంత్ 708 పాయింట్లతో ఐదు స్థానాలను కోల్పోయి టాప్ 10 నుండి బయటకు వెళ్లిపోయాడు. ఆలౌరౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, మెహిదీ హాషన్, షకీబ్ అల్ హసన్, జాసన్ హోల్డర్ టాప్ 5లో కొనసాగుతున్నారు.

## 18% పెరిగిన పసిడి డిమాండ్

**ముంబై, అక్టోబరు 30:** దిగుమతి సుంకంలో కోతతో దేశంలో బంగారానికి భారీగా డిమాండ్ ఏర్పడింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో దేశ వ్యాప్తంగా పసిడి గిరాకీ 18శాతం పెరిగి 248.3 టన్నులకు చేరిందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజిసి) పేర్కొంది.

గత యేడాది ఇదే సమయానికి ఆ మొత్తం 210.2 టన్నులుగా ఉంది. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కార ణంగా బంగా రానికి డిమాండ్ పెరిగే అవకాశం ఉండడంతో ఈ యేడాది మొత్తం బంగారం గిరాకీ 700 నుంచి 750 టన్నుల మధ్య ఉండొ చ్చని అంచనా. ధన త్రయోదశి కారణంగా గిరాకీ ఏర్పడడంతో మంగళవారం ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.300 పెరిగి రూ.81,400కు చేరు కుంది.




## 11% తగ్గిన వెల్‌స్పన్ నికరలాభం



**ముంబై, అక్టోబరు 30:** వెల్‌స్పన్ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభాల్లో క్షీణత నమోదయింది. 11శాతం తగ్గి 61.56 కోట్లుగా ప్రకటించింది. జులై-సెప్టెంబరు కాలంలో అంతకుముందు ఏడాది 69.01 కోట్లు ఆర్జించిన లాభాలు ఈ ఏడాది తగ్గినట్లుఎ క్ఛేంజి ఫైలింగ్‌లో నమోదయింది. మొత్తం రాబడులు మాత్రం పెరిగాయి. 692.65 కోట్లనుంచి 837.92 కోట్లకు పెరిగాయి. వ్యయాలు కూడా 595.61 కోట్లనుంచి 736.33 కోట్లకు పెరిగాయి. కంపెనీ ఆర్డర్‌బుక్ కూడా 15,200 కోట్ల వరకూ ఉందని వివరించింది. అలాగే వెల్‌స్పన్ మిచిగాన్ వాటాను పటేల్ ఇంజినీరింగ్ నుంచి 9.99శాతం వాటాలను కొనుగోలు చేసామని, వీటి విలువ 100 కోట్లకూ ఉంటుందని కంపెనీ వివరించింది. వాటా కొనుగోలు తర్వాత వెల్‌స్పన్ మిచిగాన్‌లో మాతృసంస్థ వాటా 50.10 శాతం నుంచి 60.09శాతానికి పెరిగింది. ఈ ఏడాది నవంబరు ఏడో తేదీ నాటికి ఈ లావాదేవీ పూర్తవుతుందని అంచనా. ఇంజి నీరింగ్ కన్‌స్ట్ర క్షన్ కంపెనీగా ఉన్న మిచిగాన్ మౌలిక వనరు లు, జలవనరు ల్లో మౌలికవన రులు, మురుగు నీటి శుద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నది.

## సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని హెచ్చుతగ్గులు

**ముంబై, అక్టోబరు 30:** దీపావళి ముందు రోజు స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకులకు లోన య్యాయి. సెన్సెక్స్ 450 పాయింట్లు క్షీణిస్తే నిఫ్టీ కూడా 124 పాయింట్ల పడిపోయింది సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీలు భారీగా దెబ్బతిన్నాయి. నిఫ్టీలో మిడ్‌క్యాప్ సూచి మాత్రం 287 పాయింట్లు పెరిగి 56,538 పాయిం ట్లకు చేరింది. ఫోర్స్‌మోటార్స్ షేర్లు 20శాతం పెరి గాయి. బిఎస్‌ఇలో 1.19శాతం పెరిగి 542.20కి పెరిగాయి. ఇంట్రాడేస్ కనిష్టం నుంచి కోలుకున్నాయి. అయినా చివరికి సెన్సెక్స్ 0.16 శాతం క్షీణించి 80,238.72 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. నిఫ్టీ 50 సూచి కూడా 0.099 శాతం క్షీణించి 24,442.60 పాయింట్ల వద్ద లావాదేవీలు నిలిపివేసింది. బ్యాంక్ నిఫ్టీ సూచీలు ఎక్కువ నష్టపోయాయి. ఆటో, ఎఫ్‌ఎంసిజి, ఐటి సెక్టార్లు సూచీలు మిశ్రమంగా ఉన్నాయి. స్మాల్‌క్యాప్ సూచీల్లో అధికశాతం మిశ్రమంగానే ట్రేడ్ అయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచి స్వల్పలాభాల్లో నడిచింది. 0.01శాతం పెరిగింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచి మాత్రం 0.30శాతం పెరిగింది. ఇక నిఫ్టీ 50 సూచి బుధవారం సెషన్‌లో ప్రతికూలంగానే ముగి సింది. 24,371.45 పాయింట్లవద్ద ట్రేడింగ్‌ప్రారంభించి 95.4పాయింట్లు క్షీణించింది. నిఫ్టీ చివరకు 24,371.45 పాయింట్ల వద్ద ట్రేడిం గ్ నిలిపివేసింది. ఇకనిఫ్టీ ఫ్యూచర్స్ పరంగా 24,477.7 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ బ్యాంక్‌సూచి బుధవారం చివరకు కాలపరిమితి ముగిసే అవధికి చేరుకోడంతో ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. నాలుగువేల పాయింట్లు క్షీణించిన ఈ సూచి గతంలో ఒకదశలో 54,467 పాయింట్ల వద్దకు చేరింది. అయితే ఇన్వెస్టర్లు మాత్రం మంగళవారం మార్కెట్లు ముగిసాక వెలువడిన ఫలితాల కంపెనీలయిన మారికో, ఎంటార్ టెక్, కాంకర్, వోల్టాస్ కంపెనీలపై ఫోకస్ పెంచారు. ఎల్‌అండ్‌టి, బయోకాన్, టాటా పవర్, డాబర్ కంపెనీలు కూడా బుధవారం తమతమ ఫలితాలను వెల్లడించాయి. అయితే ట్రేడిం గ్‌లో మాత్రం మిశ్రమంగానే కనిపించింది. ఇక ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచి 0.04శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచి 1.54శాతంపెరిగింది. మార్కెట్ల తీరుతెన్నులు కొంత స్థిరంగానే కనిపించాయి. సూచీల్లో నిఫ్టీ మీడియా సూచీ 2.34శాతంపెరిగింది. ఎఫ్‌ఎంసిజి 0.92శ్రాతం, హెల్త్‌కేర్‌సూచి 0.30 శాతంమేర పెరిగాయి. ఇక నిఫ్టీ ఆర్థికసేవలు 1.32శాతం, వినియోగరంగ సూచి 1.17శాతం, నిఫ్టీ హెల్త్‌కేర్ 1.10శాతం సూచీలు క్షీణించాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.